నవతెలంగాణ

హైదరాబాద్

మంగళవారం 04 జులై 2023




## హైందవి కాలేజీకి 'ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు-2023

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

హైందవి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ వ్యవస్థాపకులు, చైర్మెన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక విద్యా సంస్థగా నిలుస్తున్నారు. రెండు దశాబ్దాలుగా విశేషమైన ట్రాక్ రికార్డ్‌తో, ఈ కళాశాల అసాధారణమైన విద్యా సేవలను స్థిరంగా అందజేస్తూ, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, మరిన్ని వంటి వివిధ రంగాల్లో రాణించేలా విద్యార్థులను శక్తివంతం చేస్తు న్నారు. వారి అత్యుత్తమ విజయాలను గుర్తించి హైందవి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ ప్రతిష్టాత్మకమైన "ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు 2023"తో సత్కరించబడింది. హెచ్ఎంటీవీ మీడియా మేనేజ్‌మెంట్ నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు.



## జీహెచ్ఎంసీ చార్మినార్ జోనల్ కమిషనర్‌గా టి.వెంకన్న

**నవతెలంగాణ-ధూల్‌పేట్**

జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ నూతన జోనల్ కమిషనర్ గా టి.వెంకన్న సోమవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ జోనల్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన సామ్రాట్ అశోక్ సీడీఎంఏ జాయింట్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో శేరి లింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకన్నను జోనల్ కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బాధ్యతలు స్వీకరించిన వెంకన్నకు జోనల్ కమిషనర్ సామ్రాట్ అశోక్‌తో పాటు అధికారులు, ఉద్యోగులు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో జోన్ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.



# అర్హులైన పేదలందరికి 'డబుల్' ఇండ్లివ్వాలి

- గృహలక్ష్మి పథకం కింద రూ.5లక్షలు ఇవ్వాలి
- కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలి
- తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ
- జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట మహాధర్నా

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలనీ, గృహలక్ష్మి పథకం కింద రూ.3 లక్షలకు బదులు రూ.5 లక్షలివ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక, గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం ఎదుట సోమవారం మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు దరఖాస్తు దారులు, పేదలు భారీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీజీ నర్సింహారావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, నియామకాలు వస్తాయని నమ్మించిన కేసీఆర్ రెండు సార్లు అధికారంలోకి వచ్చారు కానీ వాగ్దానాలు నెరవేర్చలేదన్నారు. స్వాతంత్రం వచ్చి 75ఏండ్లు గడిచినా దేశంలో ఇప్పటికీ 20 కోట్ల మందికి ఇండ్లు లేవన్నారు. తెలంగాణ వ్యాప్తంగా దాదాపు ఐదు లక్షల డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టిస్తామని కేసీఆర్ హామీనిచ్చారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి మాటలు నమ్మి నగరంలో 10లక్షలకుపైగా ఇండ్లులేని పేదలు ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. రాజకీయ ప్రమేయం లేకుండా పారదర్శకంగా అర్హులకే డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ నగర కార్యదర్శి ఎం.వెంకటేష్ మాట్లాడుతూ నగరంలో ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్లిస్తామన్న హామీ నెరవేరలేదన్నారు. ఇండ్ల కోసం నగరంలో చేసిన దరఖాస్తులను పరిశీలన చేయలేదనీ, ఇప్పటి వరకు లబ్దిదారులను గుర్తించలేదన్నారు. కొంత మందికి మాత్రమే జీహెచ్ఎంసీ అధికారులు ఫోన్లు చేసి ఎంక్వైరీ చేశారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు హడావుడిగా సర్వే మొదలు పెట్టారన్నారు. పేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలేసుకుంటే భూ కబ్జాదారులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ భూముల్లో ఉన్నవారికి ఇండ్ల పట్టాలివ్వాలనీ, సొంత స్థలాలున్న వారికి గృహలక్ష్మి పథకం కింద రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త వారికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలనీ, జీవో 58 ప్రకారం పట్టాలివ్వాలన్నారు. ఏఐడీడబ్ల్యూఏ కార్యదర్శి కె.నాగలక్ష్మి, డీవైఎఫ్ఐ కార్యదర్శి ఎండీ జావీద్, కేవీపీఎస్ అధ్యక్షులు సుబ్బారావు మాట్లాడారు. నగరంలో ఇప్పటి వరకు 65వేల ఇండ్ల నిర్మాణం పూర్తై రెండేండ్లు గడుస్తున్నా వాటిని పంపిణీ చేయలేదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జూన్ 21న కొల్లూరులో కట్టిన 15వేల ఇండ్లలో ఆరుగురు లబ్దిదారులకు మాత్రం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించారన్నారు. ఎలాంటి రాజకీయ ఒత్తిడి, అవినీతికి తావు లేకుండా లాటరీ పద్ధతిలో పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ ప్రియాంకకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి ఎండీ జావేద్, సీఐటీయూ నగర అధ్యక్షులు జే.కుమారస్వామి, కేవీపీఎస్ నగర అధ్యక్షులు ఎం.దశరథ్, ఐద్వా నగర అధ్యక్షులు పద్మ పాల్గొన్నారు.



**ధూల్‌పేట్ :** పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు వెంటనే ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈశ్వర్ రావు డిమాండ్ చేశారు. సౌత్ ప్రజాసంఘాల (సీఐటీయూ, ఐద్వా, గిరిజన సంఘం, అవాజ్, డీవైఎఫ్ఐ) ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ సౌత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కూడా గత ఎన్నికలో చేసిన వాగ్దానలు అమలు చేయడంలో విఫలమయ్యాయన్నారు. వాగ్దానాలు ఇవ్వడంలో ఉన్న శ్రద్ధ అమలు చేయడంలో మాత్రం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు వెంటనే అర్హులైన వారిని గుర్తించి ఇండ్ల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల నిర్మాణం పూర్తయిన ఇండ్లలో ప్రజాసంఘాలుగా ఇండ్లు లేని పేద ప్రజలకు తామే ఇండ్లలోకి పంపించే విధంగా చర్యలకు పునుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎం.బాలు, శశికళ, మీనా, నాగేశ్వరరావు, కోటయ్య, జంగయ్య లక్ష్మమ్మ స్వామి, జీవన్, ఫర్జన, అశ్మ, అఫ్జల్ బేగం, సీఐటీయూ రాష్ట్ర నాయకులు రమేష్, కొట్టం రాజు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## సన్నబియ్యం, సరుకులు ఇవ్వండి




**నవతెలంగాణ-బంజారాహిల్స్**

నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్న పరిస్థితి దృష్ట్యా చౌక దుకాణాల ద్వారా సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ), ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) ఆధ్వర్యంలో రాష్ట్ర పౌరసరఫరాల భవన్‌ను సోమవారం ముట్టడించారు. రాష్ట్ర వ్యాప్తంగా తరలిన కార్యకర్తలు పలు డిమాండ్స్‌తో కూడిన ప్లకార్డులు పట్టుకుని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ధర్నానుద్దేశించి పీఓడబ్ల్యూ, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డి.స్వరూప, సీహెచ్.శిరోమణి, కె.కాశీనాథ్, కె.ఎస్.ప్రదీప్ మాట్లాడారు. రాష్ట్రంలో రెక్కల కష్టం మీద జీవనాధారం ఉండే పేదలే ఎక్కువ శ్రమకు తగ్గ వేతనం లేక దినదిన గండం నూరేండ్ల ఆయుష్షు లాగా వారి జీవనం ఉందన్నారు. దీనికి తోడు నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయన్నారు. కూరగాయలు ధరల నుంచి ఉప్పు, పప్పు, కారం, మంచినూనె, గ్యాస్ ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయాయని అని తెలిపారు. ఇక బియ్యం ధరలు చెప్పనవసరమే లేదన్నారు. గత ప్రభుత్వాలు తెల్ల రేషన్ కార్డుదారులకు 9 రకాల సరుకులు పంపిణీ చేస్తే ప్రజలకు కొంత ఊరట ఉండేదనీ, ఇప్పుడు అవి రద్దు చేసి బియ్యానికే పరిమితం చేయడంతో ప్రజలకు ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదన్నారు. రేషన్ షాపుల్లో ఇచ్చే బియ్యం కూడా ముక్కిపోయి, తినాలనిపించే విధంగా లేకపోవడంతో ప్రజలు అమ్ముకుంటున్నారని తెలిపారు. ఈ బియ్యానికి ప్రభుత్వం కేజీకి రూ.39.18 ఖర్చు చేస్తుందన్నారు. వారిని కూడా గ్రేడ్ 'ఎ' రకానికి క్వింటాలుకు రూ.2060, సాధారణ రకానికి క్వింటాలుకు రూ.2040 మద్దతు నిర్ణయించింది.. అంటే దొడ్డు బియ్యానికి, సన్నబియానికి రేటులో పెద్ద తేడా ఏమీ లేదనీ, సన్న బియ్యం ఇవ్వాలని కోరుతున్నట్టు తెలిపారు. రాష్ట్రం కూడా 5 కేజీలు ఇస్తే ప్రతి ఒక్కరికీ కేంద్రం బియ్యంతో కలిపి 10 కేజీల సన్న బియ్యం వస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రతి పథకానికీ రేషన్ కార్డును లింగ్ పెట్టే ప్రభుత్వం, తొమ్మిదేండ్ల నుంచి కొత్త వారికి రేషన్ కార్డులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కొత్తవి ఇవ్వక పోగా ఉన్న కార్డులను కూడా సుమారు 20 లక్షల మందిని అర్హులైన తొలగించారనీ, వాటిని పునరుద్ధరించాలనీ, కొత్త వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్యాస్ ధర ఇప్పటికే రూ.1200 అయ్యిందనీ, సిలిండర్‌ను రూ.500కే ఇవ్వాలని కోరారు. ఈ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించి పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జాయింట్ కమిషనర్ ఉషారాణికి ప్రతినిధి బృందం వినతిపత్రం అందజేసింది. ఈ కార్యక్రమంలో పీవైఎల్, పీఓడబ్ల్యూ రాష్ట్ర నాయకులు జయ, బి.కిషన్, గోదావరి, ఝాన్సీ, ఈశ్వర్, రాకేష్, లలిత, మంగతాయి, ప్రతాప్, వరలక్ష్మి, లక్ష్మిబాయి, బుచ్చిరాజు, భూషణ్ కృష్ణ, లక్ష్మి, నాగమణి, సౌజన్య, శారద, మోహన్ రెడ్డి, నాయకులు రవికుమార్, సిద్ధూ, ప్రేమ్ సింగ్, పుష్ప, దేవమణి, విజయ, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## 'ఎన్నిక లేని' లెఫ్టినెంట్ గవర్నర్ చేతిలో అధికారాలు రాజ్యాంగ విరుద్ధం

**నవతెలంగాణ-హిమాయత్‌నగర్**

దేశ రాజధాని ఢిల్లీలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఆమ్ ఆద్మీ ప్రభుత్వ సేవలను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ రాజ్యాంగ విరుద్ధమనీ, ఇది 'ఎన్నికలేని' లెఫ్టినెంట్ గవర్నర్ చేతిలో అధికారాలు కల్పించడమే అని ఆమ్ ఆద్మీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ విమర్శించారు. పరిపాలనా సేవలపై ఢిల్లీ ఆఫ్ ప్రభుత్వ అధికార పరిధిపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ మార్గాన్ని ఉపయోగించుకోవడం దుర్మార్గమన్నారు. 'ఎన్నికైన ప్రభుత్వ పౌర సేవలను నియంత్రించే నల్ల ఆర్డినెన్సు'ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా నిరసనలు తెలుపాలని ఆమ్ ఆద్మీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఆమ్ ఆద్మీ తెలంగాణ శాఖ హిమాయత్‌నగర్, లిబర్టీలోని ఆఫ్ రాష్ట్ర కార్యాలయంలో "నల్ల ఆర్డినెన్సు"లను వ్యతిరేకిస్తూ సోమవారం నిరసన సభ నిర్వహించింది. ఈ సభకు డాక్టర్ దిడ్డి సుధాకర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యతిరేక ఆర్డినెన్సులు తెచ్చి దేశ సమాఖ్య నిర్మాణాన్ని నాశనం చేస్తుందన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నిజాయితీ రాజకీయాల శక్తిని ఎదుర్కోలేక నిరంకుశ ఆర్డినెన్సులను మోడీ ప్రభుత్వం ప్రవేశపెడుతుందన్నారు. దేశ సమాఖ్య నిర్మాణాన్ని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై దాడులు చేస్తే ఉరుకునేది లేదనీ, తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్ మాటాడుతూ మోడీ ప్రభుత్వం వివాదాస్పద ఆర్డినెన్స్ తెచ్చి ప్రజాస్వామ్యానికి ద్రోహం చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాల అధికారాలు కత్తిరించడం ఏంటని ప్రశ్నించారు. ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్డినెన్స్ స్పష్టంగా రాజ్యాంగ విరుద్ధమనీ, నిస్సందేహంగా సుప్రీంకోర్టు కొట్టివేస్తుందని చెప్పారు. ఈ సభ కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు ఎండి.మజీద్, డాక్టర్ పాండు రంగయ్య, అధికార ప్రతినిధులు ప్రవీణ్ యాదవ్, పరీక్షిత్, మహమూద్ అలీ, నేతలు శేషాన్, షహదత్, జైసింగ్, కొడంగల్ శ్రీనివాస్, మోమిన్, జావీద్ షరీఫ్, సలావుద్దీన్, టి.రాకేష్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



## నల్ల బ్యాడ్జీలతో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసన




**నవతెలంగాణ-ఓయూ**

తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఓయూలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి సోమవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ రెగ్యులరైజ్ చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఓయూ జేఏసీ చైర్మెన్ డాక్టర్ ఎ.పరశురాం మాట్లాడుతూ 60 రోజులుగా తాము ఆందోళన చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా సీఎం స్పందించి తమ రెగ్యులరైజేషన్ పై తగిన ప్రకటన చేసి వెంటనే ప్రక్రియను ప్రారంభించాలనీ, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఓయూ జేఏసీ కన్వీనర్ డాక్టర్ డి.ధర్మతేజ, డాక్టర్ జితేందర్‌రెడ్డి, డాక్టర్ శైలజారెడ్డి, డాక్టర్ వినీత పాండే, అంబటి శ్రీనివాస్, డాక్టర్ డి.తిరుపతి, డాక్టర్ ఎ.కవితా రెడ్డి, డాక్టర్ విజయ్, డాక్టర్ శంషుద్దీన్ పాల్గొన్నారు.

## పనుల పరిశీలన

**నవతెలంగాణ-ఓయూ**

తార్నాక డివిజన్‌లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నత అధికారులతో కలిసి పరిశీలించారు. కింటీ కాలనీలో నిర్మాణ దశలో ఉన్న ప్రభుత్వ గ్రంథాలయం పనులను పరిశీలించారు. గ్రంథాలయ నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్ హై టెన్షన్ వైర్ల తొలగింపు విషయమై విద్యుత్‌శాఖ అధికారులతో చర్చించి నిర్మాణానికి ఎలాంటి అవంతరాలు కలగకుండా చూడాలని కోరారు. అనంతరం లాలాపేట్ ప్రొ.జయశంకర్ స్టేడియంలో నిర్మితమవుతున్న స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులను తనిఖీ చేసి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. లాలాపేట్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరగా ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. అనంతరం తార్నాక వార్డ్ ఆఫీస్‌ను సందర్శించారు. ఆఫీస్ రికార్డును తనిఖీ చేసి ప్రభుత్వ అధికారులు ప్రజలకు ఎల్లవేళ అందుబాటులో ఉండాలనీ, ప్రజా సమస్యలు, వాటి పరిష్కారానికి సంబంధించిన పుస్తకాల రికార్డులను ఉంచాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఎంసీ, శానిటేషన్, ఎంటమాలజీ, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, హార్టికల్చర్, విద్యుత్‌శాఖ, జలమండలి శాఖల అధికారులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## అంబర్‌పేటను అత్యుత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా



**నవతెలంగాణ-అంబర్‌పేట**

నగరంలోనే అత్యుత్తమ నియోజకవర్గంగా అంబర్‌పేటను తీర్చిదిద్దానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సోమవారం గోల్నాక డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్‌లో రూ.45 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం నెహ్రూనగర్‌లో పాదయాత్ర నిర్వహించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కోరినట్లు కాలనీలో వీధి దీపాలను వెంటనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. దశల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులతో నియోజకవర్గంలోని అన్ని కాలనీలు, బస్తీలు కొత్త రూపును సంతరించుకుంటున్నాయని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పాదయాత్రలు నిర్వహించి, సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరిస్తున్నామని తెలిపారు. శంకుస్థాపన అనంతరం ఎమ్మెల్యే నెహ్రూనగర్‌లోని శ్రీ ఉమా మహేశ్వరి ఆలయాన్ని సందర్శించి, అమ్మవారిని దర్శించుకున్నారు. రానున్న బోనాల పండుగ నేపథ్యంలో అమ్మ వారి ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లను చేయాలనీ, నీటి సరఫరా, విద్యుత్ సదుపాయం ఉండే విధంగా చూడాలనీ, హై మాస్ట్ లైట్లను ఏర్పాటు చేయాలనీ, ఆలయానికి పెయింటింగ్ వేయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ ప్రవీణ్, ఎలక్ట్రికల్ డీఈ రమణారెడ్డి, ఏఈ విజేందర్, వాటర్ వర్క్స్ గురునాథ్, ఏఈ శేఖర్, నాయకులు భరత్ రాజ్, రాము, రాజు, రంజిత్ రెడ్డి, విశ్వనాథ్, వెంకటేష్, సంతోష్, నిరంజన్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## పైప్ లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలి



**నవతెలంగాణ-అడిక్‌మెట్**

నూతన డ్రయినేజీ పైప్ లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలి అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని అడిక్‌మెట్ డివిజన్ ఎస్‌విఎస్ కాలేజ్ పక్కన గల్లీలో డ్రయినేజీ పైప్ లైన్ పనులను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను కోరారు. నాణ్యతలో రాజీ పడకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జై సింహ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి సురేందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మనోహర్‌సింగ్, ఖదీర్, అబ్బో బాయ్, సత్యనారాయణ, ఖలీల్, టైలర్ శీను, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 15న ఓబీసీ సమస్యలపై జాతీయ స్థాయి సదస్సు



**నవతెలంగాణ-బంజారాహిల్స్**

ఈనెల 15వ తేదీన రవీంద్రభారతిలో కులగణన ఓబీసీ సమస్యలపై జాతీయస్థాయి సమావేశం నిర్వహించనున్నట్టు జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్ తెలిపారు. సోమవారం సోమజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేషనల్ కన్వెన్షన్ పోస్టర్‌ను ప్రముఖ సామాజిక కార్యకర్త లీడ్ ఫౌండేషన్ గ్లోబల్ అధ్యక్షుడు డాక్టర్ హరి ఎప్పన్నపల్లితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ కన్వెన్షన్ కు ఢిల్లీ నుంచి జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ, ఢిల్లీ యూనివర్సిటీ, పాండిచ్చేరి యూనివర్సిటీ, బెనారస్ హిందూ యూనివర్సిటీ ఇతర కేంద్ర విశ్వవిద్యాలయాల నుంచి ఐఐటీలు, ఎన్ఐటీల నుంచి విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లు పాల్గొంటారని తెలిపారు. ఈ కన్వెన్షన్‌కు ముఖ్య అతిథిగా డీఎంకే పార్టీ పార్లమెంట్ సభ్యుడు పీ.విల్సన్, తెలంగాణ ఎక్సైజ్‌శాఖ మంత్రి వి.శ్రీని వాస్‌గౌడ్, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, వదిరాజు రవిచంద్ర, తమిళనాడు నుంచి ఓబీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ కరుణానిధి, బీపీ మండల్ మనవడు ప్రొఫెసర్ సూరజ్ మండల్, హైదరాబాద్ కేంద్రీయ విద్యాలయం నుంచి ప్రొఫెసర్లు పిల్లలమర్రి రాములు, ఈ.వెంకటేశు, బెనారస్ హిందూ యూనివర్సిటీ నుంచి అసిస్టెంట్ ప్రొఫెసర్ అంజయ్య, గుజరాత్ ఓబీసీ పరిషత్ అధ్యక్షుడు గడావి, మధ్యప్రదేశ్ నుంచి ఓబీసీ మహాసభ అధ్యక్షులు విజయకుమార్, కిరణ్ కుమార్ పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ డిక్లరేషన్‌ను రిలీజ్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పిడికిలి రాజు, డిగ్రీ కాలేజ్ లెక్చరర్ బీసీ అసోసియేషన్ అధ్యక్షుడు బాల శ్రీనివాస్, సోషల్ జస్టిస్ పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ కె.విగౌడ్, ప్రముఖ జర్నలిస్టు భద్ర, ఏఐఓబిసిఎస్ఐ సభ్యులు అరుణ్ కేతన్, కొండల్, సాయికిరణ్, వెంకటేష్, మల్లేష్, పాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ చదివే బీసీ విద్యార్థులందరికీ పూర్తి ఫీజులను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలి

**నవతెలంగాణ-ఓయూ**

ర్యాంకులతో సంబంధం లేకుండా ఇంజినీరింగ్ చదివే బీసీ విద్యార్థులందరికీ పూర్తి ఫీజులను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని కోరుతూ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంని కలిసి బీసీ సంక్షేమ సంఘం నేతలు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 10 వేల ర్యాంక్ దాటిన బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు చెల్లించకపోవడంతో ఇంజినీరింగ్ చదువును కొనసాగించలేకపోతున్నారనీ, 10 వేల ర్యాంక్ దాటిన వారికి కేవలం రూ.35 వేలు మాత్రమే చెల్లించడంతో మిగతా ఫీజు చెల్లించలేక అవస్థలు పడుతున్నారని తెలిపారు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు ర్యాంకులతో సంబంధం లేకుండా ప్రభుత్వమే పూర్తి ఫీజులను చెల్లిస్తుందనీ, ఇది సంతోషమే కానీ బీసీల విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపించడం సరికాదన్నారు. 10 వేల ర్యాంక్ నిబంధనను ఎత్తివేయాలనీ, లేని పక్షంలో వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహేష్ యాదవ్,ఈడిగ శ్రీనివాస్, ప్రభాకర్, మధు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.






## 6న ఇందిరా పార్కు వద్ద ధర్నా

**నవతెలంగాణ-ఓయూ**

ఇండ్లు లేని పేదలకు డబల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఇండ్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, గుడిసెవాసులకు పట్టాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలనీ, న్యాయపరమైన సమస్యలు పరిష్కరించి జీవో 58 ప్రకారం క్రమబద్ధీకరణ చేయాలనే డిమాండ్లతో ఈ నెల 6వ తేదీన ఇందిరా పార్క్ దగ్గర జరిగే ధర్నా పోస్టర్‌ను చిలకలగూడ చౌరస్తాలోని గాంధీ విగ్రహం ఎదుట సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భూదాన్ భూముల్లో గుడిసెలు వేసుకున్న గుడిసె వాసులందరికీ పట్టాలివ్వాలని అనేక రోజులుగా పోరాటాలు కొనసాగిస్తుంటే వారి పై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గం అన్నారు. తక్షణమే వారి పైన పెట్టినా అక్రమ కేసులను ఎత్తేయాలనీ, జీవో 58 కింద దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ఖాళీ స్థలాలను క్రమబద్ధీకరించి ఇండ్ల నిర్మాణానికి గృహలక్ష్మి పథకం కింద రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సికింద్రాబాద్ సహాయ కార్యదర్శి కొమరెల్లి బాబు, మెట్టుగూడ కార్యదర్శి తోకల సోమయ్య, అడ్డగుట్ట కార్యదర్శి పాకాల యాదగిరి, తార్నాక కార్యదర్శి షేక్ మొహమ్మద్, గడ్డం యాదగిరి, రాములు, శ్రీహరి, కాసిం, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అబిడ్స్ డాక్ సదన్ ఎదుట పోస్టల్ ఉద్యోగుల లాంగ్ డే ధర్నా

**నవతెలంగాణ-సుల్తాన్‌బజార్**

టార్గెట్లు, మహా లాగిన్లు, కొత్త పెన్షన్ విధానాలతో పోస్ట్‌మెన్స్‌పై జరుగుతున్న వేధింపులను అరికట్టాలని కోరుతూ ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ పోస్ట్‌మాన్/ఎంటిఎస్ ఆధ్వర్యంలో అబిడ్స్‌లోని డాక్ సదన్ ప్రాంగణంలో లాంగ్ డే ధర్నాను ఉద్యోగులు నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ ధర్నాలో రాష్ట్రం నలుమూలల నుంచి తరలి వచ్చిన పోస్టల్ ఉద్యోగులను ఉద్దేశించి ఏఐపిఈయు తెలంగాణ సర్కిల్ సెక్రెటరీ ఎం.మదు సూధన్ రావు మాట్లాడుతూ సెంట్రల్ హెడ్ కమిటీ పిలుపు మేరకు ఈనెల 20వ తేదీన ఢిల్లీలోని ప్రధాన డాక్ సదన్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. గతంలో పోస్టల్ ఉద్యోగులు 25 డిమాండ్లపై ఢిల్లీలోని డాక్ సెక్రెటరి వినీత్ పాండేకు వినతి పత్రం అందించినా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. పోస్టల్ శాఖలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలనీ, ఒకే పనిని ముగ్గురుతో చేయిస్తూ పని భారంతో ఉద్యోగస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. టార్గెట్లు, మహా లాగిన్ పేరిట ఉద్యోగులపై జరుగుతున్న వేధింపులను అరికట్టాలని డిమాండ్ చేశారు. పోస్టల్ ఉద్యోగుల కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. యూనిఫాంకు ఇస్తున్న రూ.5వేల అలవెన్సును రూ.15 వేలకు పెంచాలని కోరారు. ఈ సమస్యల పై కేంద్ర ప్రభుత్వం స్పందించకుంటే రానున్న రోజుల్లో తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీ 3 సర్కిల్ సెక్రెటరీ శ్రావణ కుమార్, ఆల్ ఇండియా కాన్ఫెడరేషన్ టీఎస్ సర్కిల్ ప్రధాన కార్యదర్శి అజీజ్, మాజీ సర్కిల్ సెక్రెటరి ఓంప్రకాష్, కో-ఆర్డినేటర్ కమిటీ చైర్మన్ జలాలుద్దీన్, జీడిఎస్ సర్కిల్ సెక్రెటరి చారి, సర్కిల్ అడ్మిన్ సుర్జీత్కుమార్, అకౌంట్స్ సర్కిల్ సెక్రెటరీ డీఎస్.మూర్తి, ఇతర ఉద్యోగ నాయకులు పాల్గొన్నారు.



## టోర్నమెంట్ పోటీలో పాల్గొనే వారితో ఎమ్మెల్యే సమావేశం



**నవతెలంగాణ-జూబ్లీహిల్స్**

ఈనెల 24వ తేదీన మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం ఎస్‌పీఆర్ హిల్స్‌లోని ఐదెకరాల క్రికెట్ మైదానంలో పోటీల్లో పాల్గొనే యువకులతో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సమావేశం ఏర్పాటు చేసి, వారికి కావాల్సిన క్రికెట్ బ్యాట్లు, ఇతర పరికరాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ పోటీలకు స్పోర్ట్స్ అథారిటీ నుంచి అధికారులు పాల్గొని మొదటి రెండో, మూడో బహుమతులను నిర్ణయిస్తారని తెలిపారు. మొదటి బహుమతి రూ.లక్ష, రెండో బహుమతి రూ.50వేలు, మూడో బహుమతి రూ.25వేలు అందజేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రహమత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, యూసుఫ్ గూడ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్, అన్ని డివిజన్ల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జీవో 46ను వెంటనే రద్దు చేయాలి

**నవతెలంగాణ-ఓయూ**

రాష్ట్రంలోని వివిధ జిల్లాల పోలీస్ ఉద్యోగ ఆశావాహులు జీవో 46ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ సోమవారం "చలో ఓయూ' అనే నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లా నుంచి ఓయూకు చేరుకున్న వారు ప్లకార్డ్స్‌తో నిరసన తెలిపారు. పోలీసులు వారిని అరెస్ట్ చేసి ఓయూ పీఎస్‌కు తరలించారు.

## ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**నవతెలంగాణ-సుల్తాన్‌బజార్**

కోఠి డీఎంహెచ్ఎస్ యూనిట్ టీఎన్‌జీఓ అధ్యక్షులు ఎం.ప్రభాకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలకే అందించి శుభాకాంక్షలు తెలిపిన డైరెక్టర్ ఆఫ్ హెల్త్ (డీహెచ్) డాక్టర్ శ్రీనివాస్ రావు, యూనిట్ నాయకులు క్రాంతి కిరణ్, హరి, చక్రధర్, ప్రభాకర్, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోటుబుక్కులు, ప్లేట్‌లు, గ్లాసుల పంపిణీ

నవతెలంగాణ-శామీర్‌పేట



మూడు చింతలపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం హెచ్‌ఎం. సునీత ఆధ్వర్యంలో లరస్ ల్యాబ్స్ వారు విద్యార్థులకు నోట్ బుక్స్, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం. సునీత మాట్లాడుతూ స్కూల్‌ని దత్తత చేసుకొని పాఠశాలను ఆదర్శంగా తీర్చి దిద్దారని, తరగతి గదులకు పెయింటింగ్, ఫర్నిచర్, కంప్యూటర్, ప్రింటర్ ఇచ్చారని, అలాగే పిల్లలకు ప్రతి సంవత్సరం నోటుబుక్కులు, బ్యాగులు అందజేస్తున్నరన్నారు. ఈ సంవత్సరం కూడా ఇచ్చారని తెలిపారు. లరస్ ల్యాబ్స్ వారికి స్కూల్ తరపున హెచ్ ఎం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోలారస్ లాబ్స్ వైస్ చైర్మెన్ రమణారావు గారు.సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ శివ లక్ష్మీ, చాముండేశ్వరి, ఉపాధ్యాయులు ప్రసన్న కుమారి కళావతి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం కృషి

- కౌన్సిలర్ నడికొప్పు ఉమానాగరాజు

నవతెలంగాణ- మేడ్చల్



మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు అభివృద్దే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తానని కౌన్సిలర్ నడికొప్పు ఉమానాగరాజు అన్నారు. సోమవారం వార్డు పరిధిలోని ఎన్జీవోఎస్ కాలనీలో రూ.10లక్షల నిధుల వ్యయంతో నిర్మించనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహ రెడ్డితో కలసి కౌన్సిలర్ ఉమా నాగరాజు ప్రారంభించారు. కౌన్సిలర్ ఉమా నాగరాజు మాట్లాడుతూ చైర్ పర్సన్ మర్రి దీపిక రెడ్డి నర్సింహ రెడ్డి సహకారంతో వార్డును ప్రణాళికతో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు గీత,వార్డు అధ్యక్షుడు కుద్రుద్దీన్,బాలరాజ్,బాబిరెడ్డి, సంతోష్, ఉమేష్, నాగభూషణ్,సత్తయ్య, లక్ష్మి,నాగమణి, బిక్షపతి, అక్బర్ పాల్గొన్నారు.

# పేదలకు 100 గజాల జాగ ఇవ్వలేని సర్కారెందుకు..?

- ప్రజల భూములు కార్పొరేట్ల ధారాదత్తం
- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్,
- ప్రజాసంఘాల పోరాట వేదిక



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజలకు 100 గజాలు జాగా ఇవ్వలేని ప్రభుత్వం బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ము కాస్తూ.. భూములను ధారాదత్తం చేస్తుందని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర నాయకులు డీజీ నరసింహారావు విమర్శించారు. తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సోమవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు పాలడుగు భాస్కర్, డీజీ నరసింహారావు హాజరై మాట్లాడుతూ ప్రస్తుతమున్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పేదల పక్షమా పెట్టుబడిదారుల పక్షమా తేల్చుకోవాలని హెచ్చరించారు. ఈ రాష్ట్రంలో ఉన్న కార్మికులు, కర్షకులు, పేదలు, వ్యవసాయ కార్మికులు, మహిళలు ఏకమై ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో అనేక జిల్లాల్లో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేశారని... ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి ఆ గుడిసెలు తీసేయించి లాఠీ చార్జీలు చేసి అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసమన్నారు. మోడీ సర్కారు 2022 నాటికి అందరికీ ఇండ్లు నిర్మించి ఇస్తామని వాగ్దానం చేసినా.. నేటికీ అది అమలు చేయలేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఇంటి స్థలం ఉన్న పేదలకు రూ. పదిలక్షలు, రాష్ట్ర ప్రభుత్వం మరొక ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అంతేగాక ఈ రాష్ట్రంలో ఉన్న కొద్దిమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వం అండదండతో కోట్లాది రూపాయలు విలువచేసే భూములను కబ్జా చేస్తుంటే ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. మన దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు దాటినా నేటికీ ఉండడానికి 100 గజాలూ లేకుండా బాధపడే పరిస్థితి ఎందుకు ఉన్నదో ప్రభుత్వం ఆలోచించుకోవాలన్నారు. రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేండ్లు పూర్తిచేసుకుని.. దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న తరుణంలోనూ కనీస వేతనాల జీవోలు సవరించకపోవడం వలన కార్మికులు లక్షల కోట్ల రూపాయలు నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జీవోలను సవరించి కార్మికులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న హత్యలు, లైంగికదాడులకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు. నిరుద్యోగ యువతకు వెంటనే ఉపాధి అవకాశాలు కల్పించాలనీ, పెరుగుతున్న ధరలను అదుపు చేయాలన్నారు. ధర్నా అనంతరం తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు డీఆర్వో నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అశోక్, చంద్రశేఖర్, ఐద్వా నాయకులు వినోదా, మంగ, ఎన్‌పీఆర్డీ నాయకులు వెంకటేష్, రమేష్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాలపీర్, కృపా సాగర్ , డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు శ్రీనివాస్, సీఐటీయూ నాయకులు గణేష్, వెంకన్న, సబిత, రాజశేఖర్, ఉన్ని కృష్ణ, లింగస్వామి శ్రీనివాస్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## సబ్దర్ నగర్‌లో నూతన మంచినీటి పైపులైన్ పనులు ప్రారంభం



నవతెలంగాణ- కేపీహెచ్‌బీ

మిషన్ భగీరథ పథకం ద్వారా తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు తాగునీటి ఇబ్బందులను తొలగించారని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసోద్దిన్ అన్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సబ్దర్ నగర్ ఈ బ్లాక్ లో సోమవారం నూతన మంచినీటి పైపులైన్ పనులను ఆమెతో పాటు మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ మహమ్మద్ గౌసుద్దీన్, వాటర్ వర్క్స్ మేనేజర్ విలియం ప్రకాష్‌లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సబ్దర్ నగర్‌లో పేద, మధ్యతరగతి ప్రజలు నివసిస్తున్నారని వారికి మంచినీటి కొరత చాలా ఉందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లడంతో వారి సహాయ సహకారాలతో మంచినీటి పైప్ లైన్ పనులను ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కోఆర్డినేటర్ వీరారెడ్డి, నాగుల సత్యం, జ్ఞానేశ్వర్, అబ్దుల్ హమీద్, సలీం, నార్లపురం నాగరాజు, మహబూబ్, సంజీవ, అస్లాం, యోగి రాజు, చిరంజీవి, రాఘవేందర్, హేమంత్, సంతోష్, నారాయణ, విజయ, కౌసల్య, ప్రశాంతి, హైమ, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో యువకులు చేరిక

- గులాబీ కండువా కప్పి పార్టీలోకి

ఆహ్వానించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల 132 డివిజన్ న్యూ వివేకానంద నగర్ కు చెందిన యువకులు బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై సోమవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యువకులకు ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సారుధ్యంలో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. పార్టీలో చేరిన యువకులు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు, పార్టీలో చేరిన కేమ శ్రీనివాస్ బృందం పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలి



- మంత్రి మల్లారెడ్డి

నవతెలంగాణ- మేడ్చల్

చిన్నప్పటి నుండే విద్యార్థులు కష్టపడి చదువుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలుస్తారని రాష్ట్ర కార్మిక మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పూడూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సేహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.30లక్షల నిధుల వ్యయంతో చేపట్టిన పాఠశాల పునరుద్ధరీకరణ పనులను మంత్రి మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ సీఎం కెసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టినంక 7వేల కోట్లతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించినట్టుగా తెలిపారు. పాఠశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన సెహగల్ ఫౌండేషన్ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. సర్పంచ్ బాబు యాదవ్ మాట్లాడుతూ సెగల్ ఫౌండేషన్ వారికి అందించాల్సిన రూ.4లక్షల ఆర్థిక సహాయం చేసిన మజ్జిగ తిరుపతిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రజలను తన చమత్కారమైన మాటల ద్వారా నవ్వించే నవ్వుల రారాజు మంత్రి మల్లారెడ్డి కొనియాడారు. అనంతరం సర్పంచ్ తన సొంత నిధులతో ప్రాథమిక, ఉన్నంత పాఠశాల విద్యార్థులకు షుష్ పంపిణీ చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి,జెడ్పీటీసీ శైలజవిజయా నందా రెడ్డి, వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్, ఎంపీటీసీ నీరుడి రఘు,ఉప సర్పంచ్ మానేపల్లి వెంకటేష్,ప్రధానోపాధ్యాయులు మధుసూధన్ రెడ్డి,జగదీష్,విద్యా కమిటీ చైర్ పర్సన్ తపాల మాధవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు డప్పు కృష్ణ,నాయకులు కోలా వెంకటేష్,గాదం రాములు,ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భాగ్యరెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- మేడ్చల్



మానవత్వానికి, నీతి నిజాయితికి నిలువెత్తు నిదర్శనం మేడ్చల్ మండల పరిధిలోని డబిల్‌పూర్ గ్రామనికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వీర్లపల్లి భాగ్యరెడ్డిని గ్రామ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు జింకల నరేష్ అన్నారు. సోమవారం మేడ్చల్ మండలంలోని డబిల్ పూర్ గ్రామంలో వీర్లపల్లి భాగ్యరెడ్డి పుట్టినరోజు వేడుకలను యువకులు, అభిమానులు, నాయకుల మధ్య ఘనంగా జరిగాయి. అతకుముందు మేడ్చల్ పట్టణంలోని సాయిబాబా ఆలయంలో కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డితో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణములో మంత్రి మల్లారెడ్డి శాలువా కప్పి కేక్ కట్ చేసి భాగ్య రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డబిల్ పూర్ గ్రామ ప్రధాన కూడలి వద్ద నుండి అతిపెద్ద గజమాలతో జింకల నరేష్ ఆధ్వర్యంలో నాయకులు, అభిమానులు భాగ్యరెడ్డికి ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని డిపో నుండి తన ఇంటి వరకు కారులో భారీ ర్యాలి నిర్వహించారు.అనంతరం ఇంటివద్ద ఏర్పాటు చేసిన పుట్టినరోజు కార్యక్రమంలో పలువురు నాయకులు, అభిమానులు, గ్రామస్తులు విచ్చేసి కేక్ కట్ చేసి శాలువాలు, పూల దండలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డబిల్ పూర్ మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి,జిల్లా కో ఆప్షన్ గౌస్, నాయకులు తలారి అశోక్,ఉప్పరి శ్రీనివాస్,సార శ్రీనివాస్,పెరిక మల్లేష్,వార్డు సభ్యులు కొమ్ము శ్రీనివాస్, దామోదర్ రెడ్డి, స్వప్న శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు జింకల నరేష్, పానుగంటి ప్రవీణ్ కుమార్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజ లు సోమవారం శంభీపూర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్సీ మాట్లా డుతూ సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్

## పూడూరు గ్రామ పర్యటన వల్ల గ్రామానికి ఒరిగిందేం లేదు

- యాటవెల్లి హన్మంత్ రెడ్డి



నవతెలంగాణ -మేడ్చల్

మంత్రి మల్లారెడ్డి పూడూరు గ్రామ పర్యటన వల్ల గ్రామానికి ఒరిగింది ఏంలేదని మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు, వార్డు సభ్యుడు యాటవెల్లి హన్మంత్ రెడ్డి విమర్శించారు. సోమవారం మంత్రి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ సమస్యలు మంత్రికి చెప్పడానికి కనీస సమయము కూడ ఇవ్వలేదని ఆరోపించారు. సమస్యలను మంత్రికి చెప్పే క్రమంలోనే అర్ధాంత రంగా సమావేశం నుండి వెళ్లిపోవడం ఏంటని ప్రశ్నించారు. గ్రామ సమస్యలు చెప్పడానికి కనీస సమయం ఇవ్వరాని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ పరిధిలో ఇంతవరకు ఒక్కరికి కూడా దళిత బంధు,పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులు,పే దలం దరికీ సరైన న్యాయం చేస్తామని తెలియజేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో మేడ్చల్ నియోజకవ ర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## గురుపౌర్ణమి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపి వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని ఐడీపీఎల్ చౌరస్తా, ఐడీపీఎల్ కాలనీలోని సాయిబాబ ఆలయంలో సోమవారం గురు పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే ప్రతి మనిషికి ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు. అనంతరం భక్తులకు గురుపౌర్ణిమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, భక్తులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ప్రశాంతతకు నిలయాలు దేవాలయాలు



లయన్ డాక్టర్ చిల్లా రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

యాంత్రిక జీవనానికి అనువాటు పడ్డ ప్రజలకు దేవాలయాలలోనే ప్రశాంతత దొరుకుతుందని సంఘ సేవకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్య గాంధీనగర్ అధ్యక్షులు, శ్రీ లలితా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షులు లయన్ డాక్టర్ చిల్లా రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం "గురు పౌర్ణమి "పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ సర్కిల్ రంగారెడ్డి నగర్ డివిజన్ పంచశీల కాలనీలోని శ్రీ లలితా పరమేశ్వరి, బాలశాస్త, కపర్దీశ్వర స్వామి (స్ఫటిక లింగం) సీతారామాంజనేయ స్వామి, సాయిబాబా దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి జి. కిషోర్ బాబు ఉపాధ్యక్షులు ఐ. వినోద్ కుమార్ ,కోశాధికారి సలాది సత్యనారాయణ మూర్తి, కార్యనిర్వాహక కార్యదర్శి రమణ, కిట్టు, రాకేష్, చంద్రకళ,కిరణ్, శర్మ మల్లేష్, గోపాల్‌రెడ్డి, సూర్యనారయణ, ఆలయ భక్తులు సభ్యులు, తరులు పాల్గొన్నారు.



## ప్రగతి నగర్ సాయిబాబా ఆలయంలో మేయర్ ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-దుండిగల్

గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా మేయర్ శ్రీమతి శ్రీ కోలన్ నీలా గోపాల్ రెడ్డి , కమీషనర్ రామకృష్ణ రావు, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ చైర్మెన్ చల్లా సుధీర్ రెడ్డితో కలిసి ప్రగతి నగర్ సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ ప్రజలందరికీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసారు.అనంతరం అన్నవితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ కార్పొరేటర్ ఇంద్రజిత్ రెడ్డి, ఎన్ఎంసీ ఆయా విభాగాల అధికారులు సిబ్బంది,బిఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ రాములు నాయక్, మహిళా నాయకులు సబిత జలంధర్ రెడ్డి, ఎన్ఎంసీ బీఆర్ఎస్ ఆర్గనైజింగ్ జాయింట్ సెక్రెటరీలు సాంబశివ రెడ్డి, దండుగుల స్వామి, ఆలయ కమిటీ సభ్యులు, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మెకానిక్ అసోసియేషన్ సభ్యులు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



వరల్డ్ మెకానిక్ డే సందర్భంగా సుచిత్ర - కొంపల్లికి చెందిన మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సోమవారం ఎమ్మెల్యే కేపీ వివేకానందని చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పాండు, కిరణ్, రామ్మోహన్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

నవతెలంగాణ- మేడ్చల్



మేడ్చల్ పట్టణంలోని సాయిబాబా ఆలయంలో సోమవారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. నిర్వాహకులు ఏర్పాటు చేసిన భక్తి పాటలతో కూడిన సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకటుకున్నాయి. ఆలయ కమిటీ చైర్మెన్ దాత్రిక సింహం మాట్లాడుతూ 8వేల మందికి పైగా భక్తులు బాబాను దర్శించుకున్నారని అన్నారు. భక్తులందరికి సరిపడే విధంగా అన్నదానం చేసినట్లు తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మంత్రి మల్లారెడ్డి, మేడ్చల్ జోన్ డీసీపీ సందీప్ రావు, ఏసీపి వెంకట్ రెడ్డి,సీఐ రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నియోజక వర్గ కో ఆర్డినేటర్ హరివర్ధన్ రెడ్డి,విద్యాలయాల పునర్ నిర్మాణ దాత సుభాష్ రెడ్డిలు విచ్చేసి బాబాను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దాత్రిక సింహం,మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ రెడ్డి, వైస్ చైర్మెన్ రమేష్, ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, జెడ్పీటీసీ శైలజ విజయానందా రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఆలయ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## గురు పూర్ణిమ వేడుకల్లో శంభీపూర్ క్రిష్ణ



నవతెలంగాణ-దుండిగల్

గురు పూర్ణిమ సందర్భంగా పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం మండలం కిస్టాయిపల్లి గ్రామంలో గురుపూర్ణిమ సందర్భంగా సాయి బాబా ఆలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శంకర్ నాయక్, ఎల్లుగారి సత్యనారాయణ, సీనియర్ నాయకులు జక్కుల శ్రీనివాస్ యాదవ్, సుధాకర్ రెడ్డి, వావిలాల పాక్స్ వైస్ చైర్మెన్ విద్యానంద్ రావు, భౌరంపేట పాక్స్ వైస్ చైర్మెన్ నల్తూరి క్రిష్ణ, వార్డు మెంబర్ ఇంద్రసేన, మాజీ యం.పి.టి.సి. బండారి మహేష్, పాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి నగేష్, 27వ వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్, నాయకులు బల్వాంత్ రెడ్డి, హరీష్, వెంకటేష్, సద్దాం, రాము, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధిరాములుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల 132 డివిజన్ కు చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు సోమవారం తన పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానందుని చింతల్‌లోని తన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకంక్షలు తెలియజేశారు. ఈ కార్యకమంలో మాజీ ప్రధానిధులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నిజాంపేట్ ఏ. ఎస్ రాజు నగర్ రాఘవ రెడ్డి గార్డెన్స్ హై టెన్షన్ లైన్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డెలీజియా బేకరి కేఫ్‌ను ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ నిర్వాహకులు గిరి ప్రసాద్,వారి కుటుంబ సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు సబిత జలంధర్ రెడ్డి, నిర్వాహకుల కుటుంబ సభ్యులు, బేకరి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్

## గురు పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే పూజలు

నవతెలంగాణ-కాప్రా



గురు పౌర్ణమి సందర్భంగా సోమవారం ఆనంద్‌భాగ్ ఆర్‌యుబీ దగ్గర సాయి బాబా దేవాల యంలో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నాదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, సునీత రామూయాదవ్, జితేంద్ర నాథ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, నాయకులు బద్దమ్ పరశురాం రెడ్డి, అధికార ప్రతినిధి, మల్కాజ్ గిరి సర్కిల్ అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. గురు పౌర్ణమి సందర్భంగా విష్ణు పూరి ఎక్స్టెన్షన్ శ్రీ ద్వారకామాయి సాయి బాబా దేవాలయంలో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు. డివిజన్ పరిధిలోని షిరిడి నగర్‌లో బాక్స్ డ్రైన్ పనులను ఎమ్మెల్యే డివిజన్ కార్పొరేటర్ కలిసి పరిశీలించడం జరిగింది.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట స్థావరంపై ఎస్ఓటి పోలీసులు దాడులు చేశారు. నాగారం మున్సిపాలిటీ, రాంపల్లి గ్రామం, ఆర్ఎల్‌నగర్‌లోని మధుర నగర్ కాలనీలో ఓ నివాసంను పేకాటకు అడ్డాగా మార్చుకున్న పేకాట రాయుల గుట్టు రట్టయింది. దాదాపు 8 మంది పట్టుబడ్డ పేకాట రాయలు వారి వద్ద నుంచి 8 మొబైల్ ఫోన్స్ ,16000 నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ పేకాట రాయలు మొత్తం ఎనిమిది మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు. బద్దం మహేందర్, చెరుకుపల్లి అశోక్ రెడ్డి, మూర్తి శ్రీనివాస్, ఏర్గదింఢ్ల మహేష్, పురమని శివ రెడ్డి, కోడూరి కరుణాకర్, పల్లపు మహేష్, పెద్దుల శ్రీనివాస్ పట్టు బడ్డారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పేకాట రాయుళ్లను రిమాండ్‌కు తర లిస్తున్నట్లు పోలీస్‌లు తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా అన్ని పథకాలు విజయవంతంగా చేపడుతున్నాం

### జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా అన్ని పథకాలు విజయవంతంగా చేపడుతు న్నామని జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి పోడు భూములు పంపిణీ, హరిత హరమ్, రెండవ విడత గొర్రెల పంపిణీ, గృహలక్ష్మి కార్యక్రమం, ఇంటి స్థలాల పంపిణీ, జీపీ భవనాల నిర్మాణం, బీసీ కుల వృత్తులకు ఆర్థిక సహాయం, వైకుంఠధామాలకు విద్యుత్ సదుపాయం పలు అంశాలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాస్థాయి అధికారుల సూచనల మేరకు హైదరాబాద్ జిల్లా, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని కార్యక్రమాలు, పథకాలు విజయవంతంగా



నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి వివరించారు. రాష్ట్రంలోనే అన్ని అభివృద్ధి రంగాల్లో తమ జిల్లా ముందుస్థానంలో ఉందని అందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో తమ విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన తెలంగాణకు హరితహారం, ముఖ్యమంత్రి సహాయనిధి, ఇళ్ళ స్థలాల పంపిణీ, బీ సీ కుల వృత్తులకు ఆర్థిక సహాయం, గొల్లకుర్మలకు గొర్రెల పంపిణీ, గృహలక్ష్మీ పథకం, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలు, వైకుం ఠదామాలకు విద్యుత్తు, తాగునీటి సదుపాయాలు కల్పించడం జరుగుతోందని ఈ విషయంలో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వ హించి, అన్ని శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండేలా అవస రమైన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ అమోయ్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్లో సీఎస్ శాంతి కుమారికి తెలిపారు. అలాగే తమ సూచనలు, సలహాలతో జిల్లాను మరింత అగ్రగామిగా నిలిపి ఆదర్శంతంగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ అమోయ్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్లో స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను పూర్తి చేయాలి



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గం, కాప్రా డివిజన్‌లోని ప్రశాంతి, మాధవపురి, గ్రీన్‌పార్క్ ఎన్‌వోలతో పాటు వివిధ కాలనీల లో అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను జీహెచ్ఎంసీ అధికార యంత్రాంగం యుద్ధప్రాతికన పూర్తి చేయాలని, పనులను పూర్తి చేయకుండా అవినీతికి పాల్పడుతూ కాలయాపన చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఉప్పల్ నియోజకవర్గ కార్యదర్శి జీ.దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ బృందం కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి మాట్లాడుతూ కాప్రా డివిజన్‌లోని ప్రశాంత్ నగర్, మాధవపురి, గ్రీన్ పార్క్ ఎంక్లేవ్, అరుల్ కాలనీలతో పాటు పలు కాలనీలలో రోడ్డు పనులు పూర్తికాక, ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఈ ప్రాంతాల్లో సీసీ రోడ్డు నిర్మాణానికి మట్టిపని, వెట్ మిక్సింగ్ ప్రక్రియ పూర్తికాగా, రెండు లేయర్లతో వేయాల్సిన రెడీ మిక్ కాంక్రీట్ పనులు పూర్తిగా జరగలేదని వారు స్పష్టంచేశారు. ఈ అసంపూర్తి పనులను పూర్తి చేయడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా, అధికారుల ఆలసత్యం కారణంగా కాలయాపన జరుగుతూ ఇక్కడి ప్రజలకు తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. కాంట్రాక్టర్ రోడ్డు పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, అధికారులతో కుమ్మక్కయ్యారని వారు ఆరోపించారు. ఈ నేపథ్యంలో లోనే సదరు కాంట్రాక్టర్, అధికారుల మధ్య ఘర్షణతో పనులు ఆగాయని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే తక్షణమే స్పందించి డివిజన్ వ్యాప్తంగా ఉన్న రోడ్డు పనులను జీహెచ్ఎంసీ అధికార యంత్రాంగం ద్వారా యుద్ధప్రాదికన పనులను పూర్తి చేయాలన్నారు. ప్రజల ప్రాణాలను ఇబ్బందులకు గురి చేస్తున్న కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పొందుపరచాలని సీపీఐ డిమాండ్ చేస్తున్నదని వారు స్పష్టంచేశారు. లేకుంటే అన్ని కాలనీల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు టి.సత్య ప్రసాద్, సీపీఐ కార్యవర్గ సభ్యులు బాబు రావు, గిరి, బాబుమురళి పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



### సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టోరెట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకి సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ , ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర నాయకులు డీజీ నరసింహారావులు హాజరై మాట్లాడుతూ ప్రజలకు 100 గజాలు జాగా ఇవ్వలేని ప్రభుత్వం బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ము కాస్తూ, భూములను ధారా దత్తం చేస్తుందని అన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పేదల పక్షమా పెట్టుబడిదారుల పక్షమా తేల్చుకోవాలని హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న కార్మికులు కర్షకులు,పేదలు, వ్యవసాయ కార్మికులు, మహిళలు ఏకమై ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో అనేక జిల్లాల్లో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేస్తే ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి గుడిసెలు తీసేయించి లాఠీ చార్జీలు చేసి అక్రమ కేసులు బలాయించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. బీజేపీ ప్రభుత్వం 2022 నాటికి అందరికీ ఇండ్లు నిర్మించి ఇస్తామని మోడీ వాగ్దానం చేసిన అది నేటికీ అమలు చేయలేదని విమర్శించారు. కేంద్రప్రభుత్వం వెంటనే ఇంటి స్థలం ఉన్న పేదలకు 10,000 రూపాయలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం మరొక ఐదు వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మన దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన నేటికీ ఉండడానికి 100 గజాలు కూడా లేకుండా బాధపడే పరిస్థితి ఎందుకు ఉన్నదో ప్రభుత్వం ఆలోచించుకోవాలని అన్నారు. ఈ ధర్నా అనంతరం డీఆర్ఓ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అశోక్, చంద్రశేఖర్ ఐద్వా నాయకులు వినోద, మంగ, నాయకులు వెంకట్ రమేష్ కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాలపీర్, కృపా సాగర్, జిల్లా నాయకులు శ్రీనివాస్ సీఐటీయు నాయకులు గణేష్ వెంకన్న సబిత రాజశేఖర్ ఉన్ని కృష్ణ , లింగస్వామి, శ్రీనివాస్ నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## హర్షవర్ధన్ కాలనీలో పర్యటించిన నేతలు

నవతెలంగాణ-కంటోన్మెంట్



కంటోన్మెంట్ బోర్డ్ 6 వార్డులోని హర్షవర్ధన్ కాలనీలో సోమవారం నాడు బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ కంటోన్మెంట్ నియోజకవర్గ ఇన్చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నేతలు, అధికారులు పర్యటించారు. హర్షవర్ధన్ కాలనీ, రాంరెడ్డి కాలనీ, మారుతి ఎవెన్యూలలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. మాజీ సభ్యుడు పాండు యాదవ్, ఈ బాలకృష్ణ, ఏఈ. అరవింద్‌లతో కలిసి నాలాలను వీక్షించి వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని ముంపు సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా ప్రస్తుత నాలాతో పాటు, సెంటర్ పాయింట్ వరకు మరొక నాలాను ప్రజల విజ్ఞప్తి మేరకు నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు ముప్పిడి మధుకర్, రాజు సింగ్, ప్రవీణ్ యాదవ్, కాలనీ నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-మల్కాజిగిరి



వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును సోమవారం వికలాంగులు ఆయనకు వినతిపత్రాన్ని అందించారు. ఈ రోజు ఈస్ట్ ఆనంద్ బగ్ డివిజన్ పరిధిలోని సాయి బాబా ఆలయానికి గురు పౌర్ణమి సందర్భగా శ్రీ మైనంపల్లి హనుమంత్‌రావు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్.వినయ్ మాట్లాడుతు వినతి పత్రంలో వికలాంగులకు 5శాతం జీఓ ప్రకారం డబుల్ బెడ్రూం ఇండ్లు, ఎలాంటి షురిటీ లేకుండా రూ.5లక్ష నుండి రూ.6లక్షల వరకు రుణాలు మంజూరు చేయాలన్నారు. నియోజకవర్గంలో ఉన్న వికలాంగులకు మోటార్స్ వేహీల్ వాహనాలు ఇవ్వాలని కోరుతూ ,వివిధ అంశాలను ఎంఎల్ఏ గారి దృష్టికి తీసుకువెళ్లి చెప్పడం జరిగింది. అందుకు ఎంఎల్ఏ గారు స్పందించి సకాలంలో మా సమస్యలు పరిష్కారం అయేళ చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అర్.కృష్ణ నాయక్ హజరత్ రెడ్డి, అర్.మల్లేశ్ నాగమణి, రమేష్ కుమార్, శాంతి కుమారి, రజరమణి రేవతి నాగయ్య వరలక్ష్మి గోపన్న పాల్గొన్నారు.

## ఆలయాల్లో కార్పొరేటర్ పూజలు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



గురు పౌర్ణమి సందర్భగా సోమవారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని యాప్రాల్ సాయిబాబా దేవాలయం, జీకే కాలనీలోని సాయిబాబా ఆలయాలలో కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ఆ సాయిబాబా దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్ రెడ్డి, చెన్నారెడ్డి, మోహన్, మహేష్, రాజేష్,రఘుపతి రెడ్డి, గోపి, శోభ, రాధ, పరిమళ, ఆర్తీ పాల్గొన్నారు.

## మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా జార్జి విల్సన్ ఎన్నిక



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో పని చేసే జర్నలిస్టులు అందరూ కలిసి యూనియన్లకు అతీతంగా టియుడబ్ల్యూజె (ఐజెయు), 143 సభ్యులు ఏకగ్రీవంగా మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా జార్జి విల్సన్‌ను ఎన్నుకున్నారు. జనరల్ సెక్రెటరీగా బాలాజీ, కోశాధికారిగా గిరి గౌడ్, గౌరవ అధ్యక్షుడిగా మురళి కృష్ణ యాదవ్, మహేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా అనబత్తుల రమేష్, సంయుక్త కార్యదర్శిగా నాయుడు, ప్రచార కార్యదర్శిగా శివ కుమార్, కమిటీ సభ్యులుగాని యమితులయ్యారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో పని చేసే జర్నలిస్టుల అందరి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రత, ఇండ్ల పట్టాలు, జర్నలిస్టుల పిల్లల విద్య తదితర విషయాలపై తోడ్పాటును అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గతంలో ప్రెస్ క్లబ్ నాయకులు 15 సంవత్సరాల నుంచి జర్నలిస్టులుకు ఎలాంటి సహాయం అందించలేదని ఆరోపించారు. ఇప్పుడు కొత్తగా ఎన్నికైన నాయకులు అందరూ జర్నలిస్టులు కలిసి కట్టుగా పనిచేసి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని ఒకరికొకరు విమర్శలు చేసుకోకూడదని పేర్కొన్నారు. నేరేడ్‌మెట్‌లో నూతన ప్రెస్ క్లబ్ బిల్డింగ్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు, సర్కిల్ పరిధిలో పనిచేసే ప్రతి జర్నలిస్టులు సంక్షేమ నిధిని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే జర్నలిస్టుల సంక్షేమానికి చేస్తున్న కృషిని కొనియాడారు. ఆయన సహకారం జర్నలిస్టులకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పాల్గొన్న టియుడబ్ల్యూజే 143 రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి చోటా ఇలాగే యూనియన్‌లకు అతీతంగా జర్నలిస్టులు ఏకతాటిపైకి వచ్చి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. నేరేడ్‌మెట్‌లో నూతనంగా నిర్మిస్తున్న ప్రెస్ క్లబ్ భవనానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే జర్నలిస్టులకు చేస్తున్న సహకారాన్ని అభినందించారు.

## మంత్రి శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-బేగంపేట్



బాపూనగర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ, అభివృద్ధి పనులను దాతల సహకారంతో త్వరలో ప్రారంభించనున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం గురు పౌర్ణమి సందర్భంగా బాపూ నగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గల సాయిబాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా అమీర్ పేట లోని కుమ్మరి బస్తీలో గల హనుమాన్ దేవాలయంలోని సాయిబాబాను దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం పండితులు మంత్రికి తీర్థ ప్రసాదాలు అందజేసి వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమాలలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ఈఓ. విఠలయ్య, నరేందర్ రెడ్డి, సభ్యులు సత్యనారాయణ యాదవ్, లక్ష్మణ్, నరేష్, శేఖర్ గౌడ్, రాజేశ్వరి, ప్రవీణ్ రెడ్డి, నర్సింహ, హరిసింగ్ పాల్గొన్నారు.

## లింగ్యానాయక్ అదనపు కలెక్టర్‌గా బదిలీ

### పదోన్నతిపై వెళ్తున్న లింగ్యానాయక్‌ను అభినందించిన జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్



నవతెలంగాణ-మేడ్చల్

కలెక్టరేట్ ప్రతి ఉద్యోగికి బదిలీలు సాధారణమని ప్రజలకు చేసిన సేవలే వారికి మంచి గుర్తింపునిస్తాయని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు.మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్ వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా పదోన్నతి పొంది బదిలీపై వెళ్ళడం ఎంతో ఆనందంగా ఉందని జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య,జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గురుపౌర్ణమి సందర్భంగా రంగ్రేస్ బజార్ బస్తీలో సిక్వాల్ సమాజ్ వాళ్లతో కలిసి పౌర్ణమి పూజలు పాల్గొన్న అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్ గారు,మురళివిహాస్, ఆనంద్ పాటేల్, రాజేష్ విహాస్, చంద్ర ప్రకాష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-బేగంపేట్





గురు పౌర్ణమి సందర్భంగా సనత్ నగర్ డివిజన్ నెహ్రూ నగర్‌లో ఉన్న సాయిబాబా ఆలయాన్ని హనుమాన్ దేవస్థానంలో ఉన్న సాయిబాబా ఆలయాన్నిదర్శించుకున్న కార్పొరేటర్ కొలను లక్ష్మీ బాల్ రెడ్డి కార్పొరేటర్ భక్తులందరికీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవస్థానం ఈవో శ్రీనివాస రాజ్ డివిజన్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి శశిధర్ రెడ్డి శేషగిరిరావు శ్రీనివాస్ అర్చకులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-బేగంపేట్

## సాయిబాబా ఆలయంలో సామూహిక వ్రతాలు

నవతెలంగాణ-నేరేడ్ మెట్



గురు పూర్ణిమ పురస్కరించుకొని సోమవారం రామ్ నగర్‌లోని సాయిబాబా ఆలయంలో సామూహిక వ్రతాలు నిర్వహించారు. అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత, అనిల్ కిషోర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల నూతనంగా అల్వాల్ సీఐగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఉపేందర్ రావ్ సాయి బాబా ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ. హరికృష్ణ రెడ్డి, కవిత, సాయిరాం గౌడ్, అనిల్ కిషోర్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ సమస్యలపై విస్తృతంగా పర్యటించిన రాగిడి

నవతెలంగాణ-కాప్రా



ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్ రాగిడి లక్ష్మారెడ్డి ఇందిరా గృహకల్ప కాలనీలో స్థానిక ప్రజల ద్వారా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డ్రైనేజీ సమస్య అస్తవ్యస్తంగా మారి మంచి నీటి పైప్ లైన్‌లో కలవడం వల్ల నీరు కలుషితం అవుతుంది కలుషితం అవుతుందన్నారు. తద్వారా ప్రజలకు మలేరియా డెంగ్యూ లాంటి ప్రాణాంతక వ్యాధులు వస్తున్నా యని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చర్లపల్లిలో ప్రధాన సమస్య మూడు ఎకరాలలో స్మశాన వాటిక ఉన్నా గానీ, కనీస వసతులు లేక శవాలను దహనం చేయాలన్న ఎలాంటి సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఇట్టి సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని లేనియెడల, జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని రాగిడి లక్ష్మారెడ్డి గారు హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు గడ్డం యాదగిరి, ఇంద్ర గృహకల్ప కాలనీ అధ్యక్షులు ముత్యాలు, చిన్న, ప్రసాద్ ,దయాకర్, దర్శనం లక్ష్మయ్య, గడ్డం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ మేయర్

నవతెలంగాణ-కాప్రా



గురుపౌర్ణమి సందర్భంగా అమీర్ పేట్ హెచ్.బి.కాలనీ, శ్రీసాయిబాబామందిరంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం, సాయి బాబా దీవెనలు ప్రజల ందరికీ ఎల్లప్పుడు కలిగి ఉండాలని దేవుణ్ణి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బొంతు రాంమోహన్, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, రామంతపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న, నాయకులు మేకల హనుమంతు రెడ్డి, గంధం నాగేశ్వర్ రావు, నందికొండ రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు

## అడ్వకేట్ కమిషనర్ హాల్ ప్రారంభం

నవతెలంగాణ-సిటీబ్యూరో



రంగారెడ్డి జిల్లా కోర్టులో అడ్వకేట్ కమిషనర్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి హరెకృష్ణ భూపతి హాజరై రిబ్బన్ కట్ చేసి కమిషనర్ హాల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డికొండ రవీందర్, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల మాధవ్ రెడ్డి, బార్ కౌన్సిల్ మెంబర్ ఎ. అనంత సేన రెడ్డి, అడ్వకేట్ మ్యుచ్యల్లి ఎయిడెడ్ కో-అపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు కుట్టు శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. సోమవారం నాగారం మున్సిపాలిటీ లోని 18 వ వార్డు లో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో కార్మిక కుటుంబాల మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని మంత్రి చామకూర మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సెల్ఫ్ ఎంప్లాయిస్ టైలరింగ్ శిక్షణను ఉపయోగించుకోని స్వయం ఉపాధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిక్షణకు తీసుకోవడానికి లేబర్ కార్డుతో పాటు ఆధార్ కార్డును కలిగిన మహిళలు ఉపయోగించుకోగలరని అన్నారు.మేడ్చల్ నియోజకవర్గంలో సుమారు 2000 మంది మహిళలకు కుట్టు మిషన్ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి , వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్ మున్సిపల్ కమీషనర్ వాణి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాగారం మున్సిపల్ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్ పాల్గొన్నారు.

ఉప్పల్ ఎమ్మెల్యే నివాసంలో ఏఎస్ రావు నగర్ డివిజన్ భవాని నగర్ కాలనీకి చెందిన సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొత్త అంజి రెడ్డి ఆధ్వర్యంలోఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి కాలనీలో సీని యర్ సిటిజెన్ రూమ్ సాంక్షన్ చేయాలని వినతిపత్రం అందజేశారు. అందుకు గాను ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్



అసోసియేషన్ భవాని నగర్ కాలనీ అధ్యక్షులు ఎజికే రాజు, ఉపాధ్యక్షులు సత్తిరెడ్డి, ప్రధాన కార్యదర్శి త్రిమూర్తులు, జాయింట్ సెక్రెటరీ ఈవి రమణ ,కోశాధికారి వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అరవింద్ కుమార్, భూపాల్ రెడ్డి, రామకృష్ణ, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కాప్రా

## ఆరోగ్య సమస్యల కారణంగా వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-అడిక్‌మెట్



ఆరోగ్య, ఆర్థిక సమస్యలతో సతమతం అవతున్న వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం దోమలగూడ ఎంసీహెచ్ క్వార్టర్స్ సమీపంలో శివ ప్రసాద్ తన భార్య, ముగ్గురు పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నాడు. శివప్రసాద్ ఫైనాన్స్ కలెక్షన్ ఏజెంట్‌గా పని చేస్తున్నాడు. కొంతకాలంగా అనారోగ్యం సమస్యల కారణంగా (షుగర్/డయాబెటిస్‌తో బాధపడుతున్నాడు), అతను తన ఉద్యోగాన్ని వదిలి కల్లు, మద్యానికి బానిసయ్యాడు. దీంతో శరీరంపై నియంత్రణ కోల్పోయి విక్రుతంగా ప్రవర్తిస్తుండటంతో కుటుంబ సభ్యులు హిమాయత్‌నగర్‌లోని సిటీ నర్సింగ్ హెూమ్‌లో చికిత్స చేయించినా ఎలాంటి మార్పు రాలేదు. రోజు దినచర్యలో భాగంగా భార్య బయటికి వెళ్ళగా పిల్లలు స్కూల్‌కి వెళ్లారు. ఇది గమనించిన శివప్రసాద్ ఇంట్లో ఉన్న సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చనిపోయే ముందు శివప్రసాద్ అతని స్నేహితుడు నరేష్‌కు తాను చనిపోతానని వాట్స్ యాప్ మెసేజ్ పంపినట్టు ఆ తర్వాత తెలిసింది. నరేష్ హుటాహుటిన మృతుడి ఇంటికి వెళ్లగా అప్పటికే అతడి స్నేహితుడు మృతి చెందినట్టు గుర్తించారు. మృతుడి ఆత్మహత్యకు ఆర్థిక ఆరోగ్య సమస్యలే కారణమని కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బైలాస్ మార్పు చేయవలసిన అవసరం ఉంది

నవతెలంగాణ-బేగంపేట్



విశ్వకర్మ సంఘ పురాతన బైలాస్‌లో కాలానుగుణంగా మార్పులు చేయవలసిన అవసరం ఉందని విశ్వకర్మ సంఘం కార్యవర్గ సభ్యులు తీర్మానం చేశారు. సోమవారం సికింద్రాబాద్ సోమ సుందరం వీధిలోని విశ్వకర్మ సంఘ భవనంలో సంఘ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా సంఘ సలహాదారు హైకోర్టు న్యాయవాది పొలాస గిరి కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు గోపాలపురం ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గిర్మాపురం భాస్కరాచారిలు గత సంవత్సర కాలంగా సంఘంలో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలు సేవా కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం సంఘ ఆర్థిక లావాదేవీల గురించి కోశాధికారి బోనాల శ్రీనివాస్ సభ్యులకు వివరించారు. సమావేశంలో ఉపాధ్యక్షులు కటకం చక్రపాణి, సాంఘిక సంక్షేమ శాఖ చైర్మెన్ బౌరంపేట వీరాచారి, మాజీ అధ్యక్షులు దుబ్బాక కిషన్ రావు, మాజీ కోశాధికారి దుండిగల్ వెంకటేశం, మాజీ కార్యవర్గ సభ్యులు మోటాృరి బాలాచారి మురుకుక్కు రమణ చారి ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## భరత నగర్‌లో 'చాయ్ పే చర్చ'

నవతెలంగాణ-నేరేడ్ మెట్



మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నల సునీత యాదవ్ భరత నగర్‌లో సోమవారం 'చాయ్ పే చర్చ' కార్యక్రమం నిర్వహించారు. శక్తి కేంద్రం కిరణ్, బూత్ అధ్యక్షులు సత్యనారాయణ, గిరి, మహేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తొమ్మిది సంవత్సరాల మోది పాలనలో భారతదేశం సాధించిన విజయాలు గురించి, తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావలసిన ఆవశ్యకత గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మౌలాలి విస్తారక్ జిజు విజయన్, మల్కాజిగిరి సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు సాయిబాబా, రాజేష్ యాదవ్, మల్లారెడ్డి, కేబుల్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి ప్రత్యేక పూజలో పాల్గొన్న భరత సింహారెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని బౌద్ధ నగర్, బ్యాంక్ కాలనీ , పద్మా నగర్ ఫేస్ వన్‌లో గురు పౌరమి సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు సాయిబాబా ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి, సభ్యులు, కర్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాన్ని సందర్శించిన డీసీపీ



నవతెలంగాణ-నాగోల్

గురు పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం నాగోల్ డివిజన్‌లోని జైపూర్ కాలనీలో గల సాయిబాబా మందిరాన్ని ఎల్బీనగర్ డీసీపీ సాయి శ్రీ సందర్శించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయి మందిర్ ట్రస్టు సభ్యులు డీసీపీని శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అదేవిధంగా బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు అనంతుల రాజి రెడ్డిని కూడా దేవాలయం ట్రస్ట్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా దేవాలయం ట్రస్టు సభ్యులు దేవాలయ వ్యవస్థాపకులు గుణగంటి రాములు గౌడ్, వెంకటరెడ్డి, రంజిత్ రెడ్డి ,సోమయ్య ,మోహన్ రెడ్డి, బాబు, లక్ష్మణ్ గౌడ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

- వైస్ చైర్మెన్ పలుగుల మాధవరెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో ఎలాంటి సమస్యలు లేకుండా తగిన పరిష్కారం చేస్తున్నట్టు వైస్ చైర్మెన్ పలుగుల మాధవరెడ్డి అన్నారు. ఘట్కేసర్ మున్సిపాల్టీ 9వ వార్డులో సుమారు రూ. 16 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఘట్కేసర్ మున్సిపాల్టీ వైస్ చైర్మన్ లిపలుగుల మాధవ్ రెడ్డి ప్రారంభించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండీ నజీర్, సుబ్బారావు, బస్తీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పెరుగుతున్న ధరలతో సామాన్యులు విలవిల

- కొండెక్కుతున్న కూరగాయల ధరలు
- రైతులను, వినియోగదారులను నిలువునా ముంచుతున్న దళారులు



నవతెలంగాణ- నాగోల్

రోజురోజుకు పెరుగుతున్న కూరగాయల ధరలతో సామాన్యులు విలవిలలాడుతున్నారు. ఇప్పటికే చాలీచాలని వేతనాలతో ఉన్న వారు కూరగాయలను కొనుగోలు చేయలేక నాణ్యమైన ఆహారానికి దూరమయ్యే పరిస్థితులు నెలకొంటున్నాయి. ఒకవైపు నిత్యావసర వస్తువులు పప్పు, బియ్యం, నూనెలతో పాటు ఇతర వస్తువుల ధరల పెరిగిపోతున్న తరుణంలో పుండు పై కారం చల్లినట్టుగా కూరగాయల ధరలు కూడా ఆకాశానంటే రీతిలో పెరిగిపోయి తమ కొనుగోలు శక్తిని మరింత దిగజార్చుతున్నాయని ఆవేదనలు వ్యక్తమవుతున్నాయి.

ఏది తక్కువ ధర ఉందో దాన్ని కొని ఈ పూట జరుపుకుందామనుకుంటున్న సామాన్యులకు ఏ కూరగాయ ధర చూసిన 80 రూపాయల పైచిలుకే ఉన్నాయని వాపోతున్నారు. శనివారం నాటి మార్కెట్‌లో కూరగాయ ధరలు చూస్తే టమాటా 140 , పచ్చిమిరపకాయ160, వంకాయలు 60 రూపాయలు, బెండకాయలు 80 రూపాయలు, దొండకాయ 80 రూపాయలు, దోసకాయ 50 రూపాయలు, ఇలా కూరగాయల ధరలు మండిపోతున్నాయి. ఇప్పటికే చాలీచాలని వేతనాలతో మధ్యతరగతి వారు, పేద వారు ఒకవైపు ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజులు తదితర అవసరాలకు తమ సంపాదన చాలక కొట్టుమిట్టాడుతున్నారు. మరోవైపు రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యావసర, కూరగాయల ధరలతో ఆర్థికంగా మరింత కుంగిపోయి అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నట్టు పలువురు దినసరి కూలీలు, ఇతర కార్మికులు, ప్రయివేటు ఉద్యోగస్తులు ఆందోళన చెందుతున్నారు.

కనీసం ఆర్థికంగా ఎదిగి ఆస్తుల వెనకేసుకొలేకపోయినా పర్వాలేదు కానీ ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా భార్య పిల్లలను పోషించుకుంటే చాలు అనుకునే వారికి ఈ ధర పెరుగుదల మానసిక కృంగదీస్తున్నది.

రైతు పండించిన పంటకు సరైన ధర పెట్టని మధ్య దళారులు రైతుల నుంచి కారు చౌకగా కొనుగోలు చేసి మార్కెట్ వ్యవస్థ, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేవని కుంటి సాకులు చెబుతూ విపరీతమైన ధర నిర్ణయించి విక్రయిస్తూ అటు రైతులను, ఇటు వినియోగదారులను నిలువునా ముంచుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం రైతు మార్కెట్లను ఏర్పాటు చేసి వినియోగదారులకు కూరగాయలను అందుబాటులోకి తెచ్చిన ప్పటికీ మధ్య దళారి వ్యవస్థల వల్ల విపరీతమైన ధరల నిర్ణయంతో వినియోగదారులు గత్యంతరం లేక వాటిని ఆశ్రయించి మోస పోవాల్సి వస్తుందని అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

పెరుగుతున్న ధర ల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పాలక, ప్రతిపక్షాలకు ఓట్లు ,సీట్లు తప్ప ప్రజా సంక్షేమం పట్టడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఒకరిపై ఒకరు నిందారోపణలు చేసుకుంటూ ప్రజా సమస్యల పట్టించుకోకుండా కేవలం అధికారం కోసం పాకులాడుతున్నారని ఆరోపణ వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెరిగిపోతున్న నిత్యవసర వస్తువులు, కూరగాయల ధరల కు కళ్లెం వేసి పేద, మధ్యతరగతి ప్రజలు కడుపునిండా నాణ్యతమైన ఆహారాన్ని తీసుకునేలా చర్యలు చేపట్టాలని పలువురు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## జీహెచ్ఎంసీలో జెడ్‌సీలు, డీసీల బదిలీ..?

నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బదిలీలు పలువురు జోనల్ కమిషనర్ లు, డిప్యూటీ కమిషనర్‌లు బదిలీ అయ్యారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో భాగంగా దీర్ఘకాలికంగా పనిచేస్తున్న పలువురు అధికారులను ఇతర జోన్లకు, సర్కిల్స్‌కు బదిలీ చేశారు. ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన వారి జాబితాను రూపొందించడంలో డిప్యూటీ కమిషనర్‌లదే కీలక పాత్ర. ప్రస్తుత కమిషనర్ బదిలీపై వెళ్లనున్న నేపథ్యంలో తాజాగా జోనల్ కమిషనర్‌లు, డిప్యూటీ కమీషనర్‌లు బదిలీలు జాబితా ముందుగానే సిద్ధం చేశారనే ప్రచారం జరుగుతోంది. త్వరలో మరికొన్ని బదిలీలు కూడా జరగనున్నట్టు తెలుస్తోంది. ఇక ప్రస్తుతం జరిగిన బదిలీలో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గా శ్రీనివాస్ రెడ్డి, అక్కడ పనిచేస్తున్న శంకరయ్యను ఎలక్షన్స్ అడిషనల్ కమిషనర్‌గా నియమించారు. ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్‌ను సికింద్రాబాద్‌కు పంపించగా ఆయనకు ఖైరతాబాద్ జోన్ అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇంకా శేరిలింగంపల్లి డిప్యూటీ కమిషనర్ టి.వెంకన్నను చార్మినార్ జోనల్ కమిషనర్‌గా పదోన్నతి కల్పించారు. చార్మినార్ జోనల్ కమిషనర్‌గా ఉన్న అశోక్ సామ్రాట్‌ను సీడీఎంఏ జాయింట్ డైరెక్టర్‌గా పంపించారు. శేరిలింగంపల్లి డిప్యూటీ కమీషనర్ సుదాంష్‌కు చందానగర్ బోసిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

## అర్హులైన పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

- సీఐటీయూ సర్కిల్ కన్వీనర్ యాదయ్య



నవతెలంగాణ-వనస్థలిపురం

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ సర్వే నెంబర్ 71 లో అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి యాదయ్య డిమాండ్ చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు 400 మందితో ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఇండ్ల స్థలాలు ఇమ్మన్నందుకు కేసులు బనాయించడం సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునే పరిస్థితి అన్నారు. సర్వే నెంబర్ 71లో పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని, లేనియెడల ఈ పోరాటం కొనసాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గట్టిగుండ్ల సుజన్ వెరీ, దేశి వెంకటేష్, అంజయ్య గౌడ్, సిహెచ్ రాములు, ఎల్ లక్ష్మణ్, దండు అంజమ్మ ముత్యాలమ్మ, మంగమ్మ, సైదులు, లింగమ్మ ఆవు దొడ్ల సైదులు రాధా, ఐత రాజు అంజయ్య, జీ నరసింహ మోహన్, పరశు రాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు బాల్యం నుంచే అలవడాలి

- ఐఆర్ఎస్ అధికారి ఎన్. బలరాం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

నేటి సమాజంలో విద్యార్థులు చిన్ననాటి నుంచే నాయకత్వ లక్షణాలు,సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని ఐఆర్ఎస్ అధికారి ఎన్.బలరాం అన్నారు. సోమవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ గ్రామంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ప్రతి ఏడాది జరిగే ఇన్వెస్టిచర్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఐఆర్ఎస్ ఆఫీసర్ ఎన్. బలరాం (ఫైనాన్షియల్ డైరెక్టర్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్), కల్నల్ అనిల్ కుమార్ హాజరయ్యారు. అలాగే ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పల్లవి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మెన్ మల్కా కొమరయ్య సీఓఓ మల్కా యశస్విలు పాల్గొన్నారు. అతిథులను పాఠశాల ప్రిన్సిపాల్ టి.పద్మ జ్యోతి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నిబద్ధత, విశ్వాసం, సమర్థతతో పాఠశాలను ముందుండి నడిపించేం దుకు అర్హులైన యువ ప్రతిభావంతులైన విద్యార్థులకు బాధ్యతలు అప్పగించే ఇన్వెస్టిచర్ వేడుకను పాఠశాల ఘనంగా నిర్వహించిందన్నారు. వివిధ కష్టతరమైన ఇంటర్వ్యూలు, ప్రచారం తర్వాత నామినేషన్లు, ఓటింగ్ ద్వారా విద్యార్థులచే ఎన్నుకోబడిన విద్యార్థి కౌన్సిల్ సభ్యులచే ప్రమాణం చేయించారు. ముఖ్య అతిథులచే బ్యాడ్జీలను విద్యార్థులకు అందజేశారు.అనిల్ కుమార్ మాట్లాడుతూ.. ఎన్‌సీసీ అనేది విద్యార్థులకు ఎంతో అవసరమని, దీనివలన క్రమశిక్షణతో పాటు పట్టుదల, పోటీతత్వం , దేశసేవ లాంటి సద్గుణాలు అలవాడతాయని, భవిష్యత్తులో ఎన్‌సీసీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు కూడా లభిస్తాయని అన్నారు. బలరాం మాట్లాడుతూ.. విద్యార్థులు చక్కగా చదవాలని, సజనాత్మకతను పెంచుకోవాలన్నారు. మల్కా కొమరయ్య మాట్లాడుతూ.. ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో నేటి విద్యార్థినీ విద్యార్థులను దష్టిలో పెట్టుకొని అధునాతనమైనటువంటి వసతులను కల్పిస్తున్నామని, వాటిని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థుల్లో హెడ్ బాయ్, హెడ్ గర్ల్, హౌస్ కెప్టెన్, సెక్రటరీస్ మొదలైనటువంటి బాధ్యతలను స్వీకరిస్తూ తమకిచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని ప్రమాణ స్వీకారం చేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ టి. పద్మ జ్యోతి మాట్లాడుతూ.. జీవితం మన ముందు విసురుతున్న ఆటంకాలు, సవాళ్లను అధిగమించి ముందుకు సాగాలని విద్యార్థులను చైతన్యపరిచారు. పాఠశాల సీఓఓ మల్కా యశస్వి మాట్లాడుతూ.. నాణ్యమైన విద్యను మరింత ముందుకు తీసుకెళ్లి దేశంలోనే అగ్రగామి విద్యాసంస్థగా పాఠశాలను తీర్చిదిద్దాలని యువ నాయకులను అభినందించారు. వసుధైక కుటుంబం- ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు అనే అంశంపై డ్రిల్‌ను విద్యార్థులు ప్రదర్శించడంతో వేడుకలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగులకు ఘనంగా సత్కారం

- 40 మంది జలమండలి ఉద్యోగుల పదవీ విరమణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలిలో వివిధ హెూదాల్లో పనిచేసిన 40 మంది ఉద్యోగులు పదవీ విరమణ చేశారు. బోర్డు పరిధిలోని పలు డివిజన్లలో పనిచేసిన వీరంతా గత నెల 30న పదవీ విరమణ పొందారు. ఇందులో 10 మంది టెక్నికల్ గ్రేడ్- 2గా, 17 మంది ఎస్‌పీఈ లుగా, మరో 13 మంది జీపీఈ లుగా పనిచేశారు. వీరందర్నీ ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యుటీ వంటి ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు.

**మరుసటి రోజే ప్రయోజనాలు**

జలమండలిలో పదవీ విరమణ పొందే నాటికి వాటికి సంబంధించిన అన్నింటినీ సిద్ధం చేసి విరమణ చేసిన మరుసటి రోజే అన్ని ప్రయోజనాలను అందిస్తున్నారు. తాజాగా 40 మంది పదవీ విరమణ చేసిన సందర్భంగా వారందరికీ ఇచ్చిన చెక్కుల విలువ దాదాపు రూ.14 కోట్లు (ఒక్కొక్కరికి సగటున రూ.20 లక్షల చెక్కులను) అందించారు. ఈ కార్యక్రమంలో జలమండలి ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, పీ అండ్ ఏ సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, జీఎం సరస్వతి, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్, తెలంగాణ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అక్తర్, జనరల్ సెక్రటరీ జయరాజ్‌లతో పాటు పలువురు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలి

- అనుమతులు లేని సీబీఎస్‌సీ ఇంటర్నేషనల్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్



నవతెలంగాణ-బోడుప్పల్

ఫీజుల పేరుతో తల్లిదండ్రుల రక్తం తాగుతున్న కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. సోమవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో జరిగిన ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమితి ముఖ్య నాయకుల సమావేశానికి హాజరై లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రోజు రోజుకు కార్పొరేట్ విద్యా సంస్థలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని అన్నారు. ఏలాంటి అనుమతులు లేకుండా సీబీఎస్ఈ, ఇంటర్నేషనల్ పేరుతో పాఠశాలలు ప్రారంభించి పాఠ్య పుస్తకాలు,స్కూల్ యూనిఫారాలు,బెల్టులు, షూస్ అంటూ ఇష్టానుసారంగా తల్లిదండ్రుల నుంచి లక్షలాది రూపాయలు వసూళ్ల చేస్తుంటే పర్యవేక్షించి చర్యలు తీసుకోవాల్సిన విద్యా శాఖ అధికారులు నిమ్మకు నిరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు.ప్రభుత్వంలో పెద్ద మనుషులుగా చలామణీ అవుతున్న కొందరు లాభార్జనే ధ్యేయంగా కార్పొరేట్ విద్యా సంస్థలు నడుపుతూ రాజకీయాల్లోకి వచ్చారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ముంటే ప్రొఫెసర్ చలపతిరావు రూపొందించిన ఫీజుల నియంత్రణ కమిటీ రిపోర్ట్ ను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పేద మధ్య తరగతి విద్యార్థులకు అందని ద్రాక్షగా మారిన కార్పొరేట్ విద్యాను అందరికీ అందుబాటులోకి వచ్చేలా సర్కార్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎండీ అన్వర్,నాయకులు హరీష్, వినయ్, దుర్గ ప్రసాద్, గణేష్, నర్సింహా, అనిల్, సైదులు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఆహారాన్ని అందిస్తేనే ప్రజాదరణ



నవతెలంగాణ-బడంగ్‌పేట్

నేటి సమాజంలో హెూటల్స్, రెస్టారెంట్ యజమానులు వినియోగ దారులకు రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అందిస్తేనే ప్రజాదరణ పొంది వ్యాపారంలో రాణిస్తారని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు పెద్దబావి శోభా ఆనంద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,స్వప్న జంగారెడ్డి, సుదర్శన్ రెడ్డి, సూర్ణగంటి అర్జున్, నాయకులు రాళ్లగూడం శ్రీనివాస్ రెడ్డి,లిక్కి కష్టారెడ్డి,బంగారు ప్రభాకర్,గౌర శ్రీనివాస్‌లు అన్నారు. సోమవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న క్రీడా మైదానానికి ఎదురుగా మోటి మమ్మీ కిచెన్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది చదువుకున్న నిరుద్యోగ యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి కోసం కుటీర పరిశ్రమలతో పాటు హెూటల్స్, రెస్టారెంట్లను నిర్వహిస్తూ ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించటం జరుగుతుందన్నారు. ప్రతి నెలా హెూటల్ సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పొరేటర్, బీఆర్ఎస్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి ఏ.బి.శ్రీనివాస్, ప్రొప్రైటర్స్ పూనమ్ కుమారి, సునీల్ చౌరాసి తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సైనికుల రాష్ట్ర కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నాగోల్

రాష్ట్రంలోని మాజీ సైనికుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని అమతవాణి సెంటర్లో రాష్ట్రంలోని పలు మాజీ సైనికుల సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు 33 జిల్లాలోని సైనికులు ఐక్యంగా కలిసి మాజీ సైనికుల హక్కులు, సమస్యల సాధన కోసం రాష్ట్ర స్థాయి కమిటీని ఎన్నుకున్నట్టు రాష్ట్ర కమిటీ కోశాధికారి వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్ కే. మహేందర్ రెడ్డిలు తెలిపారు. కమిటీ లో గౌరవ అధ్యక్షులుగా పి .భూపతిరెడ్డి ,అధ్యక్షుడిగా లెఫ్టినెంట్ కలర్ మాచర్ల బిక్షపతి, ఉపాధ్యక్షులుగా జి. సుదర్శన్ రెడ్డి, ప్రదీప్ కుమార్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా డి. కరుణాకర్ రెడ్డి కోశాధికారిగా టి .వెంకటేశ్వర్లు, సలహాదారులుగా కెప్టెన్ సురేష్ రెడ్డి, ఎల్ .జగన్ రెడ్డి, పి. మనోహర్ రెడ్డి, ఎం నాగేశ్వరరావు ,ప్రభాకర్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సంతోష్ రెడ్డి,పెంటారెడ్డి సంయుక్త కార్యదర్శులుగా మురళీకష్ణ, వేణుగోపాల్ రెడ్డి, పీ ఆర్వోలుగా సురేందర్ రెడ్డి, రవీంద్రరెడ్డి కోఆర్డినేటర్ గా కే రాజు, కే మహేంద్రరెడ్డి లతోపాటు రాష్ట్రంలోని 21 జిల్లాలలోని మాజీ సైనిక సంఘం అధ్యక్షులు, ప్రతినిధులను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్టు వారు తెలిపారు. అదేవిధంగా మిగిలిపోయిన 12 జిల్లాలలోని కూడా సభ్యులను గుర్తించి కమిటీలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఖమ్మంలో కాంగ్రెస్ సభ విజయవంతం

- మల్ రెడ్డి రాంరెడ్డి, యోగేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-ఎల్బీనగర్

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఖమ్మంలో జరిగిన సభకు భారీగా జనం హాజరైనారని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్ రెడ్డి రాంరెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి యోగేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం దిల్ సుఖ్ నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యోగేశ్వర్ రెడ్డి మాట్లా డుతూ ఖమ్మంలో జరిగిన భారీ బహిరంగ సభను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ పార్టీ వాళ్లు ఓడిపోతామన్న భయంతో ఏదేదో మాట్లాడుతున్నారని అన్నారు . ఆనాడు తెలంగాణ ఇస్తే బీఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తామని చెప్పిన ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ స్కాములు చేసిందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధు, పెన్షన్లు ఇవ్వదని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా దుష్ప్రచారాలు ఆపి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే వచ్చే ఎన్నికల్లో ప్రజలు మీకు తగిన బుద్ధి చెబుతారనీ హెచ్చరించారు.

మల్ రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ ఖమ్మంలో జరిగిన భారీ బహిరంగ సభను చూసి కేసీఆర్ కుటుంబానికి రాత్రి నిద్ర పట్టి ఉండదని, ఖమ్మంలోని పది నియోజకవర్గాల నుంచి ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎదురొడ్డి జనాలు స్వచ్ఛందంగా తరలివచ్చారని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ 60 సంవత్సరాలు అధికారంలో ఉన్నా కూడా ఇప్పుడు తమ దగ్గర పార్టీ ఆఫీస్ నడిపించుకోవడానికి కూడా రూపాయి లేదు కానీ, ఆరోజు రబ్బరు చెప్పులతో తిరిగిన బీఆర్ఎస్ నాయకులకు రూ.లక్షల కోట్లు ఎలా సంపాదించారో ప్రజలకు తెలిపాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి బీ-టీం అని, ఇంతకాలం ఓవైసీ అసదుద్దీన్ బీ-టీం గా పనిచేశారు.. వాళ్ళను ప్రజలు నమ్మేటట్లు లేరు కాబట్టి , ఈ రోజు యూపీఏలోని భాగస్వామ్య పార్టీలను చీల్చడానికి బీజేపీ కేసీఆర్‌ను ఒక శిఖండిలా వాడుతున్నారని రాంరెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు అంతా గమనిస్తున్నారని, దానికి నిదర్శనమే రూపాయి ఖర్చు పెట్టకుండానే దాదాపు నాలుగు లక్షల మంది నిన్న జరిగిన సభకి వచ్చారని, బీఆర్ఎస్ పార్టీ నాయకులను నియోజకవర్గాలలో తిరగకుండా ప్రజలు తరిమికొట్టే రోజులు వచ్చాయని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు బండ సురేందర్ రెడ్డి, లింగాల కిషోర్ గౌడ్, కుట్ల నర్సింహా యాదవ్ మరియు పన్యాల జైపాల్ రెడ్డి, మహేష్ , సాయి, సూర్య, నరేందర్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## 'రాజకీయంగా బురద జల్లేందుకే ఆరోపణలు'



నవతెలంగాణ-బోడుప్పల్

తన ఎదుగదలను చూసి ఓర్వలేక తనపై బురద జల్లేందుకే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ నేత దానగళ్ల యాదగిరి అన్నారు. సోమవారం మేడిపల్లి పీఎస్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దానగళ్ల యాదగిరి మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ దేవేందర్ నగర్ కాలనీ పేజ్-2 అధ్యక్షుడిపై అకారణంగా దాడి చేసినట్టు తనపై ఆరోపణలు వచ్చాయని ఇది కేవలం తన రాజకీయ ప్రత్యర్థులు చేస్తున్న కుట్ర మాత్రమేనని అన్నారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ దేవేందర్ నగర్ కాలనీ ఫేస్1లో ఓ వ్యక్తి తన ఇంటి వద్ద అనుమతి లేకుండా రోడ్డు తవ్వకం చేస్తున్నాడని కాలనీవాసుల ఫిర్యాదు చేయగా పరిశీలించడానికి వచ్చిన తనను కాలనీ అధ్యక్షుడు బైరుగొండ మల్లేష్ దూషించడంతో పక్కనే ఉన్న కాలనీవాసులు అడ్డుపడగా తాగిన మైకంలో నానా హంగామా చేయడంతో తోపులాట జరిగిందన్నారు. దానిని ఆసరా చేసుకుని తనను అప్రతిష్టపాలు చేసేందుకు, కొందరు ప్రత్యర్థులు ఏకమై కొందరిని తనపైకి ఉసిగొల్పుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా మారి డివిజన్ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు కాటపల్లి రాంచంద్రారెడ్డి, చీరాల నర్సింహ్మా, బందారపు శ్రీధర్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు గోపు రాములు,కొండా శ్రీనివాస్,దుర్గయ్య,ముత్యాలు,శంకర్,భగవత్,మైసగళ్ళ శివ,దానగళ్ళ వెంకటేష్, బాలకృష్ణ, మైసయ్య,పద్మ,మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



నవతెలంగాణ-వనస్థలిపురం

గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ సోమవారం బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ సాయి స్థలి సాయిబాబా మందిరం, గాయత్రీ నగర్ బ్యాంకు కాలనీ సాయిబాబా మందిరాలలో షిరిడీ సాయినాథుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాలలో ఆలయ కమిటీ ప్రతినిధులు గుండమల్లయ్య, కోడి రాజశేఖర్, లక్ష్మీ దుర్గ, శ్యామ్ కుమార్, కిరణ్ కుమార్, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ నాయుడు, తిరుమల రెడ్డి, ప్రభాకర్ రావు, మోహన్ , చిన్న గౌడ్, రావుల రంజిత్ గౌడ్, సోమయ్య , హరిప్రసాద్ తదితరులున్నారు.

**సంతోష్‌నగర్ :** గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని చంపాపేట డివిజన్ వినయ్ నగర్ కాలనీలో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి.. బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినయ్‌నగర్ కాలనీలో ఉన్న సాయిబాబా దేవాలయంలో ప్రతీ సంవత్సరం గురుపౌర్ణమి ఉత్సవాలు, శ్రీరామనవమి ఉత్సవాలు, ఉగాది తదితర వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు. అంతకుముందు సామ రమణారెడ్డిని దేవాలయ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నందు కుమార్ శ్రీనివాస్ శర్మ తదితరులున్నారు.



## ఇచ్చిన హామీ మేరకు ఇండ్లు కేటాయించాలి.



నవతెలంగాణ- నాగోల్

ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు కాలయాపన చేయకుండా వెంటనే ఇండ్లను కేటాయించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి డిమాండ్ చేశారు.సోమవారం న్యూ నాగోలులోని సీపీఐ అనుబంధ ప్రజా సంఘాల కార్యాలయం ఎస్‌ఏ డాంగే భవన్‌లో జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి కష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నాగోల్ డివిజన్‌లో పేద, మధ్యతరగతి కుటుంబాల వారు స్థిర నివాసం కోసం 2016 సంవత్సరంలో ప్రభుత్వం ప్రకటించిన రెండు పడకల గదుల ఇండ్ల కోసం ఎన్నో వ్యయ, ప్రయాసాలకు ఓర్చి దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించకుండా కాలయాపన చేస్తూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. దీంతో అటువంటి నిరుపేదల పట్ల నిర్లక్ష్య వైఖరిని అవలంభించకుండా ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. జీవనోపాధి కోసం హైదరాబాద్ నగరం తో పాటు పరిసర ప్రాంతాలలో జీవిస్తున్న కుటుంబాలకు అద్దెలు చెల్లించలేక కుటుంబాలను పోషించడం భారమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న అధిక ధరలతో చాలీచాలని ఆదాయంతో సంసారం నెట్టుకోస్తున్న పేద కుటుంబాలకు వెంటనే ఇండ్ల కేటాయింపు జరపాలని లేని పక్షంలో దరఖాస్తు దారుల పక్షాన సీపీఐ నిలబడి నిర్మించిన ఇండ్లను ఆక్రమింప చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో నాగోల్ జైపూర్ కాలనీ దివ్యాంగుల కాలనీల శాఖల కార్యదర్శిలు, సహాయ కార్యదర్శిలు, మండల కౌన్సిల్ సభ్యులు, డివిజన్ ఇన్‌చార్జిలతో పాటు ఆయా ప్రజా సంఘాల నాయకులు, స్థానిక నాయకులు భూపతి సురేష్ ,చింతల లలిత, ఎస్ రాములు, మధు తదితరులు పాల్గొన్నారు

## ప్రయాణం.. ప్రమాదకరం



నవతెలంగాణ-సంతోష్ నగర్

రోడ్డు మధ్యలో అడ్డుగా ఎలక్ట్రికల్ పైపుల కోసం గుంత తవ్వి వదిలారు. గుంతను మరమ్మతు చేయకపోవడంతో ప్రమాదాలకు కారణమవుతోంది. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ దుర్గా భవాని నగర్ భాష్యం హై స్కూల్ వెళ్లే దారిలో డాక్టర్ సి శ్రీనివాస్ రెడ్డి ఫ్యామిలీ క్లినిక్ వద్ద 3 నెలలు రోడ్డును తొవ్వి మరమ్మతు మరిచారు. భాష్యం హైస్కూల్ వెళ్లే విద్యార్థులు, ఉపాధ్యాయులు, వాహనదారులు ఆస్పత్రికి వచ్చే రోగులు నానా ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు మాట్లాడుతూ.. ఓట్ల సమయంలో ఎంపీ, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు ఇంటింటికి తిరిగి సీసీ రోడ్డు, డ్రయినేజీ, మంచినీటి మురుగు స్థానిక సమస్య తలెత్తకుండా చూస్తామని వాగ్దానాలు చేస్తుంటారని.. అనంతరం కేవలం వాళ్ల ఆస్తిని కాపాడుకోసమే పార్టీలు మారుస్తారన్నారు. రోడ్డు ఇరుకుగా మారి రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఇటీవల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఏమరుపాటుగా వచ్చే ద్విచక్ర వాహనదారులు గుంతలు పడి గాయాల పాలవుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా పూర్తిగా మరమ్మతు చేసి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## సాయిబాబాకు ప్రత్యేక పూజలు



నవతెలంగాణ సంతోష్‌నగర్

సంతోష్ నగర్ డివిజన్ రక్షకపురం పరిధిలోని శివాలయంలో భక్తిశ్రద్ధలతో సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక హారతులు, అభిషేకాలు, అర్చనలు చేశారు. పూజా కార్యక్రమంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్ర ంలో స్థానికులు,నాయకులు భక్తులు అశ్విని, నరేందర్ రెడ్డి, రిధాన్ రెడ్డి, పద్మ, శ్యామల, ఆలయ ఇన్‌చార్జి పార్థసారథి, అర్చకులు మాధవ శర్మ, మధుసూదన్ శర్మ, బాలకష్ణ శుక్ల, ఈవో శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు

## వన మహోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్



నవతెలంగాణ-వనస్థలిపురం

బి.యస్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ కే డీ నగర్ లోని దిల్సుక్ నగర్ పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యతో పాటు చిన్నతనం నుంచే విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని, అలాంటప్పుడే రానున్న రోజులలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని సూచించారు. విద్యతో పాటు చిన్నారులు క్రీడలలో కూడా పాల్గొనేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, చిన్నారుల ప్రతిభను ముందే గుర్తించాలన్నారు. అదేవిధంగా స్కూల్లో మొక్కలను నాటారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రంజని, వేణు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లెలగూడ పోచమ్మ ఆలయం అభివృద్ధికి రూ. 6 లక్షల వితరణ



నవతెలంగాణ - మీర్ పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ నాయకుల విజ్ఞప్తి మేరకు చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి జిల్లెలగూడ పోచమ్మ ఆలయం అభివద్ధికి ఆరు లక్షల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు కొత్త మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చాలవది రాజేష్, బొబ్బిలి కిరణ్ గౌడ్, మల్లెం నరేందర్ రెడ్డి, సప్పిడి యాదిరెడ్డి, కుంటల వల్లబ్ రాజు గౌడ్, మల్లెల విజయభాస్కర్ రెడ్డి, బొక్క అంజిరెడ్డి, కాల్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బీసీ బంధు ప్రకటించాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య



నవతెలంగాణ-అంబర్‌పేట

తెలంగాణ రాష్ట్రంలోని బీసీ కులాల్లో అన్ని కులవృత్తుల వారికి రూ. లక్ష ఆర్థిక సాయం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జాతీయ బీసీ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో బీసీల్లో అన్ని కులాలకు బీసీ బందు ప్రకటించి పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్ లు బీసీ ఉద్యోగుల భర్తీకి బీసీ సమస్యలపై మంత్రి హరీశ్‌రావుకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నీలం వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కారు అద్దాలు ధ్వంసం.. కేసు నమోదు

నవతెలంగాణ-ముషీరాబాద్

ఓ వ్యక్తి కారు అద్దాలను గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టారు. కారు వెనుక భాగం అద్దం పూర్తిగా పగిలిపోయింది. ఈ సందర్భంగా బాధితుడు దోనేటి సత్యం సోమవారం చిక్కడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. గాంధీనగర్ డివిజన్ పరిధిలోని జవహర్నగర్ టిఆర్ గ్రౌండ్ సమీపంలో నివసిస్తున్న దోనేటి సత్యం కొంతకాలంగా ఓ పార్టీలో చురుకుగా పనిచేస్తున్నారు. ఆయన ఇంటి ముందట ఎప్పటిలాగే తన కారు (ఎపి 10 ఎహెచ్ 6111)ను పార్క్ చేసి ఉంచారు. శనివారం సాయంత్రం పనిపి దూరప్రాంతానికి వెళ్ళారు. ఆదివారం తన స్విఫ్ట్ కారు వెనుకభాగం అద్దాలు పగిలిపోయి ఉన్నట్టు గుర్తించిన ఆయన తల్లిదండ్రులు సత్యంకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఊరి నుంచి తిరిగి వచ్చిన వెంటనే సోమవారం సత్యం జనహిత ఫ్రెండ్స్ అసోసియేషన్ కాలనీ సభ్యులతో కలిసి వెళ్ళి చిక్కడపల్లి పోలీసులకు జరిగిన సంఘటనపై సమాచారం అందించి ఫిర్యాదు చేశారు. రాజకీయవైరంతో ఎవరైనా ఈ పని చేయించి ఉండవచ్చునన్న అనుమానం సత్యం వ్యక్తం చేశారు. ఇన్‌స్పెక్టర్ సంజయ్ కుమార్ పర్యవేక్షణలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళకు లిఫ్ట్ ఇచ్చి అసభ్య ప్రవర్తన..!

నవతెలంగాణ-ఓయూ

తన పాపకు పాల డబ్బా తెచ్చేందుకు వెళుతున్న మహిళలకు తన వాహనపై లిఫ్ట్ ఇచ్చిన వ్యక్తి ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన ఓయూ పోలీసు స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సికింద్రాబాద్ మెట్టుగూడ లో నివాసముండే ఓ మహిళకు 18 నెలల పాప ఉంది. ఈ నెల 26న తన స్నేహితురాలి వద్దకు వెళ్లిన మహిళ తన పాప కోసం పాల డబ్బా కొనేందుకు సికింద్రాబాద్ లో మెట్రో రైలు ఎక్కి తార్నాకకువెళ్లింది. తార్నాకలోని ఓ పిల్లల ఆస్పత్రిలో పాలడబ్బా కోసం వాకబు చేయగా, అక్కడ లభించలేదు. దీంతో ఆమె తిరిగి మెట్టుగూడకు వెళ్లేందుకు కాలినడకన వస్తుండగా, అదే సమయంలో హెూండా యాక్టీపై వెళుతున్న ఓ వ్యక్తి ఆమె వద్ద వాహనం నిలిపి లిఫ్ట్ ఇస్తానని చెప్పాడు. దీంతో ఆమె అతని బైక్‌పై వెళుతుండగా తార్నాక సుదర్శన్ రెడ్డి స్వీట్ హౌజ్ వద్దకు రాగానే టీఎస్--07--యూకే 5309 నంబరు గల కాంక్రీట్ వాహనం వేగంగా వచ్చి ఢీకొనడంతో వారు వాహనంపై నుంచి కిందపడి పోయారు. దీంతో బైక్ వెనుకాల కూర్చున్న మహిళ తల, కడుపు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను చికిత్స కోసం 108 అంబులెన్స్ లో గాంధీ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం గాంధీ ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతోంది.

ఇదిలా ఉండగా, బాధితురాలు చెప్పిన విషయాలను ఇందుకు భిన్నంగా ఉన్నాయి. తాను పాల డబ్బా కోసం తార్నాక వెళ్లేందుకు రోడ్డుపై వచ్చి ఉండగా, అటుగా వచ్చిన ఓ వ్యక్తి తనకు లిఫ్ట్ ఇస్తానని చెప్పడంతో తాను అతని బైక్ ఎక్కినట్లు చెప్పారు. తార్నాకలో ఓ ఆస్పత్రి వద్దకు వెళ్లగా అక్కడ పాల డబ్బా లేకపోవడంతో తిరిగి వస్తుండగా బిగ్ బాజార్ వద్దకు రాగానే తనతో తన రూమ్ కు రావాలని తనను వేధించాడని, దీంతో తాను అలాంటి దాన్ని కాదని చెప్పగా తనను బెదిరించే ప్రయత్నం చేశాడని ఆమె వెల్లడించింది. అతడు బండిని వేగంగా నడుపుతుండటంతో తాను భయపడి బండిపై నుంచి కింద దూకానని, అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన ఓ టిప్పర్ ఢీకొని గాయాలు అయ్యాయి ఆమె వెల్లడించింది. అతడు తన సెల్ఫోన్, ఇతర వస్తువులు లాక్కుని అక్కడ నుంచి ఉడాయించినట్లు ఆమె విడుదల చేసిన వీడియోలో వెల్లడించింది. నిందితుడిని పోలీసుల అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది.

---

**IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY**
**O.S.NO:1760 OF 2022**

Between:
Kakkirala Padma ...Plaintiff
And
Yugandhar Babu & others ... defendants

**NOTICE**

To,
Tanniru Murali S/o. Tanniru Venkataswamy, Age: Major, Occ: Business, R/o. H.No: 14-1-210/63/7, Parvathnagar, Kukatpally, Ranga-reddy District

It is hereby informed that the above plaintiff has filed a suit for declaration and injunction and cancellation of alleged sale deeds against you and others in the above referred court and the same is stand posted to 10/07/2023 at 10:30 AM for your appearance. If you fail to appear before the Court on the said date, the matter will be decided Ex-parte.

// BY ORDER OF THE COURT//
**G.Vijay Shanker Reddy**
Advocate
Sangareddy.

---

**RANGA REDDY DISTRICT: AT HAYATH NAGAR**
**O.S.No. 463 of 2023**

Between:-
Keshavapatnam Ramesh & another .....PLAINTIFFS
AND
1 The Thahsildar, Abdullapurmet Mandal,
2. All Concerned ... DEFENDANTS
TO

WHOME so ever it May concern, the plaintiffs herein are filed the above suit, The Suit is for declaration to declare the legal heirs, the said Suit is posted on 11-07-2023 for appearance in the said Court at 10-30 A.M. In default the matter will be taken up heard and decided exparte in your absence. This Notice is issued as per the directions of the Hon'ble court.

**SCHEDULE OF THE PROPERTY**

The Suit Schedule Property is Ac. 0-22 ½ gts, in Sy. No. 218/Aa, Koheda village, Abdullapurmet Mandal, R.R. Dist, bounded as;.NORTH : Land Belongs to Janardhan Reddy, SOUTH : Land Belongs to Janardhan Reddy, EAST ; Road (Lashkargudem), WEST : land belongs to Keshavpatnam Lalitha,
Place: Hayath Nagar,
Dt; 11- 07 -2023

"BY ORDER OF THE COURT"
SD/-
**V.SARALA REDDY**
**ADVOCATE.**
L.B. NAGAR, R.R. DIST.
Ph. No. 9391525254

---

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT: SANGAREDDY**
**O.S.No. 651 Of 2023**

Between:
Ch.Mahipal and 2 Others ........Plaintiffs
AND
1.The Tahsildar,Patancheru Mandal
2.All Concerned
.......Defendants
To,
All Concerned.

Please take Notice that the above named Plaintiffs in the said O.S.No. 651 OF 2023 have filed for declaring them as the Legal successors/Legal heirs of Deceased Ch.Balamma for the suit schedule property i.c., agricultural land to an extent of Ac.0-20 Gts, in Sy.No.262/AA1 situated at Pasha Mailaram Village, Patancheru Mandal. Sangareddy District, Telangana state. The above said case stands posted to 20-07-2023 for objections from any/all concerned may contest on or before the posted date.
Therefore, all the concern in the above said suit make it to be convenient to be present at 10:30 A.M on 20-07-2023 before the Hon'ble Principal junior Civil Judge, Sangareddy District at Sangareddy with any objections/claims if any, failing which the matter will be heard and decided in your absence as per the records available on record before the Hon'ble court. Hence this Notice.

(BY ORDER OF THE COURT)
M/S.
**Suman Manukonda**
**(Advocate)**
Off: Plot.No.37, Durga vihar colony. Thirumalagiri, Secunderabad-15
Ph.No. +91-8074000406/9652687786

---

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR**
**ARB. No. 595 OF 2020**

**Between:**
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Manager, MANKAMMATHOTA Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund
..............Disputant
VERSUS
MANNE RAJ KUMAR & Others
1. MANNE RAJKUMAR S/o. Manoher, Age: 45years, Occ: Private Employee, R/o. H.no. 1-5-436/2/1/1, Suryanagar Colony, Old Alwal, Hyderabad.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 27-07-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

**DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR**

---

**IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE CUM VII METRO POLITAN MAGISTRATE RANGA REDDY DISTRICT ; AT: HAYATHNAGAR**
**O.S. No. 515 OF 2023**

Between :
1. Bangula Mahendar Reddy, S/o Bangula Raja Reddy, Age: 60, Occ: Retd. Employee,R/o H.No. 32-218, Main Market Road,Shapoornagar, Qutubullapur, IDA, JeedimetlaMedchal, Malkajgiri District.
2. Kandhada Bharathi,W/o Late Kandhada Jagan Mohan Reddy,D/o Late B. Raja Reddy, Age: 59, Occ: House Wife, R/o 3-5-90, Hyderguda,Near Post Office, Rajendranagar,R.R. District.
3. Bangula Bhagwan Reddy,S/o Late Bangula Raja Reddy,Age: 57, Occ: Business,R/o H.No. 4-32-218, L.B.Nagar, Shapoornagar, IDA, Jeedimetla Market Road,Qutubullapur, Medchal, Malkajgiri District.
4. Bangula Jayapal Reddy,S/o Bangula Raja Reddy,Age: 54, Occ: Business, R/o H.No. 32-218, New L.B.Nagar, Near Market Road, Shapoornagar, Jeedimetla,Qutubullapur, Medchal, Malkajgiri District. .....PLAINTIFFS
AND
1. The Tahsildar,Abdullapurmet Mandal, Ranga Reddy District, At Abdullapurmet.
2. All Concerned .. DEFENDANTS

Please take note that the above Plaintiffs has filled the above case against the Defendants for Grant of Legal heir certificate of Deceased Late Mr. Raja Reddy S/o.Bangula Venkat Reddy was the absolute owner and possessor of the Suit Schedule Property 'A' Property i.e. Peace and Parcel of the Residential Open Plot No.s 39, in survey No. 224 admeasuring 200 sq. Ayrds or 167.21 sq.mts, situated at Batasingaram Village and Grampanchayath, Abdullapurmet Mandal, (previously Hayathnagar Mandal), Ranga Reddy District, Telangana State and Schedule Property 'B' Property i.e. Peace and Parcel of the Residential Open Plot No.s 238, in survey No. 165 admeasuring 200 sq. Ayrds or 167.21 sq.mts, situated at Gunthapally village and Gram Panchayath (previously Mazeedpur Gram Panchyat), Abdullapurmet Mandal, (previously Hayathnagar Mandal), Ranga Reddy District, Telangana State the Hon'ble Court has posted the case to 18-07-2023 at 10:30 AM for your notice and your appearance. You are hereby required to the court on the said date either in person or through Advocate Failing which matter will be heard Ex-party.

// **By Order the Hon'ble Court** //
Sd/-
**G. MADHAN MOHAN RAO**
**G. SREELATHA**
**Advocates**
# 1-8-39, Vikasnagar, Dilsukhnagar , Hyderabad.
Cell : 9490315995

---

**IN THE COURT OF THE HON'BLE IV ADDL JUNIOR CIVIL JUDGE-RANGA REDDY DISTRICY. AT:LB.Nagar**
**O.S.No. 449 OF 2023**

BETWEEN:
Adla Madhavi & Others .....Plaintiffs
AND
The Tahasildar, Saroor Nagar Mandal,
All Concerned ..Defendants
To
All Concerned ......Defendant No3

Please take notice that the above named Plaintiff filed the above suit against the Defendants for Declaration of Legal Heir and successor of Deceased late Adla Narender Reddy in respect of the suit schedule property, All that the part and parcel of plot No.37/A (SOUTHERN PART) admeasuring 125 Sq.yards in Survey No's 144 and 145, situated at Badangpet Village, Balapur Revenue Mandal, Ranga Reddy District, bounded by: North: Plot No.37/A (NORTHERN PART). South: Plot No.38/A, East: 30' Vide Raod, West: Plot No. 37,The same is posted to 1.08.2023 for your appearance. If any of you have any objections, claim, title or interest over the suit schedule property you may appear before the above mentioned court on 01.08.2023 at 10:30 a.m. either in person or through an Advocate, otherwise the Hon'ble Court will proceed with the matter in your absence.

//BY ORDER OF THE COURT//
**R.RAJENDER**
**Advocate**

---

**IN THE COURT OF THE HON'BLE IIIrd ADDL.DISTRICT JUDGE CUM M.A.C. TRIBUNAL AT MAHABUBNAGAR**
**I.A.No. of 2023**
**IN**
**M.E.O.P.No. 566 of 2019**

**Between:**
**K.Ram Babu S/o.Hanmanthu,Age:29 years,Occ:Auto Driver,R/o.H.No.3-7011, Palkonda Village,Mahabubnagar.District,T.S.**
....Petitioner
And
**P.Balaiah S/o.Prakashanna,Age:Driver of R.T.C. Hire Bus,bearing Regn.No.TS-32-T-3159, R/o.H.No.19-4-778/1/A,Kishanbagh,Hyderabad-500064.**
...Respondent

**NOTICE**

ఇందుమూలంగా పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా,మహబూబ్‌నగర్ జిల్లా కోర్టు కాంప్లెక్స్ నందు 3వ అదనపు జిల్లా కోర్టు నందు తేది;08-04-2019 నాడు జరిగిన యాక్సిడెంట్ బాపతు కేసు పెండింగ్‌లో ఉన్నది. కావున శ్రీ బాలయ్య తండ్రి ప్రకాషన్న, వయస్సు 53సం॥లు,వృత్తి;ఆర్.టి.సి. అద్దె బస్సు డ్రైవర్, బస్సు నెం.టియస్-32-3159,ఇంటినెం.19-4-778/ఎ,కిషన్‌బాగ్,హైదరాబాద్-500064 గారిపై క్లెయిమ్ కేసు పెండింగ్‌లో ఉన్నది. కావున తేది;07-07-2023 నాడు ఉదయం 10;30 గం॥లోపు లేదా తదుపరి వాయిదా నాడు గానిపై తెలిపిన కోర్టులో హాజరై తమ ప్రతివాదన వినిపించుకోగలరు.లేనిచో గౌరవ కోర్టు వారు తదుపరి విచారణ కొనసాగింపుదురు అని కోర్టు ఆర్డర్ ద్వారా పత్రిక ప్రకటన విడుదల చేయడమైనది.

బి.ఆర్ విల్సన్,
న్యాయవాది
మహబూబ్‌నగర్
సెల్ నెం.9666753537.

---

**IN THE COURT OF HON'BLE X JUNIOR CIVIL JUDGE AT: HYDERABAD**
**O.S. No. 3292 OF 2023**

Between:
Mrs. Esther Varghese & Ors. ...Plaintiffs
AND
Mandal Revenue Officer & Anr. ...Defendants

**To,**
**All Concerned**

**NOTICE**

Please take notice that the above case O.S. No. 3292 of 2023 pending on the file of the Hon'ble X Junior Civil Judge at Hyderabad is filed by the Plaintiffs to declare the Plaintiffs as legal heirs of Late Malil Chacko Thomas. Take further notice that OS No. 3292 of 2023 stands posted to 21/07/2023 at 10:30am for your appearance either in person or through counsel on the above said date before the Hon'ble X Junior Civil Judge at Hyderabad otherwise the case will be decided as per the law. Hence this notice

//BY ORDER OF THE COURT//
**THOMAS GEORGE**
**P C NIRMALA**
**MANAV GECIL THOMAS**
O/o Thomas George & Associates (Advocates & Solicitors)
174, Satya Nagar Colony Uppal, Hyderabad – 500039
**Tel. # 09849253977/ 9618574425**
Email: manavgecilthomas@gmail.com
Website: www.tgalaw.in

---

**IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT HYDERABAD**
**O.S.No.3245 of 2023**

**Between:**
**Smt. Jakkanapeta Rukmini & others ...Plaintiffs**
**And**
**The Tahsildhar & another ...Defendants**

**To**
**ALL CONCERNED**

Please take notice that the Plaintiffs herein have filed a suit for Declaration under section 26 Order VII Rule 1 and 2 of Civil Procedure Code, 1908 against the Defendants to declare Plaintiffs as lawful Legal heirs of Late Sri Jakkanapeta Surya Prakash along with other reliefs and the same is posted for your appearance. All concerned are hereby directed to appear in person on 20.07.2023 at 10.30 A.M before the Hon'ble XIX Junior Civil Judge, City Civil Court, Hyderabad failing which the case will be decided in your absence.

**By the order of the Court**
**Smt.P.Viswajanani**
**Advocate**
**Flat No.402, Kaizen Imperial Heights, Umanagar, Begumpet, Hyderabad-500 016**

---

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE-CUM-XIV ADDL. METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT, AT HAYATH NAGAR**
**IA No.1348 of 2022**
**in**
**OS No. 341 of 2018**

**Between**
M/s. Cherukuri Group, rep. by its Proprietor Ch. Gopinath ... Petitioner/Plaintiff
AND
1. N. Babu Rao (died)
2. Nelli Bharathi
3. Nelli Dayananda Rao
4. Nelli Sarala Rani
... Respondents/Proposed defendants 2 to 4
To
R2. Nelli Bharathi, D/o. Nelli Babu Rao, aged: 53 years, Occ: House hold, H.No.4-121, Pragathi Nagar, Meerpet, Hyderabad-500097
... Respondent No.2

**NOTICE**

Whereas the above named petitioner/plaintiff has instituted a suit OS No.341 of 2018 on the file of Hon'ble Junior Civil Judge-cum-XIV Addl. MM, Ranga Reddy District at Hayath Nagar against N. Babu Rao (died) for Recovery of Money, who died on 08.05.2021.
The petitioner filed above petition to set aside the abatement of the suit against the defendant. You are evaded to receive the notices in the above IA and hence the Hon'ble Court was pleased to order substitute service of notice by way of publication.
Take notice that the IA No.1348 of 2022 in OS No. 341 of 2018, IA and Suit is posted to 11th Day of July 2023 for your appearance. You are hereby directed to appear in person or through pleader on the said date at 10.30am failing which the said IA and suit will be heard and determined exparte.

**(BY THE ORDER OF THE COURT)**
**P. Gautam Satyanarayana,**
**Advocate,**
P.No.29, Phase-I, Maian Road, Vanasthalipuram, Hyderabad - 70
Mobile No. 9133353802

---

**IN THE COURT OF THE HON'BLEV SENIOR CIVIL JUDGE; CITY CIVIL COURT; AT: HYDERABAD.**
**O.S. No. 224 of 2023**

BETWEEN;
Mrs. SITA MAHALAXMI TALAGADADIVI, W/o. Late A. Sathrughna Murthy,Aged 74 Years, Occ: Retired Employee,R/o. H.No. 3-4-610, Lingampally,Narayanaguda, Himayathnagar,Hyd - 500 029.
-Plaintiff
AND
1.The M.R.O., Himayathnagar, Himayathnagar, Hyderabad.
2.ALL CONCERNED
....Defendants

To,
ALL CONCERNED

Whereas the above plaintiff, has instituted a suit against the Tahsildhar Himayathnagar and All Concerned for Declaration of Legal Heirs of Deceased Late A. Sathrughna Murthy, you are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on 21-07-2023 at 10.30 a.m. to answer the claim, and further you are hereby directed to file within 30 days of service of this Summons a written statement of your defence and to produce on the said day all documents in your possession or power upon which you base your defence, in default of your appearance and to file your written statement within 30 days the suit will be heard and determined in your absence on the day of the suit will be heard exparty.

//BY ORDER OF THE COURT//
S/d-
**T. ARUNACHALAM, M. VEERA PRASADA CHARY, Advocates,**
#Flat No. 303, 3rd Floor, R.V. Pranathi Apartments, Behind Ravindra Bharathi School,Gaddiannaram, Hyd - 500 060.
Cell No. 97007 40945, 98490 69870

---

**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client **Mr.PASTHAPUR SUDHEER KUMAR S/o. Pasthapur Sunder Raj, R/o. Moreh Nagar**, Zahirabad, Sangareddy Dist. T.S., has entered into an Agreement of Sale to purchase a Flat bearing No. 201, Second Floor, in the Building known as "MAHALAKSHMI ENCLAVE" in Sy. No. 309, situated atNizampet, Quthbullapur, Rangareddy Dist, T.S. belongs to legal heirs i.e. Ms. SHIREESHA JAGGA (Wife), Miss. ACHSAH ANGELA JAGGA (Daughter) Master. ARON VIVEK JAGGA, (Son) & Ms. HELEN KELLER JAGGA (Mother) of Late. GNANA BUSHAN ANIL KUMAR JAGGA S/o. Late. Jagga Vivek Kumar, R/o. Alwal, Hyderabad, T.S. who acquired the same through Reg. Sale Deed, Vide D No.1708 of 2007, Dated 19-09-2009, Registered at O/o. The SRO, Qutubullapur, acquired from Sri. Borra Yadaiah, Sri. Borra Pentaiah, Sri. Borra Anjaneyulu, Sri. Borra Mallesh Smt. M. Prameela Alias Manemma, Smt. G. Lakshmi Alias Santhosa, Represented by their Development Agreement cum General Power of Attorney Holder M/s. Satya Lakshmi Estates, Rep. by this Proprietor Sri.E. Amrutha Rao, S/o. Satyanagayana, and paid a considerable Advance amount.
That, if any person(s), Govt. Semi-Govt. Authority, or Financial institutions, having any claim, title or objection over the said property may contact the undersigned within (7) days from the date of publication of this notice along with relevant documents, failing which our clients shall proceed for execution of registration of sale deed and no objection or claims of whatsoever shall be entertained. thereafter.

**MOSES PIERCE**
**Advocate**
(High Court At Hyderabad)
#6-2-951/1, street No.8, Veer Nagar, Khairatabad, Hyderabad, T.S – 04,
Cell No. 9177927707

---

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE-CUM-XIV ADDL. METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT, AT HAYATH NAGAR**
**IA No.1347 of 2022**
**in**
**OS No. 341 of 2018**

**Between :**
M/s. Cherukuri Group, rep. by its Proprietor Ch. Gopinath ... Petitioner/Plaintiff
AND
1. N. Babu Rao (died)
2. Nelli Bharathi
3. Nelli Dayananda Rao
4. Nelli Sarala Rani
... Respondents/Proposed defendants 2 to 4
To
R2. Nelli Bharathi, D/o. Nelli Babu Rao, aged: 53 years, Occ: House hold, H.No.4-121, Pragathi Nagar, Meerpet, Hyderabad-500097
... Respondent No.2

**NOTICE**

Whereas the above named petitioner/plaintiff has instituted a suit OS No.341 of 2018 on the file of Hon'ble Junior Civil Judge-cum-XIV Addl. MM, Ranga Reddy District at Hayath Nagar against N. Babu Rao (died) for Recovery of Money, who died on 08.05.2021.
The petitioner filed above petition Condone the delay. You are evaded to receive the notices in the above IA and hence the Hon'ble Court was pleased to order substitute service of notice by way of publication.
Take notice that the IA No.1347 of 2022 in OS No. 341 of 2018, IA and Suit is posted to 11th Day of July 2023 for your appearance. You are hereby directed to appear in person or through pleader on the said date at 10.30am failing which the said IA and suit will be heard and determined exparte.

**(BY THE ORDER OF THE COURT)**
**P. Gautam Satyanarayana,**
**Advocate,**
P.No.29, Phase-I, Maian Road, Vanasthalipuram, Hyderabad - 70
Mobile No. 9133353802

---

**IN THE COURT OF THE HON'BLE SPECIAL JUDICIAL MAGISRATE OF FIRST CLASS (MOBILE) FOR TRIAL OF CASES UNDER PCR ACT-CUM-II ADDITIONAL JR. CIVIL JUDGE, SANGAREDDY**
**OS No. 1902 OF 2022**

**1.Smt. Avula Latha,** W/o Late Avula Shivakumar Aged about 34 yrs, Occ: Housewife Aadhar Card No 8270 3031 7720, Cell No: 8179188326
**2.A Koushi Sai Yadav,** S/o Late Avula Shivakumar Aged about 12 yrs, Occ: StudentAadhar Card No
**3.Aavula Nethra,** D/o Late Avula Shivakumar Aged about 9 years, Occ: Student Aadhar Card No
Plaintiff No. 2 & 3 are represented by Plaintiff No. 1 is natural mother
All are R/o H No.1-59, Nizampet Village, Bachupally Mandal, Medchal District Telangana- 500090
....Plaintiff No 1 to 3
AND
1. The Tahasildar.
Bachupalli Mandal, Medchal Malkajgiri Dist Telangana-500090
2. To All Concerned
....Defendants No. 1 & 2
All Concerned .....Defendant No.2

Please take notice that the above named Plaintiffs have filed the above suit for declaration at egal heir's of Late Avula Shiva kumar to act against the Defendants, thereby the Hon'ble Court was pleased to order summons to the Defendant No.2 by way of this publication and me above matter is stand posted on 27.07.2023, if any persons have objections or claims He/she they may appear before the above Hon'ble court on Dt. 27.07.2023 at 10:30 a.m. in erson or by an advocate failing which the Hon'ble court will proceed with the matter as per

**(By order of the Hon'ble Court)**
Sd/-
**MD. KHASIM RAZEE (TS1382/99)**
**D. ARUN KUMAR**
**MD. ADIL**
**Advocates**,
Chandanagar, R.R. Dist Telangana
Cell: 9948660785

---

**RANGA REDDY DISTRICT: AT: HAYATH NAGAR**
**O.S.No. 449 of 2023**

Between:-
Jagdish Sindhe,& Others ... PLAINTIFFS
AND
1. The Tahsildar, Abdullapurmet Mandal,
2. All Concerned ... DEFENDANTS
TO

WHOME so ever it May concern, the plaintiffs herein are filed the above suit, The Suit is for declaration to declare the legal heirs, the said Suit is posted on 07-07-2023 for appearance in the said Court at 10-30 A.M. In default the matter will be taken up heard and decided exparte in your absence. This Notice is issued as per the directions of the Hon'ble court.

**SCHEDULE OF THE PROPERTY**

The Schedule Property is Suit Schedule Property, open Plot No. of land bearing Plot No. 219, Survey Numbers 975, 978,930 and 934 measuring an area of 200 Sq. yards, equivalent to 167.22 Sq. Mtrs, in situated at Koheda village, abdullapurment Revenue Mandal, R.R. Dist Registration Sub-Dist, and bounded as;as.NORTH ; Plot No. 220
SOUTH ; Plot No. 218
EAST ; 33' Wide Road
WEST ; Plot No. 206

**"BY ORDER OF THE COURT"**
SD/-
**V.SARALA REDDY**
**ADVOCATE.**
L.B.NAGAR, R.R.DIST.
Ph. No. 9391525254

---

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE-CUM-XIV ADDL. METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT, AT HAYATH NAGAR**
**IA No.1349 of 2022**
**in**
**OS No. 341 of 2018**

**Between**
M/s. Cherukuri Group, rep. by its Proprietor Ch. Gopinath ... Petitioner/Plaintiff
AND
1. N. Babu Rao (died)
2. Nelli Bharathi
3. Nelli Dayananda Rao
4. Nelli Sarala Rani
... Respondents/Proposed defendants 2 to 4
To
R2. Nelli Bharathi, D/o. Nelli Babu Rao, aged: 53 years, Occ: House hold, H.No.4-121, Pragathi Nagar, Meerpet, Hyderabad-500097
... Respondent No.2

**NOTICE**

Whereas the above named petitioner/plaintiff has instituted a suit OS No.341 of 2018 on the file of Hon'ble Junior Civil Judge-cum-XIV Addl. MM, Ranga Reddy District at Hayath Nagar against N. Babu Rao (died) for Recovery of Money, who died on 08.05.2021.
The petitioner filed above petition to bring the LRs of deceased defendant. You are evaded to receive the notices in the above IA and hence the Hon'ble Court was pleased to order substitute service of notice by way of publication.
Take notice that the IA No.1349 of 2022 in OS No. 341 of 2018, IA and Suit is posted to 11th Day of July 2023 for your appearance. You are hereby directed to appear in person or through pleader on the said date at 10.30am failing which the said IA and suit will be heard and determined exparte.

**(BY THE ORDER OF THE COURT)**
**P. Gautam Satyanarayana,**
**Advocate,**
P.No.29, Phase-I, Maian Road, Vanasthalipuram, Hyderabad - 70
Mobile No. 9133353802

---

**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: MALKAJGIRI**
**O.S.NO 850 OF 2022**
**BETWEEN-**
**MATTER TO BE PUBLISHED**

V. BALESHWARI AND ANOTHER. .....PLAINTIFF
AND
SMVIJYA LAKSHMI SINHA AND OTHERS. ...DEFENDANTS
To,
1. Smt. Vijaya Lakshmi Sinha, Wife of Dr. B.K. Sinha,Aged about 77 years, House wife.R/o. 33 Gruha Lakshmi Colony, Vikrampuri, Kakaguda, Secunderabad-500 015.(DEFENDANT NO. 1).

Please take notice that the Petitioners/Plaintiffs filed the above for Recovery of Money on the file of Hon'ble II Addl. Senior Civil Judge, Medchal Malkajgiri District at Malkajgiri against above mentioned Defendant No. 1 in the above said suit. The said suit stand posted on 27-07-2023 for your appearance. Therefore you should be present in person or through Advocate on the aforesaid date at 10.30AM. otherwise you will be set exparte on the said day and the same will be decided on merits

**By Order of the Court**
**P.SRINIVAS**
**Advocate**
Resi: H.No.5-11-127. V.N.Colony, Moulali, Hyderabad-40

---

**IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE CUM VII METROPOLITAN MAGISTRATE RANGA REDDY DISTRICT ; AT: HAYATHNAGAR**
**O.S.No. 512OF 2023**

Between :
1. Bangula Mahendar Reddy,S/o Bangula Raja Reddy,Age: 60, Occ: Retd. Employee,R/o H.No. 32-218, Main Market Road,Shapoornagar, Qutubullapur, IDA, Jeedimetla Medchal, Malkajgiri District.
2. Kandhada Bharathi,W/o Late Kandhada Jagan Mohan Reddy,D/o Late B. Raja Reddy,Age: 59, Occ: House Wife, R/o 3-5-90, Hyderguda,Near Post Office, Rajendranagar,Ranga Reddy District.
3. Bangula Bhagwan Reddy,S/o Late Bangula Raja Reddy,Age: 57, Occ: Business,R/o H.No. 4-32-218, L.B.Nagar, Shapoornagar, IDA, Jeedimetla Market Road,Qutubullapur, Medchal, Malkajgiri District.
4. Bangula Jayapal Reddy,S/o Bangula Raja Reddy,Age: 54, Occ: Business, R/o H.No. 32-218, New L.B.Nagar, Near Market Road, Shapoornagar, Jeedimetla,Qutubullapur, Medchal, Malkajgiri District. ....PLAINTIFFS
AND
1. The Tahsildar,Abdullapurmet Mandal, Ranga Reddy District, At Abdullapurmet.
2. All Concerned ..... DEFENDANTS

Please take note that the above Plaintiffs has filled the above case against the Defendants for Grant of Legal heir certificate of Deceased Late Smt. Bangula Sathyamma W/o. Bangula Raja Reddy was the absolute owner and possessor of the Suit Schedule Property i.e. Peace and Parcel of the Residential Open Plot No.s 308, in survey No. 171 admeasuring 242 sq. Ayrds or 202.33 sq.mts, situated at Gunthapally village and Gram Panchayath (previously Mazeedpur Gram Panchyat), Abdullapurmet Mandal, (previously Hayathnagar Mandal), Ranga Reddy District, Telangana State the Hon'ble Court has posted the case to 18-07-2023 at 10:30 AM for your notice and your appearance. You are hereby required to the court on the said date either in person or through Advocate Failing which matter will be heard Ex-party.

// **By Order the Hon'ble Court** //
Sd/-
**G. MADHAN MOHAN RAO**
**G. SREELATHA**
**Advocates**
# 1-8-39, Vikasnagar, Dilsukhnagar , Hyderabad.
Cell : 9490315995

# ప్రతి ఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలి

- ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్

**నవతెలంగాణ-అడిక్‌మెట్**

ప్రతి ఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని రాంనగర్ గుండు చౌరస్తాలో బీజేపీ సీనియర్ నాయకులు సూర్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ లక్ష్మణ్ హాజరై పేదలకు



అన్నదానం చేసి మాట్లాడారు. మనకు దేవుడిచ్చిన స్పెషల్ డేస్‌ను పేదల మధ్య జరుపుకుని వారిని సంతోషపెట్టి మనం సంతోషపడాలన్నారు. రాజకీయాలు గెలుపోటములకే కాకుండా రాజకీయంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టిన సూర్యనారాయణ శర్మను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు శేషు సాయి, సాయి కృష్ణ యాదవ్, సుబ్రహ్మణ్యం బాబు, వెంకట్రాంరెడ్డి, కొడన్య ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు నరేష్, దుర్గ నర్సింగ్ రావు, కిషోర్, రఘు, అరవింద్, శ్యామ్, రామారావు, గౌరీశంకర్, తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగులకు దుప్పట్లు పంపిణీ

**నవతెలంగాణ-ముషీరాబాద్**

బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ తన జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షులు గుండగోని భరత్ గౌడ్ ఆధ్వర్యంలో సుందరయ్య పార్క్ వద్ద వికలాంగులకు దుప్పట్లు పంపిణీ, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకుని మన చుట్టుపక్కల ఉన్న వారికి ఏదో ఒక విధంగా సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి గోపి, బీజేవైఎం రాష్ట్ర మీడియా కన్వీనర్ కిరణ్, నాయకులు నితిన్, రఘువీర్, వాసు, గుగులోతు ప్రవీణ్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



## యోగా గురువులు బొబ్బిలి సరోజని, రామారావులకు సన్మానం

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

గురువులు, ఉపాధ్యాయులు, పెద్దలను పూజించే రోజును గురు పౌర్ణమి అంటారని కౌన్సెలింగ్ సైకో థెరపిస్ట్, హిప్నో థెరపిస్ట్ డా.హిప్నో పద్మా కమలాకర్, జి.కృష్ణ వేణి అన్నారు. సోమవారం పూర్ణిమ సందర్భంగా ఇందిరా పార్కులో డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, భారతీయ యోగా సంస్థాన్ ఆధ్వర్యంలో గురు పూర్ణిమ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ యోగా సంస్థాన్ ఇందిరా పార్క్ యోగా గురువులు బొబ్బిలి సరోజని, బొబ్బిలి రామారావు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అమ్మా నాన్న ప్రేమను అందిస్తే గురువులు విజ్ఞానం, ఆరోగ్యం, ఆనందాలు ఇస్తారన్నారు. యోగా ద్వారా ఆరోగ్యాన్ని అందించడమే కాకుండా, శిక్షకులను తయారు చేస్తున్న గొప్ప మానవతా విలువలు కలిగిన గురువులు సరోజని, రామారావు అని కొనియాడారు. నేడు కేవలం గురువే కాదు, కుటుంబ పెద్దలైన తల్లిదండ్రులు, తోబుట్టువులు మొదలైన వారిని కూడా గురువుతో సమానంగా పరిగణించాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.సరస్వతి, డా.గీత, పి.స్వరూపారాణి, యశోద, శ్రీలత, శారద, అనిత, ఉషా, జ్యోతి, ధనలక్ష్మి, పూర్ణ, పవన్, ప్రకాష్, ఇంద్రజిత్, దేవేందర్, జయప్రకాష్, అడ్వకేట్ రాజేంద్ర కుమార్, ప్రకాష్, రాజు నరసింహసింగ్, తదితరులు పాల్గొన్నారు.

## 40,700 సోనాలికా ట్రాక్టర్ల విక్రయం

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

సోనాలికా ట్రాక్టర్స్ 2024 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ 40,700 ట్రాక్టర్ల అమ్మకాలతో అత్యధిక క్యూ1 అమ్మకాలను నమోదు చేసింది. సోనాలికా హెవీ డ్యూటీ ట్రాక్టర్లు, రిజియన్ సెంట్రిక్స్ క్యూ1 ఎఫ్వై' 24లో 2023 ఆర్థిక సంవత్సరం నుంచి అధిక స్థిరత్వంతో తన వృద్ధి వేగాన్ని ముందుకు తీసుకువెళ్ళాయి. ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ మాట్లాడుతూ '2024 ఆర్థిక సంవత్సరంలో మా 'ఫార్మర్స్ ఫస్ట్' విధానం నియంత్రిత పట్టును కలిగి ఉంది. దేశీయ పరిశ్రమ వృద్ధిని అధిగమించి క్యూ 1 మొత్తం అమ్మకాలతో 40,700 ట్రాక్టర్లను సాధించడానికి మాకు వీలు కల్పించింది. హెవీ డ్యూటీ ట్రాక్టర్లలో మా అత్యుత్తమ ఆవిష్కరణ, ప్రపంచ స్థాయి నాణ్యత డ్రైవ్ రైతులు గరిష్ఠ ఉత్పాదకతను సాధించడానికి మద్దతు ఇవ్వడంపై దృష్టి పెడుతుంది' అని తెలిపారు.

## ఆస్కార్ విన్నర్స్ 'బొమ్మన్-బెల్లీ' జంటకు సత్కారం



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

సాటి మనుష్యుల్ని సంరక్షించడమే పెద్ద సమస్యగా మారిన పరిస్థితుల్లో జంతువుల సంరక్షణ కోసం ఎన్నో వ్యయ ప్రయాసలకు ఒర్చుకున్న ఆస్కార్ అవార్డు విన్నర్ దంపతులు బొమ్మన్-బెల్లీలను హైదరాబాద్ కంట్రీక్లబ్ సత్కరించింది. బండీపూర్ వైల్డ్ లైఫ్ కంట్రీ క్లబ్ అడవుల్లో ఆ సంస్థ సీఎండీ వై.రాజీవ్‌రెడ్డి ఈ దంపతులను కలిసి, మనసారా అభినందించి సత్కరించారు. తమిళనాడులోని మధుమలై అడవుల్లో అనాథ ఏనుగు పిల్లల సంరక్షణకు అంకితమైన బొమ్మన్ అండ్ బెల్లీ దంపతుల నిజ జీవిత కథతో రూపొందిన డాక్యుమెంట్రీ చిత్రం ఎలిఫెంట్ విష్పర్స్‌కు ప్రపంచ ప్రతిష్టాత్మక ఆస్కార్ పురస్కారం లభించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కంట్రీ క్లబ్ సీఎండీ వై.రాజీవ్‌రెడ్డి, జూబ్లీహిల్స్‌లో జరిగిన సమావేశంలో మీడియాతో మాట్లాడుతూ ఈ ఐకానిక్ ఆస్కార్ అవార్డు గెలుచుకున్న జంట 'బొమ్మన్-బెల్లీ'లను కలవడం ఆనందాన్ని కలిగించిందన్నారు. ఎలిఫెంట్ విష్పర్స్ అనే అద్భుతమైన చిత్రంలో ఐకానిక్ ఆస్కార్ అవార్డు గ్రహీతలు 'బొమ్మన్-బెల్లీ'జంట, అనాథ జంతువుల సంరక్షణకు అంకితం అవడం గొప్ప విషయమని అభివర్ణించారు.



## బోనాలు పండుగ సందర్భంగా ఆలయ పనులు ప్రారంభించాలి

**నవతెలంగాణ-ధూల్‌పేట్**

బోనాల పండుగ సందర్భంగా గుడి పనులను ప్రారంభించాలని డీవైఎఫ్ఐ హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి ఎ.కృష్ణ నాయక్ అన్నారు. బోనాల ఉత్సవాల సందర్భంగా డీవైఎఫ్ఐ సౌత్ జిల్లా ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ జంగంమెట్ డివిజనల్ అసిస్టెంట్ ఇంజినీర్ చిట్టిబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన పాత నగరంలో జరిగే బోనాల పండుగ జాతర సందర్భంగా జంగంమెట్ డివిజన్‌లో అమ్మవారి ఆలయాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. రోడ్లు, డ్రయినేజీ వ్యవస్థ పనులను చేయించాలన్నారు. జంగంమెట్ డివిజన్‌లో అనేక ఆలయాల పనులను ప్రారంభించాలన్నారు. డ్రయినేజీ రోడ్లు వ్యవస్థ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. అధికారులు సానుకూలంగా స్పందిస్తూ తమ పరిధిలోని పనులను వెంటనే పూర్తి చేస్తామని హామీనిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు కిషన్, రామ్ కుమార్, ఆంజనేయులు, శ్రీను పాల్గొన్నారు.

## విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్ జ్యువెలరీ స్టోర్ ప్రారంభం

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 36లో నూతనంగా ఏర్పాటు చేసిన విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్ జ్యువెలరీ స్టోర్‌ను ప్రముఖ సినీ నటి లక్ష్మీ మంచు సోమవారం ప్రారంభించారు. ఆభరణాల విభాగంలో ప్రఖ్యాతి గాంచిన విశిష్ట స్టోర్ హైదరాబాదులో తన తొలి బ్రాంచ్‌ను ఇక్కడ ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా మంచు లక్ష్మి మాట్లాడుతూ విశిష్ట గోల్డెన్ జువెలరీతో కలిసి ఇలా మీ ముందుకు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మగువలు కోరుకునే, వారి మనసుకు నచ్చే విభిన్న రకాల, రీతుల ఆభరణాలు ఇక్కడ తనకు జ్యువెలరీ చాలా ఇష్టం అన్నారు. పెద్ద పెద్ద డైమెండ్ జ్యువెలరీ ఎక్కువగా ఇష్టపడతాను అని తెలిపారు. ఇక్కడ జ్యువెలరీ ఎంత లైట్ వెయిట్‌గా ఉన్నాయ్ చాలా రకాల మోడల్స్ డిఫరెంట్ స్టైయిల్స్‌తో ఎన్నో రకాల కాన్సెప్ట్‌తో ఈ ఆశాఢ మాసం ఆఫర్‌తో ఆడవాళ్ల మనసు దోచుకోవడానికి ఈ విశిష్ట జ్యువెలరీ అతి పెద్ద స్టోర్ జూబ్లీహిల్స్‌లో ఏర్పాటు చేశారు. త్వరలో మీముందు రెండు మూవీస్‌తో రాబోతున్నాను అనీ, మొట్ట మొదట 'సారి తన తండ్రితో యాక్ట్ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్ జ్యువెలరీ నిర్వాహకులు సుమంత్ వైష్ణవి మేనేజింగ్ డైరెక్టర్, శ్రీనివాసరావు,



డైరెక్టర్ అండ్ సీఈఓ సింధూజ, డైరెక్టర్స్ రవి కుమార్, రితేష్, నర్సింహారావు మాట్లాడుతూ నగరానికి చెందిన ప్రతి మహిళ, యువతులు తప్పనిసరిగా ఈ స్టోర్‌ను సందర్శించాలన్నారు. అన్ని శుభకార్యాలకు అనుగుణమైన ఆభరణాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయనీ, ఆభరణాల షాపింగ్‌కు ఇది వన్ స్టాప్ షాప్ అన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలకు తాము పెద్ద పీట వేస్తామని తెలిపారు. కొనుగోలుదారుల అభిరుచికి అనుగుణంగా ఆభరణాలను తీర్చిదిద్ది అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఇక్కడ ఫ్యాషన్ షో ఏర్పాటు చేశారు. మోడల్స్ సరికొత్త అబరణాలను ధరించి సందడి చేశారు.

## డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇప్పిస్తానని మోసం

**నవతెలంగాణ-జూబ్లీహిల్స్**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని కమలానగర్‌లో నిర్మించిన 210 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లల్లో సుమారు 26 మందికి ఇండ్లు ఇప్పిస్తానని నరసింహ రాజు అనే వ్యక్తి పేదలను మోసం చేశారు. ఒక్కొక్కరి వద్ద రూ.6-8 లక్షల వరకు వసూలు చేశాడు. అధికారులు, నాయకులు బాగా తెలుసని గతంలో అక్కడ నివసించి వెళ్లిపోయిన వారి పట్టాల జిరాక్స్ కాపీలు ఇచ్చి, ఆర్డీవో లోగో తో ఉన్న లెటర్ ప్యాడ్ పై ప్లాట్ నెంబర్లు టైప్ చేసి ఇచ్చి, మీకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చాయనీ, బాండ్ పేపర్ పై రాసి ఇచ్చి సుమారు రూ.కోటి వరకు వసూలు చేశాడు. బాధితులందరూ వారికి నిజంగానే ఇండ్లు వచ్చాయనే ధీమాతో ఉన్నారు. అయితే ఇటీవల ఆర్డీఓ తహసీల్దార్, మంత్రి తలసాని శ్రీనివాస్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ లబ్ధిదారులకు



పట్టాలు పంపిణీ చేసి తాళాలు ఇచ్చారు. ఆ సమయంలో నరసిమరాజు చేతిలో మోసపోయిన లబ్ధిదారులు ఆర్డీఓ లెటర్లు తీసుకుని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్దకు వెళ్లి అధికారులను కలిశారు. వారు చూపిన అలాట్మెంట్ లెటర్లను చూసిన అధికారులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఆ లెటర్లు ఆర్డీఓ ఇవ్వలేదనీ, నరసింహారాజు మిమ్మల్ని పూర్తిగా మోసం చేశారనీ, అతనిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని బాధితులకు సూచించారు. దీంతో బాధితులు కొంతమంది జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జూబ్లీహిల్స్ పోలీసులు నరసింహ రాజు పై ఎలాంటి చర్యలు తీసుకోలేదనీ, తమకు ఎవరూ న్యాయం చేయలేదనీ, జూబ్లీహిల్స్‌లో నివసిస్తున్న సీనియర్ నాయకుడు, హెూప్ సంస్థ చైర్మన్ కె.ఉపేందర్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని తన కార్యాలయానికి వచ్చి వేడుకున్నారు. ఈ సందర్భంగా కె.ఉపేందర్ రెడ్డి తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ కండువా కప్పుకుని బీఆర్ఎస్ నాయకుల వెంట తిరుగుతూ 26 మందిని మోసం చేశాడనీ, వెంటనే నాయకులు చర్యలు తీసుకుని పేదవారైన బాధితులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ నాయకులను కోరారు. లేదంటే తాను స్వయంగా బాధితులకు అండగా ఉండి, పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి కేసు రిజిస్టర్ చేయించి, నరసింహ రాజును అరెస్టు చేయించి, అతని వద్ద డబ్బులు వసూలు చేసి ఇప్పించే వరకు కృషి చేస్తానని తెలిపారు. బాధితులకు అండగా ఉంటానని ఉపేందర్ రెడ్డి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బాధితులు బ్రహ్మయ్య, లక్ష్మణ్, సుజాత, ఆదిలక్ష్మి తిరుపతమ్మ, జానకి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

## 23న వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం ఎన్నికలు

**నవతెలంగాణ-వనస్థలిపురం**

వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం ఫేస్ 1,2 సంక్షేమ సంఘం 2023-2026 మూడు సంవత్సరాల కోసం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడానికి ఈనెల 23న ఆదివారం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి మహదేవ్,ఎస్ జ్ఞానేశ్వర్ నిర్ణయించారు. ఈనెల 6న గురువారం ఓటర్ల జాబితాను సంఘ కార్యాలయంలో ప్రకటిస్తామని, అభ్యంతరాలు ఉన్నచో తొమ్మిదో తారీఖు మధ్యాహ్నం రెండు గంటలకు ఆధారాలతో సంప్రదించగలరని, తొమ్మిదో తారీఖున ఆదివారం 10 గంటలకు నామినేషన్ ఫారంలో అమ్మకం, నామినేషన్ స్వీకరణ 12వ తారీఖున రెండు గంటల వరకు గడువు ఉందని, ప్రెసిడెంట్, అసోసియేట్ ప్రెసిడెంట్,4 వైస్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రెటరీ,ఆర్గనైజింగ్, 4 జాయింట్ సెక్రెటరీలు,ట్రెజరర్, కల్చర్ సెక్రటరీ, పబ్లిసిటీ సెక్రటరీ, ఆఫీస్ సెక్రటరీ, 5 ఈసీ మెంబర్లకు పోటీ చేయగలరన్నారు. ఎన్నికలు ఈనెల 23న ఉదయం 8 గంటల నుంచి రెండు గంటల వరకు అసోసియేషన్ కమిటీ హాల్లో ఓటింగ్ జరుగుతాయని, మధ్యాహ్నం మూడు గంటల నుండి ఓట్లు లెక్కించునున్నట్టు ఎన్నికల అధికారులు తెలిపారు.



## ఆనంద బాబా వేడుకలు

**నవతెలంగాణ- వనస్థలిపురం**

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గణేష్ టెంపుల్ పక్కన వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం గురు పౌర్ణమి పురస్కరించుకుని శ్రీ శ్రీ శ్రీ సద్గురు భంభం అన్వర్ ఆనంద బాబా వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా వినోద్ రెడ్డి జీహెచ్ఎంసీ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి విచ్చేసి బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కార్మికులకు చీరల పంపిణీ చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సుమారు 400 మంది హాజరై ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం నిర్వాహకుడు సంజీవరెడ్డి, కొలిశెట్టి సంజయ్ కుమార్, సామా మహేశ్వర్ రెడ్డి, సుబ్బారెడ్డి, ఎస్ శివకుమార్, లక్ష్మణ్ గౌడ్, కే సంజీవరెడ్డి, బి సుధీర్ రెడ్డి, యారం శ్రీనివాస్ రెడ్డి, సునీత, తదితరులు పాల్గొన్నారు.



**తెలంగాణ ప్రజలను సుఖ సంతోషాలతో ఉంచాలని అన్ని రంగాల్లో అభివద్ధి చెందాలని అమ్మవారిని కోరుకున్నట్టు బీఆర్ఎస్ యాకూత్ పురా నియోజకవర్గం ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి, మలక్ పేట్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే జితేందర్ అన్నారు. సోమవారం గౌలిపురా డివిజన్ పరిధిలోని భారతమాత అమ్మవారి ఆలయం అధ్యక్షులు కైలాస్ ఆధ్వర్యంలో కుటుంబ సమే తంగా వారు వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. సుందర్ రెడ్డి, జితేందర్, హనుమాన్ నగర్ ఫేస్ టు, నల్ల పోచమ్మ ఆలయ అధ్యక్షులు ఆర్. నరసింహ్మ గౌడ్, స్థానికులు, భక్తులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక నాయకులు, ఆలయ ప్రధాన అర్చకులు వారికి ప్రత్యేక స్వాగతం పలుకుతూ పూల మాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరిస్తూ వేదామంత్రాలతో ఆశీర్వదించారు. స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.**

నవతెలంగాణ-సంతోష్ నగర్

## రచయితలు నిరంతర చైతన్య వంతులై ఉండాలి

### సాహిత్య అకాడమీ పూర్వ చైర్మెన్ నందిని సిద్ధ రెడ్డి

**నవతెలంగాణ-కల్చరల్**



నిరంతరం చైతన్యవంతంగా ఉన్నవారే ఉత్తమ సాహిత్యం వెలువరించగలరని సాహిత్య అకాడమీ పూర్వ చైర్మెన్ నందిని సిద్ధ రెడ్డి అన్నారు. ఇనాక్ ఎనభై ఐదవ ఏట కూడా రాజకీయ ఆర్థిక సామాజిక రంగాల్లో వస్తున్న మార్పులపై సృజనాత్మక రచనలు చేస్తున్న చైతన్య శీలి అని ప్రశంసించారు. శ్రీ త్యాగరాయ గాన సభలోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణ లో జరుగుతున్న శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహితీ సప్తాహంలో భాగంగా ఆయన రచించిన దిక్కులేనోడు నాటకం ముఖ్య అతిథిగా నందిని సిద్ధ రెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. ఒక రచయిత రచనలపై ఏడు రోజులు కార్యక్రమం జరుపాలంటే అంత సాహితీ సంపద ఉండాలని అట్టి సాహితీసంపన్నుడు ఇనాక్ అన్నారు. దిక్కులేనోడు నాటకం లో సజీవ పాత్రలు ద్యోతకమవుతాయని తెలిపారు. ఇనాక్ అనేక్ అని పలు సాహితీ ప్రక్రియల్లో సిద్ధహస్తుడు అని అభినందించారు. సాహితీవేత్త డాక్టర్ కోయి కోటేశ్వరరావు మాట్లాడుతూ దిక్కులేనోడు నాటకం కంచికచర్లలో నలభై ఏండ్ల క్రితం జరిగిన కోటేసు అనే దళిత యువకుని సజీవ దహనం అప్పట్లో శాసనసభను కుదిపేసిన సంఘటన ఆధారంగా రాసిన దన్నారు. మారిన సామాజిక రాజకీయ పరిస్టుల నేపథ్యం లో నాటక ముగింపు తిరగ రాసి దళిత బహుజన చైతన్యం చూపారని వివరించారు. ప్రామాణిక సాహిత్యం లో ఇనాక్ పెరు ముందు వరుసలో ఉంటుందని అన్నారు గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన సభలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్య అరుణ కుమారి ,ప్రసారభారతి విశ్రాంత ఉన్నతాధి కారి డాక్టర్ అనంత పద్మ నాభ రావు తదితరులు పాల్గొనగా పాలక మండలి సభ్యుడు బండి శ్రీనివాస్ ద్రావిడ వందన సమర్పణ చేశారు బాల సుష్మ శిష్య బృందం భక్తి గీత గాన గోష్ఠి శ్రావ్యం

## కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వినతి



**నవతెలంగాణ-సంతోష్ నగర్**

నగరంలో కార్పొరేట్ పాఠశాలల యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ విద్యాశాఖ అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి సీపీఐ ఐఎస్ సదన్ నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐఎస్ సదన్‌లో ఢిల్లీ పబ్లిక్ పాఠశాలను మూసివేయాలనీ,పిల్లల ఫీజులు తిరిగి ఇచ్చే విధంగా చూడాలనీ, యాజమాన్యంపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సైదాబాద్ మండల పరిధిలో ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రయివేటు పాఠశాలలు పుట్టగొడుగులలాగ రోజు రోజు పెరుగుతున్నాయన్నారు. యాజమాన్యాలు విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే పిల్లల చదువులు పూర్తి అయిన తర్వాత సర్టిఫికేట్ల విషయంలో చేతులెత్తేస్తున్నారని.. దాంతో సర్టిఫికేట్లు లేక ఉద్యోగాలు పోగొట్టుకొని చనిపోయిన దాఖలలు ఎన్నో ఉన్నాయన్నారు. సీపిఐ.ఐ.ఎస్.సదన్ డివిజన్ కార్యదర్శి షేక్ మహమూద్, సీపిఐ నాయకులు పాషా,రాజు, తదితరులు ఉన్నారు.

## చైతన్యపురిలో పర్యటించిన మల్ రెడ్డి రాం రెడ్డి

**నవతెలంగాణ -ఎల్‌బీనగర్**



చైతన్యపురి డివిజన్ పరిధిలోని న్యూ మారుతి నగర్‌లో కాంగ్రెస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జ్ మల్ రెడ్డి రాంరెడ్డి సోమ వారం పర్యటించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై కాలనీవాసులతో ముచ్చటించారు. ఇందులో ప్రధా నంగా హనుమంతుని గుడికి చెందిన 500 గజాల స్థలాన్ని ఆక్రమించడానికి జీహెచ్ఎంసీ ప్రయత్నిస్తుందని కాలనీవాసులు.. రాంరెడ్డి దష్టికి తీసుకువచ్చారు. రెండు దశాబ్దాల క్రితం కాలనీ వెంచర్ చేసిన సంస్థ ఇచ్చిన స్థలంలో కాలనీ వాసులు హనుమంతుని గుడిని కట్టుకున్నారు. ఆ స్థలంలో కొంత భాగం కాలనీవాసుల అనుమతి మేరకు వాటర్ ట్యాంకు నిర్మించారు. ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న ఆ వాటర్ ట్యాంక్ ను తొలగించి ఆ స్థలాన్ని కాలనీకి అప్పగించాలని కాలనీవాసులు కోరుతున్నారు. కానీ ఆ స్థలాన్ని జీహెచ్ఎంసీ ఆక్రమించాలని ప్రయత్నిస్తుందని కాలనీవాసులు వాపోయారు. అవసరమైతే బిల్ కలెక్టర్ ఆఫీస్ కోసం కొంత స్థలాన్ని కేటాయిస్తం కానీ ఈ స్థలం గుడికి చెందేలా ఉంచాలని రాంరెడ్డిని కోరారు. అందుకు రాంరెడ్డి స్పందిస్తూ ఈ సమస్యను ఎంపీ రేవంత్ రెడ్డి దష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి ప్రయత్నిస్తానని లేనియెడల రాబోయే 5 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని అప్పుడు తప్పక మీ సమస్య పరిష్కారం అవుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అద్యక్షులు మల్లేష్, కాలనీ అసోసియేషన్ సభ్యులు డివిజన్ కాంగ్రెస్ అద్యక్షులు బండ సురేందర్ రెడ్డి, లింగాల కిషోర్ గౌడ్, కుట్ల నర్సింహా యాదవ్, పన్యాల జైపాల్ రెడ్డి, మహేష్ , సాయి, సూర్య, నరేందర్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## బాబాకు ప్రత్యేక పూజలు

**నవతెలంగాణ-సంతోష్ నగర్**



ఆర్యవైశ్య సంఘం లాల్ దర్వాజా మాజీ అధ్యక్షులు శ్రీరామ్ కోటయ్య గుప్త కుటుంబ సభ్యులచే స్వగృహంలో సాయిబాబా పంచమతభిషేకం సాయి వ్రతము ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు శ్రీకాశిరెడ్డిపాండు గుప్త మాట్లాడుతూ భక్తులందరూ భక్తిశ్రద్ధలతో బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించాలన్నారు. యాకూత్ నియోజకవర్గం ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి, కన్య కామేశ్వరి ట్రస్ట్ చైర్మెన్ చీల రాములు గుప్త, లాల్ దర్వాజా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీధర్ మల్లికార్జున గుప్త,సరాబు సంతోష్, కొల్కురి నరసింహులు, ఇరుకుల్ల బిక్షపతి, గుబ్బ శ్రీనివాస్, మంచాన శ్రీనివాస్, శ్రీరామ్ లక్ష్మయ్య, తెరాస నాయకులు దేవేందర్ (లడ్డు) భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేస్తూ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానికులు నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## వంతు లఘు చిత్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త

**నవతెలంగాణ -నాగోల్**



ప్రముఖ సినీ దర్శకుడు డాక్టర్. పి.సి ఆదిత్య ప్రధాన పాత్రలో కీర్తి రెడ్డి క్రియేషన్ పతాకంపై నూతన దర్శకుడు డాక్టర్. రావుల మోహన్ రెడ్డి స్వీయ నిర్మాణ సారధ్యంలో రూపొందించిన వంతు లఘు చిత్ర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రముఖ సంఘ సేవకులు ,రాష్ట్ర పూర్వ టూరిజం చైర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్త హాజరై పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు వద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు పట్టెడన్నం పెట్టడం కోసం వంతుల వారిగా పంచుకోవడం దురదష్టమన్నారు. ఈ విష సంస్కతిని నివారించడానికి సమాజానికి మంచి సందేశం ఇచ్చే కథను ఎంచుకొని కేవలం ఒకే పాత్ర ద్వారా వంతు లఘు చిత్రాన్ని రూపొందించిన దర్శకుడు రావుల మోహన్ రెడ్డిని ఆయన అభినందించారు. ఈ ట్రైలర్ చూసి డాక్టర్ పి సి ఆదిత్య నటన అద్భుతంగా ఉందన్నారు. అనంతరం దర్శకుడు రావుల మోహన్ రెడ్డి, డాక్టర్ పిసి ఆదిత్య ఉప్పల శ్రీనివాస్ గుప్తను ఘనంగా సన్మానించారు

## ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

### జేఏసీ చైర్మెన్ చెన్నోజు శ్రీనివాసులు



**నవతెలంగాణ - హస్తినాపురం**

సాంకేతిక విద్యా విధానంలో పలు అవకతవకలతో పాటు విద్యా సామర్థ్యాల లోపం, ప్రామాణికాలు పాటించకుండా ఉన్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చైర్మెన్ చెన్నోజు శ్రీనివాసులు అన్నారు. ఈ విషయంపై ఉన్నత విద్యా మండలి చైర్మెన్ లింబాద్రి కి వినతి పత్రం అందజేశామని తెలిపారు. హస్తినాపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెచ్చిస్తున్న కొట్లాది రూపాయల రియంబర్స్మెంట్‌తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు చెల్లించే ఫీజులకు ఫలితం లేకుండా పోతుందని,నైపుణ్య బోధనా కరువై కోర్సు పూర్తయిన తర్వాత ఉద్యోగ అవకాశాలు ఉన్నా నైపుణ్యాలు లేక నిరుద్యోగులుగా ఉంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అధ్యాపకులకు వేతన సిఫారసుల ప్రకారం వేతనాలు, ఉద్యోగ భద్రత మెడికల్, గ్రూప్ ఇన్సూరెన్స్ , బోధనేతర సిబ్బందికి కనీస వేతనాలు అమలయ్యేలా చూడాలని, ప్రభుత్వం ఇస్తున్న రియంబర్స్మెంట్ పెండింగ్ లో వున్నాయని, సర్టిఫికెట్లు ఇవ్వని కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. పలు సమస్యల పట్ల స్పందించిన ఉన్నత విద్యా మండలి చైర్మెన్.. నియమాలు పాటించని కళాశాలలపై చర్యలు తీసుకొని విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య సామర్థ్యాలు పొందేలా చూస్తా అని హామీ ఇచ్చినట్టు జేఏసీ ప్రతినిధులు అనపోసల వెంకటేశ్వర్లు , జే .యోగేష్ యాదవ్ తెలిపారు .

## ఉప్పల శ్రీనివాస గుప్త ప్రత్యేక పూజలు

**నవతెలంగాణ-నాగోల్**



నాగోల్ డివిజన్‌లోని జైపూర్ కాలనీ, సాయినగర్ కాలనీలో గల శ్రీ సాయి బాబా దేవాలయాలను సోమవారం ఉప్పల శ్రీనివాస గుప్త సందర్శించి గురుపౌర్ణమి పురస్కరిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో షిరిడి సాయిబాబా దేవాలయం ట్రస్ట్ సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు తరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్



**నవతెలంగాణ-వనస్థలిపురం**

గురు పౌర్ణమి సందర్భంగా డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ ఫేస్ 1లోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాలలో సోమవారం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి షిరిడి సాయినాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలందరికీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. వైదేహి నగర్ సాయిబాబా ఆలయంలో నిరుపేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్నులు, బాక్స్ బ్యాగులను కార్పొరేటర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ మోహన్ రావు, కాలనీ అధ్యక్షులు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రావు, పర్వత్ రెడ్డి సెక్రటరీ, గోపాల్ రెడ్డి, ఏవి ప్రసాద్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి పూజలు

**నవతెలంగాణ-ఘట్కేసర్**



ఘట్కేసర్ మండలంలోని ఆదిలాబాద్ చౌదరిగుడా ఘట్కేసర్ మున్సిపల్ పోచా రం మున్సిపల్‌లో సాయిబాబా ఆలయాల్లో గురు పౌర్ణమి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాం ఖ. అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చౌదరి గూడ సాయిబాబా ఆలయంలో సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం జరిపారు. ఉప సర్పంచ్ కుర్ర మహేందర్ గౌడ్, వార్డు సభ్యులు బైరు లక్ష్మణ్ గౌడ్, స్వామి దాస్, నాయకులు బైరు విగ్నేష్ గౌడ్, బైరు వినోద్ గౌడ్, అత్యధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

## రూ.2000 నోట్లు 76శాతం వెనక్కి

- విలువ రూ.2.72 లక్షల కోట్లు
- ఆర్‌బీఐ వెల్లడి



న్యూఢిల్లీ : చెలామణిలో ఉన్న రూ.2,000 నోట్లలో 76 శాతం కరెన్సీని ఉపసంహరించుకున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వెల్లడించింది. ఈ పెద్ద నోటును వెనక్కి తీసుకుంటున్నట్లు మే 19న ప్రకటన చేసిన విషయం తెలిసిందే. 2023 జూన్ 30 నాటికి బ్యాంక్‌లకు తిరిగి వచ్చిన మొత్తం నోట్ల విలువ రూ. 2.72 లక్షల కోట్లుగా ఉందని తాజాగా వెల్లడించింది. మార్చి 31 నాటికి రూ.3.62 లక్షల కోట్ల పెద్దనోట్లు చలామణిలో ఉన్నాయి. మే 19 నాటికి రూ.3.56 లక్షల కోట్లు చెలామణిలో ఉండగా.. ఇప్పటి వరకు 76 శాతం రిటర్న్ వచ్చాయని తెలిపింది. మే1 నాటికి మార్కెట్‌లో ఇంకా రూ.84,000 కోట్ల విలువ చేసే రూ.2వేల నోట్లు చెలామణిలో ఉన్నాయి. చెలామణి నుండి తిరిగి వచ్చిన రూ. 2,000 మొత్తం నోట్లలో 87శాతం డిపాజిట్ల రూపంలో ఉండగా, మిగిలిన 13శాతం ఇతర డినామినేషన్ నోట్లలోకి మార్పిడి జరిగిందని రిజర్వ్ బ్యాంక్ తెలిపింది. కాగా.. 2018-19లో రూ. 2,000 నోట్ల ముద్రణను నిలిపివేసింది. మే19న ఉపసంహరణ ప్రకటన సమయంలో వినియోగదారులకు రూ.2వేల నోట్లు ఇవ్వొద్దని బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసింది. ప్రజలు తమ వద్ద ఉన్న నోట్లను మార్చుకునేందుకు సెప్టెంబరు 30వ తేదీ వరకు గడువు ఉందని.. ఆ లోపు నోట్లను మార్చుకోవాలని ఆర్‌బిఐ మరోమారు గుర్తు చేసింది. 2016లో రూ.1000, రూ.500 నోట్ల రద్దు చేసి తర్వాత రూ.2వేల నోట్లను మోడీ సర్కార్ ప్రవేశపెట్టింది. తిరిగి ఎందుకు ఉపసంహరించుకుంటుందో మాత్రం ప్రకటన చేయలేదు.

## టాటా కార్లు మళ్ళీ ప్రియం

న్యూఢిల్లీ : ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ మరోమారు ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. జులై 17 నుంచి ప్యాసింజర్ వాహన ధరలను 0.6 శాతం హెచ్చించనున్నట్లు వెల్లడించింది. ముడి సరుకుల ధరలు పెరగడమే ఇందుకు కారణమని పేర్కొంది. ఇంతక్రితం జనవరి, మే మాసాల్లోనూ ధరలు పెంచింది.

## అనిల్ అంబానీని విచారించిన ఈడీ

ముంబయి : రిలయన్స్ ఎడిఎ గ్రూప్ అధినేత అనిల్ అంబానీని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అధికారులు ప్రశ్నించారు. విదేశీ మారక చట్టం (ఫెమా) నిబంధనలు ఉల్లంఘన కేసులో సోమవారం అనిల్ విచారణకు హాజరయ్యారు. ముంబయిలోని ఇడి కార్యాలయంలో అధికారులు అనిల్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. కాగా.. ఏ కేసులో ఆయనను విచారించారనే విషయం బయటికి రాలేదు.

## జియో నుంచి 999కే ఫోన్

హైదరాబాద్ : రిలయన్స్ జియో చౌక ధరలో 4జి ఫోన్‌ను విడుదల చేసింది. దీని ధరను రూ.999గా నిర్ణయించింది. ఈ ఫోన్‌తో పాటు కొత్త రూ. 123 ప్లాన్ ప్రకటించింది. ఇది 28 రోజుల పాటు చెల్లుబాటు అవుతుందని పేర్కొంది. అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు నెలకు 14జిబి డేటాను అందించనున్నట్లు తెలిపింది. ఇప్పటికీ 2జి ఫోన్లను వాడుతున్న వారిని లక్ష్యంగా 4జిలోకి మళ్లించడానికి ఈ ఫోన్‌ను తెచ్చినట్లు పేర్కొంది.

## ఎంజి మోటార్‌కు జాన్వీ కపూర్ ప్రచారం



న్యూఢిల్లీ : బ్రిటిష్ ఆటోమొబైల్ బ్రాండ్ ఎంజి మోటార్ ఇండియా తన ప్రచారకర్తగా జాన్వీ కపూర్, క్రికెటర్ ఇషాన్ కిషన్‌తో భాగస్వామ్యం కుదర్చుకుంది. వీరిద్దరిని తమ ఉత్పత్తుల ప్రచారకర్తలుగా నియమించుకున్నట్లు పేర్కొంది. తొలుత జెన్ జడ్ కామెట్ ఇవికి ప్రచారం కల్పించనున్నారని తెలిపింది.

## తప్పుడు హామీలు ఇచ్చి గద్దెనెక్కడం కాంగ్రెస్ కే అలవాటు

- తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

టూరిస్టుల మాదిరి తెలంగాణకు రావడం... అబద్ధపు హామీలు ఇవ్వడం కాంగ్రెస్ నేతలకు అలవాటేనని తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ విమర్శించారు. తప్పుడు హామీలతో గద్దెనెక్కాలని చూడడం తరువాత ప్రజలను విస్మరించడం కాంగ్రెస్ నేతలకు వెన్నతో పెట్టిన విద్య అని చెప్పారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పింఛన్లు రూ. వెయ్యి సైతం ఇవ్వడం లేదని అలాంటిది తెలంగాణలో రూ. 4 వేల పింఛన్లు ఏవిధంగా ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. మొన్నటికి మొన్న కర్నాటకలో ఉచిత బియ్యం అంటూ గద్దెనెక్కిన కాంగ్రెస్ నేడు ఉచిత బియ్యం ఇవ్వడం కుదరదని చేతులెత్తేసిందని వివరించారు. 2019 ఎన్నికల్లో 6వేల పింఛన్ ఇస్తానన చెప్పిన కాంగ్రెస్ పార్టీని ఇంటికి పంపించారని అదే ఇప్పుడు 4 వేలు ఇస్తానంటే తెలంగాణ ప్రజలు లా నమ్ముతారని ప్రశ్నించారు. అడ్డగోలుగా హామీలు ఇవ్వడం తరువాత వాటిని విస్మరించడం దశాబ్దాలుగా కాంగ్రెస్ అనుసరిస్తున్న సూత్రమన్నారు. ఎన్నో కుంభకోణాలు కాంగ్రెస్ పాలనలోనే జరిగాయని అలాంటి పార్టీ అవినీతి గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించనట్లే ఉందని ఎద్దేవా చేశారు.

## బీ2బీ ఉత్పత్తి పర్యావరణ వ్యవస్థలోకి ప్రవేశించిన మిస్టర్ మిల్క్ మ్యాన్



నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశంలో ప్రముఖ సాస్ ప్లాట్ఫారమ్, మిస్టర్ మిల్క్ మ్యాన్ కస్టమర్ సబ్స్క్రిప్షన్లు, డెలివరీలతో డెయిరీలు, పాల బ్రాండ్లకు తోడ్పడటంతో పాటుగా వ్యవసాయం, ఆహారం, పానీయాల విభాగాల కోసం తమ వినూత్నమైన, సమగ్రమైన ప్లాట్ఫారమ్ డిస్ట్రిబ్యూషన్ మేనేజ్మెంట్ సొల్యూషన్ ను ప్రారంభించడం ద్వారా బీబీ రంగంలోకి ప్రవేశించినట్లు వెల్లడించింది. ఈసందర్భంగా మిస్టర్ మిల్క్ మ్యాన్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు సమర్థ్ సెటియా మాట్లాడుతూ... వ్యాపారాల కోసం ఒక విప్లవాత్మక సరఫరా, పంపిణీ నిర్వహణ వ్యవస్థ డీఎంఎస్ అన్నారు. సప్లై చైను క్రమబద్ధీకరించడం, వ్యవసాయం, ఆహారం, పానీయాల పరిశ్రమ కోసం కార్యాచరణ సామర్థ్యాలను మెరుగుపరచడం ద్వారా అసమానమైన ప్రయోజనాలను అందించడమే తమ లక్ష్యమన్నారు. పాల వ్యాపారాల కోసం ప్రముఖ సాస్ ప్లాట్ఫారమ్ గా ఉన్నందున తాము సప్లై చైన్ సవాళ్లను లోతుగా అర్థం చేసుకున్నామన్నారు. బీ2బీ విభాగంలోకి విస్తరించడం అనేది తమ సహజమైన పురోగతి, తమ విస్తృతమైన పాడి పరిశ్రమ జ్ఞానం ద్వారా నడపబడుతుందని, ఇక్కడ పాడైపోవటం అనేది ఒక క్లిష్టమైన సమస్య అన్నారు. పరిశ్రమ దీనిని స్వీకరించటంతో పాటుగా దాని నుండి ప్రయోజనం పొందడం గురించి తాము ఆశాజనకంగా ఉన్నామని తెలిపారు.

## హైదరాబాద్‌లో మైక్రోచిప్ టెక్నలాజీ సెంటర్ ఏర్పాటు



హైదరాబాద్ : అమెరికాకు చెందిన మైక్రోచిప్ టెక్నాలజీ కంపెనీ హైదరాబాద్‌లో డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. కోకపేట్ సమీపంలో ఏర్పాటు చేసిన దీనిని సోమవారం మంత్రి కెటిఆర్ లాంచనంగా ప్రారంభించారు. అమెరికాలోని ఆరిజోనా రాష్ట్రంలో చాండ్లర్‌లో మైక్రోచిప్ టెక్నాలజీ కంపెనీ ప్రధాన కార్యాలయం ఉందని ఆ కంపెనీ ప్రెసిడెంట్, సిఇఒ గణేష్ మూర్తి అన్నారు. గణేష్ మూర్తి మీడియాతో మాట్లాడుతూ.. "భారతదేశంలో దాదాపు 25 సంవత్సరాలు విజయవంతంగా కార్యకలాపాలను నిర్వహించిన అనుభవంతో ఈ కొత్త సదుపాయం రాబోయే సంవత్సరాల్లో మైక్రోచిప్ వద్ధి ప్రణాళికలను అమలు చేయడానికి మాకు తోడ్పడుతుంది. ఈ సెంటర్ భారతదేశంలోని కీలక వ్యాపార కారిడార్‌లలో ఉండటంతో, గ్లోబల్ మైక్రోచిప్ వ్యాపార అవసరాలకు ఈ ప్రాంతంలో పెరుగుతున్న మా కస్టమర్ బేస్‌కు మద్దతుగా హెడ్‌కౌంట్‌ను గణనీయంగా విస్తరించడానికి మాకు దోహద పడుతుంది." అని అన్నారు.

## మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై చర్చ!

### కేంద్రమంత్రి వర్గం భేటీ

న్యూఢిల్లీ : కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై సర్వత్రా చర్చ నెలకొంది. సోమవారం నాడిక్కడ ప్రగతి మైదాన్‌లో కొత్తగా నిర్మించిన కన్వెన్షన్ సెంటర్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రి మండలి సమావేశం జరిగింది. ఇది త్వరలో జరగనున్న మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ గురించి ఊహాగానాలకు దారితీసింది. కీలకమైన విషయాలపై చర్చించేందుకు అధికార బీజేపీ అగ్రనాయకత్వం పలు దఫాల సమావేశాల అనంతరం కేంద్ర మంత్రి మండలి పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ఈ భేటీ జరిగింది. ముఖ్యంగా, పార్టీ సంస్థాగత, రాజకీయ వ్యవహారాల పరిస్థితిని నిశితంగా అంచనా వేయడానికి ప్రధాని మోడీ జూన్ 28న కీలకమైన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బీజేపీ వ్యూహాత్మక ప్రణాళికకు నిదర్శనంగా ఏదైనా కాబోయే మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ నిస్సందేహంగా రాబోయే అసెంబ్లీ ఎన్నికలను పరిగణనలోకి తీసుకుంటుంది. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మంత్రి మండలిలో ఎలాంటి మార్పులు చేర్పులు జరుగుతాయని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.

## పాలకుర్తి టూరిజం హోటల్ విశాలంగా ఉండాలి

### మంత్రి ఎర్రబెల్లికి నిర్మాణ ప్లాన్ చూపెట్టిన టూరిజం అధికారులు

### టూరిజం అధికారుల సమీక్షలో మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పాలకుర్తిలో రూ.25 కోట్లతో నిర్మించనున్న టూరిజం హోటల్ విశాలంగా ఉండాలని సంబంధిత అధికారులను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశించారు. నిర్మాణ పనులపై సోమవారం హైదరాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ మాట్లాడుతూ... పాలకుర్తిలో టూరిజం హోటల్‌ను విశాలంగా నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ఇక్కడ హోటల్ నిర్మాణం అయితే, ఆధ్యాత్మిక కేంద్రంగా ఉన్న పాలకుర్తికి వచ్చే టూరిస్టులు, భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. ఇక్కడకు వచ్చే భక్తులకు పాలకుర్తిలో బస చేయడానికి వీలు కలుగుతుందని మంత్రి చెప్పారు. పాలకుర్తి ప్రాంత అభివద్ధికి టూరిజం హోటల్ ఎంతగానో ఉపయోగ పడుతుందని, ఈ హోటల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సీఎం, కేటీఆర్, శ్రీనివాస్‌గౌడ్‌కు మంత్రి మరోసారి కతజ్ఞతలు తెలిపారు.

## చదువుల తల్లికి బాసటగా మంత్రి ఎర్రబెల్లి

### నీట్‌లో సత్తా చాటిన శతికి వెంటనే ఆర్థిక సాయం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన శృతి నీట్ పరీక్షలో 454 మార్కులు సాధించి జాతీయ స్థాయిలో 9,292 ర్యాంకు తెచ్చుకుంది. ఎస్సీ కేటగిరీలో ఎంబీబీఎస్ సీటు గ్యారంటీ. కానీ, కనీస ఫీజు చెల్లించే ఆర్థిక స్థోమత లేని, పేదరికం ఆమెను వెక్కిరించింది. తండ్రి చేసే మేస్త్రి పని కూలీ సరిపోలేదు. తల్లి చేసే కూలీ, తన పైచదువుల ఫీజుకు సరిపోవడం లేదు. తెచ్చుకున్న ర్యాంకు, వచ్చిన మార్కులు, ఆ అమ్మాయిని వెక్కిరించాయి. ఇది జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం, పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన చెరిపల్లి శతి పరిస్థితి. విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వెంటనే స్పందించారు. ఆ చదువుల తల్లికి బాసటగా నిలిచారు. శతిని, ఆమె తల్లదండ్రులను హైదరాబాద్‌కు పిలిపించుకుని శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు. శతిని బాగా చదివించిన ఆమె తల్లి తండ్రులను మంత్రి మెచ్చుకున్నారు. నీట్‌లో సత్తా చాటిన శతికి వెంటనే ఆర్థిక సాయం అందచేశారు. ఆమె చదువు పూర్తి అయ్యే వరకు ఎర్రబెల్లి ట్రస్టు ద్వారా బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. శతిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కాగా, శతికి సంబంధించిన సమస్యను ఓ విలేకరి ట్వీట్ చేయగా, ప్రతిగా ఆ బాధ్యత తాము తీసుకుంటామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ రీ ట్వీట్ చేశారు. అయితే, ఆ బాధ్యతను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తీసుకున్నారు. తన నియోజకవర్గానికి చెందిన శతి చూపిన గొప్ప ప్రతిభకు తాను సాయంగా, ఊతంగా నిలిచారు.

# దత్తత వెళ్లాక పుట్టింటి ఆస్తిపై హక్కుండదు

## హైకోర్టు తీర్పు

నవతెలంగాణ - హైదరాబాద్



దత్తత వెళ్లిన వ్యక్తికి అతను పుట్టిన కుటుంబంలోని ఆస్తికి హక్కుదారుడు కాదని హైకోర్టు తీర్పు చెప్పింది. ఖమ్మం జిల్లాకు చెందిన ఏవీఎల్ఆర్ నర్సింహరావ్ వేరే కుటుంబానికి దత్తత వెళ్లాక తాను పుట్టిన కుటుంబ ఆస్తిలో వాటా కావాలని కోరుతూ దాఖలు చేసిన దావాలో అనుకూల ఉత్తర్వులు పొందారు. దీనిని ఆయన సోదరుడు నాగేశ్వర్‌రావు హైకోర్టులో సవాల్ చేసిన పిటిషన్‌ను జస్టిస్ నవీన్‌రావుతో కూడిన ముగ్గురు జడ్జీల బెంచ్ సోమవారం తీర్పు చెప్పింది. దత్తత వెళ్లడానికి ముందు అతను లేదా ఆమె పేరిట ఆస్తి రాసినా, కానుకగా ఇచ్చినా వాటిలో మాత్రమే హక్కుదారుడు అవుతాడని, దత్తత తర్వాత జన్మించిన కుటుంబ ఆస్తిలో హక్కు ఉండదని స్పష్టం చేసింది. జన్మనిచ్చిన కుటుంబంలో అంత్యక్రియల దగ్గర నుంచి ఏ శుభకార్యమైనా దత్తత వెళ్లిన వ్యక్తికి ఆర్థిక ఆస్తిపరమైన సంబంధం ఉండదని, పుట్టగానే ఆస్తి హక్కు ఉన్నట్టుగా చెబుతున్నప్పటికీ అది హక్కు కాదని, దత్తత చట్టం వర్తిస్తుందని వెల్లడించింది.

**బదిలీలపై స్టే పొడిగింపు**

ఉపాధ్యాయుల బదిలీలను సవాల్ చేసిన కేసులో స్టే ఉత్తర్వులను ఈనెల 11 వరకు పొడిగిస్తూ హైకోర్టు మధ్యంతర ఆదేశాలిచ్చింది. రంగారెడ్డి జిల్లాకు చెందిన సక్కుబాయ్ ఇతరులు టీచర్ల బదిలీ జీవో తొమ్మిదిని సవాల్ చేసిన పిటిషన్లను చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ డివిజన్ బెంచ్ సోమవారం విచారించింది. స్టే రద్దు చేయాలన్న ప్రభుత్వ వినతిని తోసిపుచ్చింది. స్టే ఎత్తేయాల్సిన తొందర ఏమీ లేదని చెప్పింది.

**18కి కేంద్ర సర్వీస్ ఆఫీసర్ల కేసు**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నేపథ్యంలో ఉమ్మడి ఏపీలోని ఐఏఎస్, ఐపీఎస్ వంటి కేంద్ర సర్వీస్ అధికారుల బదిలీ వ్యవహారంపై దాఖలైన కేసుల విచారణ ఈనెల 18కి వాయిదా పడింది. ప్రత్యూష్‌సిన్హా కమిటీ సిఫారసుల మేరకు ఏపీకి కేటాయింపునకు గురైన డీజీపీ అంజనీకుమార్ ఇతరులు కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ (క్యాట్)లో సవాల్ చేసి స్టే ఆదేశాలతో తెలంగాణలో కొనసాగుతున్నారు. క్యాట్ ఉత్తర్వులను రద్దు చేయాలంటూ కేంద్రం హైకోర్టును ఆశ్రయించిన కేసులను జస్టిస్ అభినంద్‌కుమార్ షావిలి బెంచ్ విచారించింది. తమ వాదనలు వినాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. అవసరం లేదంటూ కేంద్రం చెప్పింది. ఇరుపక్షాలు సంయమనం పాటించాలని హైకోర్టు సలహా ఇచ్చింది.

## నేడు హైదరాబాద్‌కు రాష్ట్రపతి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం హైదరాబాద్ వస్తున్నారు. ఇక్కడ జరిగే అల్లూరి సీతారామారాజు 125వ జయంతి ముగింపు వేడుకల్లో ఆమె పాల్గొంటారు. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమంలో ఆమె మాట్లాడతారు. అనంతరం 5వ తేదీ మహారాష్ట్రలోని గోండ్వానా విశ్వవిద్యాలయం 10వ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు వెళ్తారు. అనంతరం నాగ్‌పూర్‌లోని కోరడిలో భారతీయ విద్యాభవన్ సాంస్కృతిక కేంద్రాన్ని ప్రారంభిస్తారు.

## నవధాన్యాలతో సీఎం కేసీఆర్ చిత్రపటం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

నవ ధాన్యాలతో రూపొందించిన ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు నిలువెత్తు చిత్రపటాన్ని సోమవారం ప్రగతిభవన్‌లో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సీఎంకు బహూకరించారు. ఆర్టిస్టులు గొట్టేటి బాలకష్ణ, ఆయన కుమార్తె సాయిశ్రీ 6 అడుగుల ఎత్తు, 4 అడుగుల వెడల్పుతో రూపొందించిన ఈ చిత్ర పటాన్ని దశాబ్ది ఉత్సవాల్లో సత్తుపల్లి రైతువేదికలో ప్రదర్శించినట్లు ఎమ్మెల్యే సీఎంకు వివరించారు. ఎమ్మెల్యే వెంట సత్తుపల్లి మున్సిపల్ చైర్మెన్ కూసంపూడి మహేష్, ఆర్టిస్టులు గొట్టేటి బాలకష్ణ, సాయిశ్రీ ఉన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ వారిని అభినందించారు.

## ఉపాధి హామి కూలీల సమస్యలను పరిష్కరించండి

### మంత్రి ఎర్రబెల్లికి డీబీఎఫ్ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గ్రామీణ ఉపాధిహామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని దళిత బహుజన ఫ్రంట్, తెలంగాణ వ్యవసాయ వృత్తి దారుల యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని మంత్రుల సముదాయంలో రాష్ట్ర పంచాయతీ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఉపాధి హామి పరిరక్షణకు కూలీల నుంచి చేపట్టిన లక్ష సంతకాల సేకరణ పత్రాలను మంత్రికి సమర్పించారు. ఈ సందర్భంగా డీపీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, టీవీవీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం వెంకటయ్య మాట్లాడుతూ పనిదినాలను వంద రోజుల నుంచి 200 రోజులకు, కనీస వేతనాలను రూ.800లకు పెంచాలని కోరారు. వేతనాల ఆలస్యాన్ని నివారించాలనీ, బడ్జెట్ పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి కమిషనర్‌కు సైతం వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు నాగన్న, ప్రభుదాస్ ,జమలయ్య, వెంకటమ్మ, స్వాతి, శ్రీనివాస్, మునెష్ తదితరులు పాల్గొన్నారు.

# బెంగాల్ పంచాయతీ ఎన్నికలు ప్రతిపక్షాల అభ్యర్థులపై యథేచ్ఛగా దాడులు

- పేట్రేగిపోతున్న తృణమూల్ గూండాలు
- ప్రేక్షక పాత్ర పోషిస్తున్న పోలీసులు

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో మూడంచెల పంచాయతీ రాజ్ ఎన్నికల పోలింగ్ గడువు దగ్గరపడుతున్న కొద్దీ తృణమూల్ గూండాల ఆగడాలు పెరిగిపోతున్నాయి. నామినేషన్ల దాఖలు సమయంలో ప్రతిపక్షాలకు చెందిన అభ్యర్థులను అడ్డుకోడానికి యథేచ్ఛగా బెదిరింపులు, దాడులకు తెగబడిన అధికార తృణమూల్ కాంగ్రెస్, ఎన్నికల ప్రచారాన్ని కూడా హింసాత్మకంగా మార్చేసింది. బెంగాల్‌లోని 20 జిల్లా పరిషత్‌లకు చెందిన 825 జెడ్‌పిటిసిలకు, 341 పంచాయతీ సమితులకు చెందిన 9,240 సమితి మెంబర్ల స్థానాలకు, 3,354 గ్రామ పంచాయతీలకు చెందిన 48,751 వార్డు స్థానాలకు ఈ నెల8న ఎన్నికల పోలింగ్ జరుగుతుంది. ఫలితాలు 11న వెలువడతాయి.

**ప్రతిపక్ష అభ్యర్థులపై యథేచ్ఛగా దాడులు**

ఎన్నికల ప్రచార సందర్భంగా తృణమూల్ దుండగులు సాగిస్తున్న ఎడాపెడా దాడులకు సిపిఐ(ఎం), కాంగ్రెస్ కు చెందిన పలువురు కార్యకర్తలు చనిపోయారు. ఇంకా అనేక మంది గాయపడ్డారు. పశ్చిమ మిడ్నపూర్ జిల్లా సబాంగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బల్బాయ్ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఇద్దరు సిపిఐ(ఎం) అభ్యర్థులపై సోమవారం తృణమూల్ దుండగులు బాంబులు, తుపాకులతో దాడి చేశారు. వీధి మీటింగ్ కోసం వేసిన కుర్చీలు, బల్లలను ధ్వంసం చేశారు.. సైకిళ్లను ఎత్తుకుపోయారు. ఈ దాడిలో ఇద్దరు అభ్యర్థులకు తీవ్ర గాయాలయ్యాయి. ఇంత జరుగుతున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారు.

రాయ్‌గంజ్ పంచాయితీలో ఎన్నికల నామినేషన్ వేయకుండా అడ్డుకోడానికి తృణమూల్ బెదిరింపులకు దిగింది. అయినా లెక్కచేయకుండా సిపిఐ(ఎం) అభ్యర్థి మన్సూర్ ఆలం నామినేషన్ వేయడానికి వెళ్తుండగా ఆయన తలకు గురిపెట్టి తృణమూల్ దుండగులు కాల్పుఉ జరిపారు. ఈ దాడిలో గాయపడి గత కొద్ది రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆలం సోమవారం చనిపోయారు. ఈ దాడికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ దస్పర పోలీస్ అవుట్ పోస్టు ఎదుట రహదారిపై సిపిఎం కార్యకర్తలు ఆందోళనకు దిగారు. వారం రోజుల్లో నిందితులను పట్టుకుంటామని పోలీసులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ఉత్తర 24 పరగణాల జిల్లా హరోవాలో సోమవారం తెల్లవారు జామున జరిగిన బాంబు పేలుడులో ఒకరు మరణించారు. పొలంలో బాంబులు తయారు చేస్తుండగా అవి పేలడంతో ఒకరు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు గాయపడ్డారు. తృణమూల్ కాంగ్రెస్‌లోని ముఠా ఆధిపత్య పోరులో భాగంగానే బాంబులు తయారు చేస్తున్నారని కుటుంబ సభ్యులు చెప్పినట్లు పోలీసులు తెలిపారు.

ఇదిలా వుండగా తూర్పు మిడ్నపూర్ జిల్లాలో బిజెపి గూండాలు బెదిరింపులు, మానసిక వేధింపులకు ప్రతిపక్షాలకు చెందిన 74 ఏళ్ల సిపిఎం అభ్యర్థి చనిపోయారు.

**బీర్భుమ్ ఎంపి శతాబ్ది రాయ్‌కు నిరసన సెగ**

బీర్భుమ్‌కు చెందిన తృణమూల్ ఎంపి శతాబ్ది రాయ్‌కు నిరసన సెగ తగిలింది. సోమవారం ఆమె ప్రయాణిస్తున్న కారును గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, వర్షాకాలం వస్తే మురుగు నీటి కాల్వలు పొంగి పొర్లుతూ ఇళ్లల్లోకి వస్తుందని, ఈ విషయమై స్థానిక పంచాయతీ ప్రధాన్‌కు ఎన్ని సార్లు విన్నవించినా ఫలితం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిగా ఎన్నికైన తరువాత ఒక్కసారి కూడా తమ ప్రాంతం వైపు తొంగి చూడని ఎంపీని వారు నిలదీశారు. చాలా కాలంగా శిథిలావస్థలో ఉన్న వంతెన స్థానే కొత్త వంతెన కట్టాలని వారు డిమాండ్ చేశారు.

## ట్వీట్ అంటేనే ట్విస్ట్..నో ఎక్స్‌ప్లనేషన్

- ఈటలతో నాకు గ్యాప్‌లేదు
- కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌కి చుట్టరికం ఉంది
- పేరు, వాస్తు మార్చుకున్నా అధికారంలోకి రాలేరు : జితేందర్‌రెడ్డి
- ఈటల, జితేందర్‌రెడ్డితో గవర్నర్ దత్తాత్రేయ ప్రత్యక్షం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ట్వీట్ అంటేనే ట్విస్ట్ అనీ, దున్నపోతుల ట్వీట్‌కు ఎక్స్‌ప్లనేషన్ ఉండదని మాజీ ఎంపీ, బీజేపీ నేత జితేందర్‌రెడ్డి తేల్చి చెప్పారు. ఈటలతో తనకు గొడవ లేదనీ, ఆయనకు ఏ పదవి వచ్చినా సంతోషిస్తానని అన్నారు. సోమవారం హైదరాబాద్ శివారులోని జితేందర్‌రెడ్డి ఫామ్‌హౌజ్ సాక్షిగా ఈటల రాజేందర్, జితేందర్‌రెడ్డి ఒక్కటయ్యారు. వారిద్దరితో హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ దత్తాత్రేయ ప్రత్యక్షమవ్వడం చర్చనీయాంశమైంది. వారిద్దరి మధ్య ఆయనే సయోధ్య కుదిర్చినట్టు కూడా ప్రచారం జరుగుతున్నది. ఈ భేటీ అనంతరం జితేందర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ పేరు మార్చుకున్నా, వాస్తు మార్చుకున్నా అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మధ్య చుట్టరికం ఉందని ఆరోపించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గెలిచే దమ్మున్న పట్టుమని నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లు చెప్పాలని రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు లేరన్నారు. రేవంత్‌రెడ్డి ఫోన్‌చేసి ట్వీట్ బాగుందని చెప్పారన్నారు. హుజూరాబాద్ ఉప ఎన్నికలో ఈటల గెలుపు కోసం పనిచేశామని తెలిపారు. బీజేపీ పై తప్పుడు ప్రచారాలను ఆపాలని మీడియాను కోరారు. రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులో తాను లేనని స్పష్టం చేశారు. తాను పదవుల కోసం ఢిల్లీకి వెళ్లనన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలతోనే ఉంటాననీ, అధిష్టానం ఎక్కడ పోటీచేయాలని చెబితే అక్కడ చేస్తానని చెప్పారు. గవర్నర్ దత్తాత్రేయ చేవెళ్ల వెళ్తుండగా తన ఇంటికి వచ్చారన్నారు.

## జులై 1 నుండి 7 వరకు సూపర్ వేల్యూ డేస్

నవతెలంగాణ-హైదరాబాద్ : రాబోతున్న ప్రైమ్ డేకి ముందు 1 నుండి 7 జులై వరకు కొనసాగే సూపర్ వేల్యూ డేస్ తో నిత్యావసరాలు, కుటుంబ అవసరాలు కోసం షాపింగ్ చేసేటప్పుడు ఆనందాన్ని గుర్తించండి. నిత్యావసరాలు, ప్యాకేజ్ద్ ఆహారాలు, పర్సనల్ కేర్, బేబీ మరియు పెట్ కేర్ ఉత్పత్తులు పై 45% వరకు ఆనందించండి. ఒకే ఆన్ లైన్ గమ్యస్థానం నుండి కస్టమర్స్ సౌకర్యవంతమైన ఆప్షన్స్ పొందవచ్చు, నెలవారీ అవసరాలు నిల్వ చేసుకోవచ్చు మరియు టాటా సంపన్, డాబర్, దావత్, ఆశీర్వాద్ వంటి ప్రసిద్ధి చెందిన బ్రాండ్స్ పై తాజా ఆఫర్స్ పొందవచ్చు. కస్టమర్స్ కనీస లావాదేవీ రూ. 2500తో 1-4 జులై 2023 వరకు ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ & డెబిట్ కార్డ్స్ పై 10% తక్షణ డిస్కౌంట్ మరియు రూ. 300 వరకు డిస్కౌంట్స్ పొందవచ్చు. ఈ ప్రపంచ చాకొలెట్ దినోత్సవం నాడు, అమేజాన్ ఫ్రెష్ పై చాకొలేట్ స్టోర్ ద్వారా చాకొలెటీ సుగుణాలను బహుమతిగా అందచేయడం ద్వారా మీరు ప్రేమించిన వారితో శుభ సమయాలు సంబరం చేసుకోండి. ప్రత్యేకంగా రూపొందించిన మిల్లెట్ స్టోర్ లో రాగులు, జొన్నలు, సజ్జలు, క్వినోవా సహా ఉత్పత్తులు ద్వారా సూపర్ ఫుడ్స్ పై కస్టమర్స్ విస్తృత శ్రేణి ఆఫర్స్ అన్వేషించవచ్చు.

## Sony LIVలో 'క్విజర్ ఆఫ్ ది ఇయర్'

నవతెలంగాణ-హైదరాబాద్ : Sony LIV ఆకర్షణీయమైన, ఉత్తేజకరమైన క్విజ్ ఛాలెంజ్ - క్విజర్ ఆఫ్ ది ఇయర్ (QOTY) ప్రారంభమైం ది. సాధారణ పరిజ్ఞానం, విద్యార్థులు నేర్చుకునే, వారి చుట్టూ గమనించే విషయాలపై యువతను సవాలు చే యడానికి ఈ క్విజ్ రూపొందించబడింది. లీడర్‌బోర్డ్ లో అగ్రస్థానంలో నిలిచేందుకు చాలా మంది పోరాడు తున్నందున క్విజ్‌కి మంచి ఆదరణ లభిస్తోంది, ట్రాక్షన్‌ను పెరుగుతోంది. 2023-24 విద్యా సంవత్సరానికి IX నుండి XII (9 నుండి 12 వరకు) తరగతుల విద్యార్థులను ఇది లక్ష్యంగా చేసుకున్నప్పటికీ, QOTY క్విజ్‌లను ఆస్వాదించే ప్రతి ఒక్కరికీ ఇది అందుబాటులో ఉంటుంది. పోటీలో పాల్గొనేవారు Sony LIVలో క నిపించే అవకాశంతో సహా ఉత్తేజకరమైన రోజువారీ, వార, నెలవారీ బహుమతులను గెలుచుకునే వీలు ఉంటుంది. QOTY భారత దేశపు గ్రాండ్ క్విజ్‌మాస్టర్ సిద్ధార్థ బసుచే రూపొందించబడింది. ట్రీ ఆఫ్ నాలెడ్జ్ డిజి టల్ (డిజిటాక్)కు చెందిన అనితా కౌల్ బసు, బృందం కూడా ఈ రూపకల్పనలో పాల్గొంది.

## ఆగస్టు 4 నుంచి ప్లాస్టిక్ ఎక్స్‌పో

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తొలిసారిగా దేశంలోనే అతిపెద్ద ప్లాస్టిక్ ఎగ్జిబిషన్ (హిప్లెక్స్-2023)ను ఆగస్టు 4 నుంచి 7వ తేదీ వరకు హైదరాబాద్ హైటెక్స్‌లో నిర్వహిస్తున్నట్టు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్లాస్టిక్ మ్యాన్‌ఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (టీఏఏపీఎమ్ఏ) అధ్యక్షులు విమలేష్‌గుప్తా, హిప్లెక్ చైర్మెన్ బీఎల్ భండారి, మాజీ అధ్యక్షులు వీ అనిల్‌రెడ్డి తెలిపారు. సోమవారంనాడిక్కడి ఎఫ్‌టీసీసీఐలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నాలుగు రోజులు జరిగే ఈ ఎక్స్‌పోలో దాదాపు రూ.500 కోట్ల విలువైన వ్యాపారం నమోదవుతుందని భావిస్తున్నామన్నారు. 500 మంది ఎగ్జిబిటర్లు 20వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో తమ ఉత్పత్తులను ప్రదర్శనకు ఉంచుతారనీ, 50వేల మంది సందర్శకులు వస్తారని అంచనా వేశారు. దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారాన్ని అందిస్తున్నాయన్నారు ప్రపంచ తలసరి సగటు ప్లాస్టిక్ వినియోగం 65 కిలోలుగా ఉందనీ, భారత్‌లో ఇది 32-35 కిలోలుగానే ఉందన్నారు. అమెరికాలో 70-75 కిలోల వినియోగం జరుగుతుందన్నారు. ప్రపంచ సగటుతో పోలిస్తే భారత్‌లో వినిమయం తక్కువగా ఉన్నదనీ, ఈ రంగంలో వ్యాపారం, ఉపాధికి మంచి అవకాశాలు ఉన్నాయని వివరించారు.

## ఇండియా ఎడిషన్ సీజన్ 2ని ప్రారంభించిన న్యూమాన్ హెూమ్ స్టూడియో అకాడమీ

నవతెలంగాణ-హైదరాబాద్ : లెజెండరీ స్టూడియో స్పెషలిస్ట్ న్యూమాన్ బెర్లిన్ (Neumann Berlin) భారతదేశంలో హెూమ్ స్టూడియో అకాడమీ రెండవ సీజన్‌ను ప్రారంభించింది. న్యూమాన్ హెూమ్ స్టూడియో అకాడమీ అనేది ఔత్సాహిక సంగీతకారులు, నిర్మాతలు మరియు ఆడియో ఇంజనీర్‌లకు న్యూమాన్ ఉత్పత్తులతో వారి హెూమ్ స్టూడియో రికార్డింగ్‌లను తదుపరి స్థాయికి ఎలివేట్ చేసేందుకు జ్ఞానం, పరికరాలు, సాంకేతికతలను అందించేందుకు రూపొందించిన ఒక సమగ్ర విద్యా కార్యక్రమం. అనుభవజ్ఞులైన నిపుణుల కోసం లేదా వారి ఆడియో ప్రయాణాన్ని ప్రారంభించే వారి కోసమైనా, ఈ అకాడమీ అన్ని నైపుణ్య స్థాయిలను అందిస్తూ, ప్రతి ఒక్కరికీ రివార్డింగ్ లెర్నింగ్ అనుభవాన్ని అందిస్తుంది. రెండవ సీజన్ విలక్షణ న్యూమాన్ మానిటర్‌లపై బహుముఖ ప్రజ్ఞ మరియు ఫిల్మ్ పోస్ట్, ఓటీటీ, మ్యూజిక్ మిక్సింగ్, డాల్బీ అట్మాస్ కాన్ఫిగరేషన్‌ల వంటి విభిన్న అప్లికేషన్‌లు తదితర సంపూర్ణ అనుకూలతపై దృష్టి సారిస్తోంది.

## జులై 4న కొత్త సెల్టోస్‌ను ఆరంభించనున్న కియా ఇండియా

నవతెలంగాణ-హైదరాబాద్ : జులై 4న కొత్త సెల్టోస్ విడుదల చేస్తున్నామని కియా ఇండియా, భారతదేశపు ప్రీమియం మరియు అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న కారు తయారీదారు, ప్రకటించింది. కొత్త అవతారంలోని సెల్టోస్, తాజా డిజైన్ మరియు శ్రేణిలోనే మెరుగైన ఫీచర్స్ ను కలిగి ఉంది. తమ శ్రేణిలోని ప్రముఖ ఫీచర్స్ మరియు డిజైన్ నాయకత్వంతో ఆటోమొబైల్ పరిశ్రమలోనే సెల్టోస్ బ్రాండ్ కొత్త విప్లవాన్ని ఆరంభించింది మరియు కొత్త సెల్టోస్ శ్రేణిని మరోసారి పునః కనుగొనడానికి సిద్ధంగా ఉంది. కియా 30 జూన్ 2023న కొత్త సెల్టోస్ టీజర్ ను కూడా విడుదల చేసింది.